ఎమెస్కో బుక్స్

మా స ప త్రి క

నవీనవిద్య

A COMPLETE GUIDE FOR SCHOOLING

వెల: 25/- సంపుటి - 4 సంచిక - 6 అక్టోబర్ 2013



మహాత్మా మళ్లీ పుట్టవా??

లక్ష్య సాధనకు ఏకాగ్రతే సోపానం

భాషాభ్యసన సూత్రాలు

EMESCO BOOK CLUB

1-2-7, బానూ కాలనీ, గగనమహల్ రోడ్డు,
దోమలగూడ, హైదరాబాద్-500 029
ఫోన్ : 040-23264028
email : emescobooks@yahoo.com
www.emescobooks.com

ప్రాచీనాంధ్ర ప్రబంధ సాహిత్యం
వచన వేదాలు
ఉపనిషత్తులు
బ్రాహ్మణాలు
పురాణాలు
ప్రముఖుల జీవిత చరిత్రలు
వ్యక్తిత్వ వికాసం
తత్త్వశాస్త్రం
పిల్లలకోసం అందమైన
రంగుల బొమ్మల పుస్తకాలు
సుప్రసిద్ధ రచనల
తెలుగు అనువాదాలు
విజ్ఞాన సర్వస్వాలు
నిఘంటువులు
సాహిత్యం
నవలా సాహిత్యం
జ్యోతిశ్శాస్త్రం
మేజిక్ పుస్తకాలు
కార్టూన్‌లు, జోక్‌లు
వైద్య గ్రంథాలు

12

KRSA101M252



లెటర్స్

naveena
Vidya

Publisher:
M. SREEDHAR RAO

On Behalf Of:
AKSHARA ENTERPRISES
D.NO. 3-6-521, FLAT NO.401
GHARONDA MAYA
HIMAYATH NAGAR
HYDERABAD-500029.

Email:
editor.naveenavidya@gmail.com

Editor:
N. Mohan Kumar

Editorial Team:
Suman

Designer:
Arcon Graphics

Cartoonist
Nagesh

Chief Coordinator (Ops&Mktg)
K. Sreenivas

Advertisments
K. Mallikarjun

Printed at:
SREE MATHA PRINTERS
1-1-562/1, GANDHI NAGAR
HYDERABAD–500 020

Subscriptions Rates:
Annual. Rs. 300/-

సెప్టెంబర్ సంచిక సర్వాంగసుందరంగా ఉంది. ఉపాధ్యాయ మిత్రులు రాస్తున్న కథనాలు ఎంతగానో బాగున్నాయి. సిలబస్‌తోపాటుగా రేడియోపాఠాలు ఇవ్వడం బాగుంది. అదేవిధంగా పాఠం చెప్పేక్రమంలో అంటూ ఇచ్చిన కథనం ఎంతగానో బాగుంది. ఇటువంటి కథనాలు మరిన్ని ఇవ్వగలరు.

ఎమ్. నాగభూషణం, తెనాలి.

సెప్టెంబర్ సంచిక ముఖచిత్రం కథనం ఎంతగానో బాగుంది. ప్రతి కథనం కూడా దాచుకునే రీతిలో ఉన్నది. వయోజన విద్యా తరగతులలో వయోజన విద్యార్థుల యొక్క స్వభావాలను గురించి ఎంతో చక్కగా వివరించారు. అటు పెద్దవిద్యార్థులకు, వయోజనులకు ఇరువురికి బోధించిన అనుభవంలో ఇటువంటివి నాకు ఎన్నో తారసపడ్డాయి. మీరు చెప్పినట్లుగా వయోజనుల మనస్సు తెలుసుకొని బోధన సాగించినప్పుడు తప్పక విజయం సాధించగలుగుతాం. ఇటువంటి చక్కటి మ్యాగజైన్ తీసుకొస్తున్నందుకు నవీన విద్య బృందానికి అభినందనలు

రామకృష్ణారావు, నందిగామ

నిశ్చల్ వారు అందిస్తున్న గణిత చిట్కాలు అబ్బో చాలా బాగున్నాయి. విషయం కాస్తంత ఇచ్చినా, అద్భుతంగా కాన్సెప్ట్‌లను వివరిస్తున్నారు. వీటిని క్రమం తప్పకుండా మా తరగతి గదిలో విద్యార్థులతో చేయిస్తున్నాం. ఫలితాలు బాగున్నాయి. రాబోయే రోజుల్లో ఇటువంటివి మరిన్ని ఇవ్వగలరు.

ఛాయాదేవి, మన్మధరావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ధవళేశ్వరం

సోదర ఉపాధ్యాయుడు మేడా ప్రసాద్ ఎంతో శ్రమతో తన అనుభవాలకు అక్షర రూపం పెట్టడం అభినందనీయం.నా దృష్టిలో నేను చూసిన ఉత్తమ ఉపాధ్యాయుడు ప్రసాదే అని నా నిశ్చితాభిప్రాయం. పెద్ద తరగతుల బోధనలోనూ ఆయన తన ఆలోచనల్ని రాబోయే రోజుల్లో పంచుకుంటారని ఆశిస్తున్నాను.

మల్లోజు జనార్థనాచారి, మహబూబ్‌నగర్

నవీన విద్య మాసపత్రిక, టీచర్స్, పేరెంట్స్, విద్యార్థులకు ఉపయోగపడేవిధంగా ఎంతో ఆసక్తికరంగా ఉంటోంది. అనేక మంది ప్రముఖుల కథనాలతో ఒక ఉపాధ్యాయ కరదీపికగా ఉంది. చాలా థాంక్స్. ఇదే తరహా కథనాలను భవిష్యత్తులో అందించాలని ఆశిస్తున్నాం.

సునంద, టీచర్, విజయవాడ

నవీన విద్య ఈ సారి తొలి పేజీ నుంచి మలిపేజీ వరకు ఎంతో బాగుంది.చుక్కావారి సూచనలు, సలహాలు ఎంతో ముచ్చటగా ఉన్నాయి. తెలిసిన వారి చేత చదివిస్తున్నాను.

కిరణ్మయి, టీచర్, నెల్లూరు

ఉపాధ్యాయలోకానికి ఎంతో ఉపయోగపడేవిధంగా తీసుకొస్తున్న నవీనవిద్యను భద్రపరుస్తున్నాను. ప్రతినెలా చెప్పుకోదగ్గ స్థాయిలో అందిస్తున్నారు. గత మూడునెలలుగా టీచర్లకు ఉపయోగపడే అంశాలు ఎక్కువగా చర్చించడం ఆనందకరం.

ఫరూఖ్, టీచర్, గుంటూరు.

సంవత్సర చందా 300/-

టీచర్లు
తల్లిదండ్రులు
విద్యార్థుల
చర్చావేదిక

నవీనవిద్య

నేరుగా మీ ఇంటికే ...

ఇప్పుడే చందాదారులుగా చేరండి



డీడీ/మనియార్డర్/చెక్‌లను "నవీనవిద్య" పై తీసుకోవాలి.
మీ డీడీ, మనియార్డర్లు, చెక్‌లు పంపాల్సిన చిరునామా

Naveena Vidya
3-6-182/1&2, Urdu Hall lane, Street No.: 17, Himayathnagar,
Hyderabad - 500 029. A.P.
Ph: 040 -23220891. 90303 21433

అవుట్ స్టేషన్ చెక్‌ల క్లియరెన్స్ కోసం అదనంగా మరో 20 రూపాయలను చందా మొత్తానికి జత చేయండి.

వ్యక్తిగత వివరాలు

మీరు:
- టీచర్ ☐
- పేరెంట్ ☐
- స్టూడెంట్ ☐

సెక్స్:
- స్త్రీ ☐
- పురుషుడు ☐

విద్యార్హతలు:
- అండర్ గ్రాడ్యుయేషన్ ☐
- గ్రాడ్యుయేషన్ ☐
- పోస్టుగ్రాడ్యుయేషన్ ☐

వృత్తి:
- ఉపాధ్యాయుడు (ప్రయివేటు) ☐
- ఉపాధ్యాయుడు (ప్రభుత్వ) ☐
- ఇతర ఉద్యోగాలు ☐
- బిజినెస్ ☐

పేరు: ______________________

అడ్రస్సు: ______________________

పిన్ నెంబర్: ______________________

ఫోన్ నెంబర్: ______________________

డీడీ/చెక్ నెంబర్: ______________________

బ్యాంకు: ______________________

తేదీ: ______________________



మహాత్మా... ప్లీజ్ మాకోసం...
మళ్లీ పుట్టవా?? 6

భాషా మూల్యాంకన
సాధనాలు 10

లక్ష్య సాధనకు ఏకాగ్రతే సోపానం 64

ఆణిముత్యాలు 8

సైన్స్ విండో 18

శాంతి విద్య జాతీయ విద్యాచట్రం అభిప్రాయాలు 20

పైథాగరస్ థియరీ... మూడు చదరాల సీనరీ! 23

నాబడి... నా ప్రయోగం... 24

అవీ ఇవీ 32

వయోజన అభ్యసన సూత్రాలు 38

విజయానికి ఆయువుపట్టు ఏకాగ్రత 42

బోధనలో మార్పు అవసరమా? 46

ఒత్తిడిని తట్టుకొను యాజమాన్య
పద్ధతులు/ఒత్తిడిపై నియంత్రణ 50

బాలల దస్తూరి నైపుణ్యం పెద్దల పుణ్యం-2 53

పిల్లలు బడికి వెళ్లనని ఎందుకు మారాం చేస్తారు? 54

నాడీకందర వైకల్యత అభ్యసంతో వైఫల్యత 56

KiDs Zone

కొరిలేషన్ (పరస్పర
సంబంధం) 12



మహాత్మా...
ప్లీజ్ మాకోసం...
మళ్లీ పుట్టవా??

మహాత్మా...!! భారతావని నీ మరో జయంతిని మరోసారి మరో జయంతిలా వైభవోపేతంగా నిర్వహించుకుంటోంది. జయంతి నిర్వచనాన్ని దండలకు.. ప్రకటనలకు... పథకాలకు...ఉపన్యాసాలకు, ఉద్ఘాటనలకే పరిమితం చేసేశాం. నువ్వు వేసిన బాటలు.. వదలిన మాటలు... ఇప్పుడు వార్ధక్యంలో శాంతి కోపం తప్పించే నిక్కారైన ఖద్దరు గుండెల్లోనే చెదురుమదురుగా అప్పుడప్పుడు కనిపిస్తున్నాయి. నువ్వు చెప్పిన మాటలన్నింటికీ వ్యతిరేక పదాలు.. నానార్థాలను వెతికే పనిలో మేం ఉన్నాం. నిత్యం కొట్టుకు చచ్చే జనాల స్వేచ్ఛకు స్వాతంత్ర్యం అని పేరు పెట్టుకున్నాం. విలువల పునాదులను కూలదోసి ఉట్టికి ఎగిరే పనిలో బిజీగా ఉన్నాం. మహాత్మా.. నువ్వు ఎక్కడున్నావు?

నువ్వు నడయాడిన ఈ భారతావని... నువ్వు విడిచి వెళ్లిన తరువాత ఎలా ఉందో నువ్వు ఎప్పుడైనా ఒక్కసారి ఆలోచించావా? మహాత్మా... ఇది నీ ఆలోచనలకు సైతం అందదు. ఎందుకంటే...

ఇది జవాబు చెప్పడం మరిచిన జనాల భారతం...

విలువలు తలకిందులైన సమాజంలో బతుకులు సాగుతున్నాయి. వ్యధార్థ జీవిత యధార్థ గాథలు మనసులను కరిగించలేని పాషాణత గుండెల్లో గూడుకట్టుకుపోయింది. సమూహ క్షేమం పట్టని స్వార్థపు ఇరుకు గోడల మధ్య బతికేస్తున్నాం. హృదయ వైశాల్యంలాంటి పదాలు పదకోశాల్లో తప్ప పైకి కనిపించడం లేదు. కనిపిస్తే కాల్చేయాలన్న నిషేధాజ్ఞలకు భయపడి సత్యం పారిపోయింది. సజ్జనత్వానికి చెరోవైపునా.. పెట్రోలు అగ్గిపుల్లా.. పేట్రేగిపోతున్నాయి. ఎవడెలాపోతే నాకెందుకనే బతకనేర్చినతనం ప్రబలిపోయింది. ఊరి చివర అంటుకున్న నిప్పు మా ఇంటి వరకు రాదులే అన్న నిబ్బరం పెరిగిపోయింది.

అందుకే దేశంలో ఏమూల చూసినా కక్షలు.. కార్పణ్యాలు.. ఊళ్లు భగ్గుమంటున్నాయి... శ్మశానాలు అవుతున్నాయి... అయినా మేం డోంట్‌కేర్. ఎందుకంటే మా వెన్నెముఖ చాచుకొని చాలాకాలమైంది. మహాత్మా.. రాత్రి వరకు ఎందుకు.. పట్టపగలు నిర్భయంగా నడవగలమా అని సమాధానం కోసం మా మనస్సు మూలల్ని తడిమితే... సమాధానం దొరకడం లేదు. బాపూజీ... నువ్వు అప్పుడెప్పుడో "ప్రేమంటే చిరకాలం జ్ఞాపకం ఉండిపోయే సేవాతత్పరత" అన్నట్లుగా గుర్తు. ఇప్పుడు దాని డెఫినిషన్ మారింది. "ప్రేమంటే... స్వార్థమనే కుబుసం.. కాటేసే కామం... కుత్తుకలు కోసే క్రూరత్వం...". ఈ ఏకపక్ష కామోన్మాదుల కత్తులు తరగతి గదుల్లోనో, నలుగురు నడిచే నాలుగురోడ్ల కూడళ్లల్లోనో రక్తం వాసన చూస్తున్నప్పుడు అడ్డుకోలేక దిక్కులు చూస్తూ బతికేస్తున్నాం.

మహాత్మా...!! డోంట్‌వర్రీ.... ఆ తరువాత మాత్రం మేం విజృంభిస్తాం. ధర్నాలు... ఊరేగింపులు... చర్చావేదికలు నిర్వహిస్తాం... ఎక్కడికిపోతోందీ ఈ యువత అంటూ నిట్టూరుస్తాం... అంతేతప్ప ప్రేమ ముసుగులో ఒక గుండా కత్తులు నూరుతున్నప్పుడు, కామం కమ్మిన ఒక శాడిస్టు చేతిలో సీతాకోక చిలుక రెక్కలు రాలినట్లు మన ఇళ్లలో ఆడపిల్లలు రాలిపోతున్నప్పుడు ఆగమని అరవలేకపోతున్నాం. మొదట్లో వంచలేక.. చివర్లో అడ్డుకోలేక సిగ్గు లేకుండా హాయిగా సిగ్గులేని బతుకులు బతికేస్తున్నాం.

బాపూజీ, సత్యానికి మహిమాన్వితమైన శక్తి ఉందని మీరు విశ్వసించారు. ఇప్పుడో... విజయసాధనే మిన్నగా... నైతిక విలువల్ని తుంగలో తొక్కే సంస్కృతి పెరిగిపోయింది. సత్యం, ధర్మం, విలువలకు క్షణాల్లో పక్కన ఉన్న మురికి కాలువలో తిలోదకాలు విడిచిపెడుతున్నారు. ధర్మాధర్మాలతో నిమిత్తం లేకుండా పదిరూపాయల పెట్టుబడితో పదివందలు సంపాదించేవాడే సమర్థుడిగా చెలామణీ అవుతున్నాడు. అదే పది రూపాయలతో పన్నెండు రూపాయలు సంపాదించేవాడికి అసమర్థుడనే ముద్రవేసి సమాజం వెక్కిరిస్తోంది. దొంగ అంటే దొంగ కానిది ఎవరంటూ ప్రశ్నించే తెంపరితనాన్ని మేం అలవాటు చేసుకున్నాం. "మా కాళ్ల కింద విలువలు... మా భుజాలపైన దొంగలు..." వీరి భుజాలు రాసుకునేందుకు ఆరాటపడుతూ... నిరంతర నామస్మరణ చేసుకుంటూ ఈ జీవితానికి ఇదే చాలని బతికేస్తున్నాం.

అన్ని మతాలూ ఒకటే అన్న సిద్ధాంతం ఇప్పుడు ప్రభుత్వ సమైక్య రాగాలాపనకే. హింసే ఆయుధంగా... ఆగ్రహమే ఊపిరిగా... ఈ అర్ధదశాబ్దికి పైచిలుకు కాలంలో చోటుచేసుకున్న ఉన్మాద ఉదంతాలు ఒకటా... రెండా... ఎన్నో... లెక్కపెట్టలేనన్ని. కులాల కోసం గుంపులు కడుతూ... మతాల కోసం మంటలు పెడుతూ... ఎక్కడ లేని తెగువను చూపి తగువుకు లేవడానికి.. తలలర్పించడానికి మేం ఇప్పుడు ఉబలాటపడుతున్నాం. అంతెందుకు మహాత్మా... సజీవ దహనాలతో నిలువెత్తు మసిబారిన నీ కర్మభూమిలో... ప్రాణ రక్షణార్థం అభాగులు చేసిన ఆర్తనాదాలతో నీ పురుటిగడ్డే బిక్కచచ్చిపోయింది. ఇది నీ మరణం కంటే ఇంకా విషాదకరం. ఇందాకే అనుకున్నట్లు స్వార్థపు ఇరుకు గోడల్లో బతికేస్తున్న మాకు ఇవేమీ ఇప్పుడు కనిపించలేదు. సజీవ దహనాలు.. నిత్యాగ్నిహోత్రంగా మండిస్తూ కులాలు, మతాలు, వర్గాలు, ప్రాంతాల పేరిట వెచ్చగా చలికాగుతున్నాం.

స్వదేశీ.. స్వదేశీ అంటూ కడవరకు ఎంతో ఆశపడ్డావు. గ్లోబలైజేషన్ అనే ఒక తీపి చేదు మందు ఈస్ట్ ఇండియాను ఇప్పుడు వయా వెస్ట్(పాశ్చాత్య)గా ఇంపోర్ట్ చేస్తోంది. కులవృత్తులు.. కుటీర పరిశ్రమలు... కార్పొరేట్ కల్చర్‌లో కొట్టుకుపోయాయి. నేలలో కల్తీ... నింగిలో కల్తీ. మేం తాగే నీళ్లు, మేం తినే తిండి అన్ని పరాయివే ఇప్పుడు. నేలలో విత్తనం చల్లి నింగికేసి చూసే రైతుకు ఇప్పుడు నీలిమబ్బులకు బదులుగా ఉరితాళ్లు కనిపిస్తున్నాయి.

నాడు చంపారన్ రైతులకు నువ్వు ఉన్నావనే భరోసా.. ఇప్పుడు వీరికి ఎవరు?

స్వేదాన్ని రుధిరంగా చేసి... భూమిని పండించే రైతు.. నేడు బతకలేక గొడ్డు గోదాను కసాయి కత్తుల వైపుకు తోలి.. పట్టణంలో అడ్డాలో కూలీగా నిలబడేందుకు పరుగులు తీస్తున్నాడు. మహాత్మా ఇవన్నీ కూడా ఆరుబయట కత్తులు లేకుండా కుత్తుకలు కోసే దారుణాలే. అన్నీ నిశ్శబ్ద మరణాలే... అందరం నిశ్శబ్ద సాక్షులమే.

అంతర్మథనంలో నుంచి సత్య సాక్షాత్కారం పొందిన మహాత్ముడివి నువ్వు... సాటి మనిషి తాలూకా కష్టాల్ని గుర్తెరిగేవాడే నిజమైన హరిభక్తుడంటూ నర్సింగ్ మెహతా రాసిన గుజరాతీ భజన గీతం నీకు నిత్యపారాయణం. అన్ని భూతాల్లో ఆత్మ ఒక్కటేనన్న గీతావాక్యం... నీకు ప్రాత:స్మరణీయం. వాటిలోని అక్షరాక్షరం.. ఆచరణలో నీకు తెలుసు. అందుకే నీలాంటి ఒక వ్యక్తి ఈ భూమండలం మీద జీవించారంటే భావితరాల వారు నమ్మడం కష్టమని నీ గురించి ఐన్‌స్టీన్ అన్నాడు. మా తరానికే అలా అనిపిస్తోంది.

ఎర్రకోట మీద మువ్వన్నెలు మురిసిపోయిన క్షణాల్లోనే చీకటి కందకాల్లో నీ ఆశయాల్ని పూడ్చివేశాం. నీ ఆత్మఘోషను రాజ్‌ఘాట్‌లో సమాధి చేసి తెరువెరగని దీర్ఘరాత్రిలో తెరపిలేని ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాం. అందుకే... మళ్లీ మేం మాలోని మనిషిని వెతికి తెచ్చుకునేందుకు.. మళ్లీ మేం మనుషులుగా నిలబడేందుకు... నీ చల్లని దీవెన మాకివ్వు... నీ బాటన నడిచే... బలమివ్వు...

మోహన్ కుమార్

ఆణిముత్యాలు

తెలివితేటల్ని ఉపయోగించి సరళ ప్రయోగాలు చేస్తూ కృషి చేస్తే ఏ విషయమైనా బోధపడుతుంది.

ఒకభాషను శాస్త్రీయంగా అభ్యసిస్తే మిగతా భాషలు సులభతరం అవుతాయి.

మంచి దస్తూరి విద్యలో భాగమని అందరూ గుర్తించాలి.

స్నేహంలో అద్వైతభావం ఉంది. సమాన గుణాలు కలిగిన వారి స్నేహమే శోభిస్తుంది, నిలుస్తుంది, మిత్రుల ప్రభావం ఒకరిపై మరొకటి తప్పక పడుతుంది. అందువల్ల స్నేహితుల్ని సంస్కరించడం కష్టం. అసలు అతి స్నేహం పనికిరాదని నా అభిప్రాయం.

శిశువు విద్యారంభం తల్లిగర్భంలోనే ఆరంభమవుతుంది. గర్భధారణ సమయంలో తల్లిదండ్రుల శారీరక, మానసిక ప్రవృత్తుల ప్రభావం శిశువునందు ప్రసరిస్తుంది. తల్లి గర్భం మోస్తున్నప్పుడు ఆమె ప్రకృతి ఆహార విహారాన్ని, గుణదోషాల్ని శిశువు స్వీకరించి జన్మిస్తుంది. జన్మించిన తరువాత తల్లిదండ్రుల్ని అనుసరిస్తుంది.

మంచి ఏర్పాట్లుగల గృహాల్లో పిల్లలకు విద్య అప్రయత్నంగా అబ్బినట్లు, హాస్టళ్లలో ఉంచి చదివిస్తే అబ్బదు. తల్లిదండ్రుల సహవాస బలం వల్ల కలిగే అనుభవం, జ్ఞానం పిల్లలకు చాలా అవసరం.

భోజనానికి సమయం దొరికినట్లే వ్యాయామానికి సమయం దొరుకుతుందని నాటికి, నేటికి నా విశ్వాసం.

బిడ్డలకు రూపురేఖలు వారసత్వంగా లభించినట్లే వారి గుణదోషాలు కూడా తప్పక లభిస్తాయి. అట్టి దోషాల నుంచి కొంతమంది పిల్లలు తమను తాము రక్షించుకుంటూ ఉంటారు. అది ఆత్మస్వభావం. అట్టివారికి అభినందనలు.

బాల్యం నుండే తమ పిల్లల చేత ఇంగ్లిష్ మాట్లాడించేందుకు తంటాలు పడే తల్లిదండ్రులు తమకు, తమ దేశానికి ద్రోహం చేస్తున్నారనే నా నిశ్చితాభిప్రాయం. ఇందువల్ల పిల్లలు తమ దేశధార్మిక సాంఘిక వారసత్వం నుంచి వంచితులవుతారని నా అభిప్రాయం.

మంచి
నడత అంటే శీలం
ప్రధానమైనదని భావించాను.
పునాది గట్టిగా ఉంటే తరువాత
పిల్లలు ఇతరుల ద్వారానో లేక
తమంత తాముగానో నేర్చుకోగలరని
నా అభిప్రాయం.

ఉపాధ్యాయులు
తాము చేసిన పనులే
పిల్లలకు నేర్పాలని, తాము
చేయని పనులు పిల్లల చేత
చేయించకూడదని నా
అభిప్రాయం.

ఏ
సేవ హృదయానికి
ఆనందం కలిగించదో అది
సేవ చేసేవారికి, సేవ
చేయించుకునే వారికి కూడా
ఆహ్లాదం కలిగించదు.

తల్లిదండ్రులు
జాగ్రత్త పడితే పిల్లలు
చెడ్డవారి సహవాసం చేసి
కూడా చెడిపోరని, మంచివారి
మీద చెడు ప్రభావం పడదని
నా అభిప్రాయం.

ఎచట
ఉదారత, సహిష్ణత,
సత్యం ఉంటాయో అచట
భేదాలు కూడా
లాభదాయకాలే
అవుతాయి.

ఇతరుల
కంటే తాము
గొప్పవారమనే భావం పిల్లల్లో
బాల్యం నుంచే నేర్పడం తగదు.
ఇట్టిభావం వారి బుర్రలో
కలిగించామంటే వాళ్లను చెడు
మార్గంలో ప్రవేశపెట్టడమే
కదా!

పిల్లలకు
వారి మాతృభాషలో
చదువు నేర్పాలని మా నిర్ణయం.
పిల్లల్లో సోమరితనం పోగొట్టి,
చదవడానికి వాళ్లను ప్రోత్సహించడం,
వారి చదువు గురించి శ్రద్ధ వహించడం
మా స్కూల్‌లో నా పని. దానితో
నేను తృప్తి పడేవాడిని.

సేవాభావం,
ప్రేమభావం
ఎప్పటికప్పుడు
పుట్టుకురావు. దానికి
అభ్యాసం కూడా
అవసరం.

ధనం,
బలం, మానం ఇవి
మనుషుల చేత ఎట్టి
పాపాలనైనా, ఎట్టి
అనర్థాలనైనా
చేయిస్తాయి.

పిల్లల్ని
కొట్టి పాఠాలు
చెప్పడానికి నేను
వ్యతిరేకిని.

ఆత్మశిక్షణ
ఉపాధ్యాయుని నడత,
శీలం వల్లే విద్యార్థులకు
అలవడుతుంది. అందువల్ల
ఉపాధ్యాయులు కడు జాగరూకులై
వ్యవహరించడం అవసరం. ఉపాధ్యాయుడు
తన ఆచరణ ద్వారా విద్యార్థుల
హృదయాలను కదిలించగలడు.

వాస్తవానికి
పిల్లవాడికి నిజమైన
పాఠ్యపుస్తకం
ఉపాధ్యాయుడే.

చదవడం
వల్ల
ప్రయోజనమేమంటే
నలుమూలల నుంచి వచ్చే
విజ్ఞానాన్ని పొందడం, దాని
నుంచి గుణపాఠాలు
తీసుకోవడం.

సత్యం
వజ్రం వలే
కఠోరం... కుసుమం
వలే కోమలం.

అపకారానికి
ప్రతీకారం అపకారం
కాదు, ఉపకారం సుమా!
అనే సూత్రం నా జీవితానికి
మూలమైంది.

ప్రపంచం
నీతి మీద నిలబడి
ఉంది. నీతి అనేది
సత్యంతో కూడి ఉంది.

ప్రతిరోజూ
చాలాదూరం నడుస్తూ
ఉండడం వల్ల జబ్బులు
రాకపోవడమే కాకుండా
శారీరక దృఢత్వం కూడా
కలుగుతుంది.

సత్యాన్ని
మనం
గ్రహించినప్పుడు న్యాయం
దానంతటదే మనకు
అనుకూలిస్తుంది.

జీవనం
సరళమైతే
సమయం ఎక్కువ
మిగులుతుంది.



భాషా మూల్యాంకన సాధనాలు

ఇప్పటి వరకు భాషా మూల్యాంకనంలో కేవలం మౌఖిక పరీక్షలు, రాత పరీక్షలకే మనం పరిమితమయ్యాం. అయితే ఎల్ఈపి సామర్థ్యాలను విశ్లేషిస్తే మనకు పిల్లలకు ప్రదర్శనలు, సృజనాత్మక వ్యక్తీకరణ అంశాలను కూడా మూల్యాంకన సాధనాలుగా వినియోగించవచ్చని బోధపడుతోంది. భాషా మూల్యాంకనంలో మనకు ఉపయోగపడే మూల్యాంకన సాధనాలను మనం తెలుసుకుందాం.

1. మౌఖిక పరీక్షలు
2. రాత పరీక్షలు
3. ప్రాజెక్టు పనులు
4. పిల్లల పోర్టుఫోలియోలు
5. పిల్లల ప్రత్యేక వివరాల రిజిస్టరు
6. పిల్లల ప్రదర్శనలు
7. పిల్లల నోట్‌బుక్కులు, జవాబు పత్రాలు
8. ఉపాధ్యాయుని పరిశీలనలు
9. పుస్తకాధారిత పరీక్షలు
10. పిల్లలు, ఉపాధ్యాయుని డైరీలు, మొదలైనవి



రాత పరీక్షలు

పఠనావగాహన, రాయడం, స్వీయ రచన, సృజనాత్మక వ్యక్తీకరణ వంటి సామర్థ్యాలను రాతపరీక్షల ద్వారా మూల్యాంకనం చేస్తారు.

ప్రాజెక్టు పనులు

సాధారణంగా మనం నాలుగు యూనిట్ టెస్టులు, మూడు టర్మ్ పరీక్షలు నిర్వహిస్తాం. అయితే యూనిట్ టెస్టులతోపాటే అసైన్‌మెంట్లు కూడా ఇవ్వాలి.

పిల్లల పోర్టుఫోలియోలు

పిల్లలు రాసిన కథలు, గేయాలు, పాటలు, గీసిన చిత్రాలు, సేకరించిన అంశాలు, గోడపత్రికలో ప్రదర్శించిన అంశాలు మొదలైన వాటిని ఒక్కొక్క విద్యార్థి పేరుతో ఒక ఫైలు తయారు చేస్తాం. దీనినే పిల్లల పోర్టుఫోలియోగా పిలుస్తాం. మూడు నెలలకోసారి పిల్లల పోర్టుఫోలియో ఆధారంగా దీని గురించి ఏర్పాటు చేసిన రిజిస్టరులో ఆ విద్యార్థి గురించి రిమార్కులు రాయాలి.

మౌఖిక పరీక్షలు

వినడం, మాట్లాడటం, ధారాళంగా మాట్లాడటం, సొంత మాటల్లో చెప్పడం వంటి నైపుణ్యాలను మౌఖిక పరీక్షల ద్వారా మూల్యాంకనం చేస్తారు.

పిల్లల
ప్రత్యేక వివరాల రిజిస్టరు
పిల్లలు నాటకీకరణ చేస్తారు, ఏకపాత్రాభినయం చేస్తారు. కథలు చెబుతారు. నమూనాలు తయారు చేస్తారు. అభినయం చేస్తారు. ఇలాంటి వాటిని పరిశీలించి ఆయా పిల్లల గురించి వారి ప్రత్యేకతలను ప్రత్యేక వివరాల రిజిస్టరులో నమోదు చేయాలి.



పిల్లల
ప్రదర్శనలు
సృజనాత్మక వ్యక్తీకరణలో ప్రదర్శనలు ఒక భాగం. నమూనాలు చేయడం, వస్తువులు తయారు చేయడం, నాటకీకరణ, పల్లె సుద్దులు చెప్పడం, గొల్లసుద్దులు చెప్పడం, బుర్రకథ చెప్పడం, మైమ్ చేయడం మొదలైనవి కూడా పిల్లల్ని అంచనా వేయడానికి ఉపయోగపడతాయి.

పిల్లల
నోట్‌బుక్కులు, జవాబు పత్రాలు
పిల్లల్ని అంచనా వేయడానికి పిల్లల రోజువారీ నోటుబుక్కులు ప్రత్యేకమైన సాధనమని చెప్పవచ్చు. పిల్లలకిచ్చిన పనిని వారు ఎలా రాస్తున్నారు? దీంట్లో ఏమైనా ప్రగతి ఉందా అనేది విశ్లేషించవచ్చు. అలాగే ఎల్‌ఈపి పరీక్షకు చెందిన జవాబు పత్రాలు, యూనిట్, టర్మ్ పరీక్షల జవాబు పత్రాలు మొదలైనవి కూడా మూల్యాంకనం సాధనాలుగా మనం వినియోగించవచ్చు.

ఉపాధ్యాయుని
పరిశీలనలు
మూల్యాంకనం అనేది నిరంతర ప్రక్రియ. ప్రతిరోజూ పాఠ్యబోధనా సమయంలో కూడా పిల్లల్ని గమనిస్తుంటాం. పిల్లల్ని అంచనా వేస్తుంటాం. ఈ సందర్భంలో ప్రధానంగా ఉపాధ్యాయుని పరిశీలనలు కూడా మూల్యాంకన సాధనంగా పేర్కొనవచ్చు. పిల్లలు పాఠం బోధించేటప్పుడు ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం, వారు ప్రశ్నించడం, పాల్గొనడం, జట్టు పనుల్లో పాల్గొనడం, సరిగా ప్రతిస్పందించడం మొదలైన అంశాలను పరిశీలన ద్వారానే ఎప్పటికప్పుడు అంచనా వేయగలం.

పుస్తకాధారిత
పరీక్షలు
చదవడం, అర్థం చేసుకోవడం, విశ్లేషించడం, ఊహించడం, ప్రతిస్పందించడం, కల్పనాశక్తి, సృజనాత్మక శక్తి మొదలైన వాటిని అంచనావేయడానికి పుస్తకాధారిత పరీక్షలు ఒక వినూత్న ప్రయోగం. భాషా మూల్యాంకనంలో పుస్తకాధారిత పరీక్షలు చాలా ఉపయుక్తంగా ఉంటాయి. 4వ యూనిట్ టెస్టును ఈ రకంగా నిర్వహించాలి.

పిల్లలు,
ఉపాధ్యాయుని డైరీలు
పిల్లల డైరీలు చూడటం ద్వారా పిల్లల్ని అంచనా వేయవచ్చు. పిల్లలు తాము ఏమి నేర్చుకున్నారు? వారికిష్టమైనవి ఏవి? అయిష్టమైనవి ఏవి? ఏయే పుస్తకాలు చదివారు? అట్లాగే ఉపాధ్యాయుని డైరీ కూడా ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. నిరంతర మూల్యాంకనంలో కీలకమైనది పరిశీలన చేయడం. పరిశీలించిన అంశాలను ఉపాధ్యాయుడు తన డైరీలో నమోదు చేయడం ద్వారా పిల్లల్ని అంచనా వేయవచ్చు.

ఉదా : గేయానికి అభినయం చేయమని చెప్పారు. ఎంతమంది బాగా అభినయం చేశారు? ఎంతమంది అభినయం చేయలేక పోయారు... వంటి పరిశీలనాంశాలను ఉపాధ్యాయుడు తన డైరీలో నమోదు చేయవచ్చు.

భాషబోధనాభ్యసన ప్రక్రియలు, మూల్యాంకనం ఒకదానికొకటి విడదీయరాని సంబంధం కలిగి ఉంటాయి. కేవలం మౌఖిక, రాతపరీక్షలనే కాకుండా అనేక ఇతర సాధనాలను మూల్యాంకనంలో వినియోగించాల్సినవ అవసరముంది. పిల్లలతోపాటు, ఉపాధ్యాయుని పనితీరు, బోధనాభ్యసన ప్రక్రియలు ఇలా అన్నింటినీ మూల్యాంకనం చేసినప్పుడే సమగ్ర మూల్యాంకనంగా ఉంటుంది.

కోటె విజయ భాను,
ఎస్‌జిటి, పి.హెచ్.వాడ,
పాయకరావుపేట,
విశాఖపట్నం జిల్లా.

(పరస్పర సంబంధం)



నీరు అని చెప్పండి....

ఒక కెమిస్ట్రీ టీచర్ హెచ్‌టూవో అని అంటారు

ఒక జువాలజీ టీచర్ అయితే జంతువులకూ నీటికి గల సంబంధాన్ని వివరిస్తారు.

అలాగే గ్రహాలు, గ్రహణాలు అనండి...

ఇదొక సోషల్ పాఠమని రకీమని జవాబు వస్తుంది. మరి ఈ పాఠ్యాంశంలో సైన్స్, గణితం లేవా? ఉన్నాయి.

కానీ వాటిని మనం సంధానం చేయం. ఇలా గ్రహణాల గురించి చెబుతున్నప్పుడు చంద్ర/సూర్యగ్రహణం ఎన్నాళ్లకోసారి ఏర్పడుతుందో చెబుతాం. అలా లెక్కగట్టడమెలాగో చెబుతాం. మరి అది గణితమే కదా!

భూమి, సూర్యుడు, చంద్రుడు, మిగిలిన గ్రహాల గురించి బోధించడం సైన్స్, గ్రహణాలు ఏర్పడే విధానం గురించి చెప్పడం, వాటి చలనం గురించి బోధించడం కూడా సైన్స్. అలాగే వీటి పేర్లు చెప్పినప్పుడు అది భాష. మన తెలుగు పాఠాల్లో చూడండి. అన్ని పాఠ్యాంశాలూ ఉంటాయి. ఐదో తరగతి గణితంలో గోల్కొండ కోట విహారయాత్ర పాఠం ఒక కథగా సాగుతూ గణితంలో కనీసాభ్యసన స్థాయిలను పూర్తిచేయడం ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఇలా ఒక్కో అంశాన్నీ గనుక అనుసంధానం చేస్తూ పాఠ్యాంశ బోధన సాగితే ఎంత బావుంటుంది! పాఠ్యపుస్తకాల్లో వచ్చిన మార్పు వల్ల ఇప్పుడు ఉపాధ్యాయులకు ఈ విధానం ఇంకా సులువౌతుంది.

మనం నేర్పే సైన్సును పర్యావరణ విజ్ఞానం అంటారు. ఇక్కడ మనకున్న చక్కటి వెసులుబాటు 'కొరిలేషన్'(పరస్పర సంబంధం). సైన్స్ విభాగాలైన ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ లేదా జువాలజీలు అన్నీ మన పాఠాల్లో ఉంటాయి. వాటిని విభజించి చెప్పాల్సిన అవసరం లేదు. ఒక ప్రయోగాన్ని చేయించినప్పుడుగానీ, ఒక ప్రాజెక్టు పని ఇచ్చినప్పుడుగానీ, అంతెందుకు. ఒక పాఠాన్ని బోధించినప్పుడు వీటన్నింటినీ కొరిలేట్ చేస్తూ చెప్పగలిగితే విద్యార్థుల గ్రహణశక్తి మెరుగుపడుతుంది. అన్నివిధాలుగా ఒక అంశాన్ని బోధించడం వల్ల భవిష్యత్తులో వారికి గందరగోళం, గజిబిజి ఉండదు. సైన్స్ ప్రతి పాఠ్యాంశంతోనూ మమేకమైపోగల సబ్జెక్ట్. ఇది అందరూ ఒప్పుకొని తీరతారు. చరిత్ర, భూగోళం, గణితం అన్నింటిలోనూ సైన్స్ ఉంటుంది. చరిత్ర చెప్పేటప్పుడు అప్పటి స్థితిగతుల్ని, వారి కట్టడాల గురించి, అప్పటి శాస్త్రసాంకేతికత, వ్యవసాయ విధానాలు, వాడిన లోహాలు మొదలైన వేటి గురించి చెప్పినా... సైన్సు చెప్పినట్లే కదా!

నీరు-వ్యాసం మొదట్లో చెప్పినట్లు కాకుండా, నీటితో ప్రయోగాలు చేయించి, వాటిని నమోదు చేయించండి. నీటి చలనానికి వర్షం వచ్చిన రోజు బాగుంటుంది. వర్షం నీరు పారుతున్న విధానాన్ని చూపండి. మర్నాడు నీరు ఎక్కడెక్కడ ఎలా చలిస్తుందో చెప్పమనండి. చూడండి.. పిల్లలు ఎన్ని జవాబులు చెప్తారో! నీటిలో ఏయే వాయువులు ఉంటాయో చెప్పండి. పిల్లలతో చెప్పించండి. రెండు వాయువులు కలిసి ద్రవంగా ఎలా ఏర్పడిందో అడగండి. పాఠశాల, ఇళ్లల్లో పెంచే మొక్కలకూ, నీటికీ గల సంబంధం ఏమిటో అడగండి. వారు ఏమనుకుంటున్నారో చెప్పమనండి/రాయమనండి. నీటిలో ఉండే హైడ్రోజన్, ఆక్సిజన్ మనకు ఎలా లభిస్తాయో ప్రయోగం ద్వారా చూపండి. జంతువులకూ, మానవులకూ నీటి అవసరం ఏమిటో చర్చించమనండి. నీటితో భూమికున్న అవసరాలేమిటో రాయమనండి. ఇక నీటి పొదుపు ఆవశ్యకత వివరించమనండి. ఇదంతా అయ్యాక, మట్టితో ఒక గ్రామాన్ని/ అట్టలతో దయోరమా లాంటిదాన్ని తయారు చేయించండి. నీటి వనరులు ఆ నమూనాలో ఉండేలా చూడమనండి. పిల్లలందరూ చాలా ఉత్సాహంగా తయారుచేస్తారు. తెలుసుకున్న అంశాలన్నీ పొందుపరుస్తారు. తర్వాతి రోజు ఒక పట్టిక తయారుచేసి ప్రాజెక్టు పని ఇవ్వండి. తమ తమ ప్రాంతాల్లో పర్యటించి ఆ ప్రాజెక్టు పనిని పూర్తిచేయమనండి. అంతే! నీటికి సంబంధించి ఎన్నో విషయాలు వారు తెలుసుకున్నట్లే! ఇందులో ఫిజిక్స్/కెమిస్ట్రీ/బయాలజీ చెప్పేసినట్లే కదా!

ఇదొక ఉదాహరణ మాత్రమే! పాఠాన్ని ఒక ఫిక్స్‌డ్ ఫ్రేమ్ వర్క్‌లోనే బోధించాలని లేదని, మన సృజనాత్మకత పరుగులు పెట్టినప్పుడు పిల్లల సర్వతోముఖాభివృద్ధి తథ్యమని మనకు ఇట్టే అర్థమౌతుంది!

ఇది పిల్లలందరికీ బాగా అవసరమైన అంశం. ఈ పాఠ్యాంశాన్ని బోధించినప్పుడు జీవశాస్త్రమే కాకుండా, సామాజిక శాస్త్రం, గణితం, భాష కూడా నేర్పుతాం. మనం తయారుచేసే అభ్యాసాలు/ కృత్యాల వల్ల ఈ పద్ధతి సులువుగా మారుతుంది.

ప్రయోగం : మొక్కల పెంపకం, రోజువారీ నమోదు, మొక్క విత్తనదశ నుంచి పండు దశ వరకూ

పరిశీలింపచేయడం : వివరాలు నమోదు చేయించడం

సమాచార సేకరణ : మీ పరిసరాల్లో ఉన్న చెట్ల పేర్లు రాసి, వాటి సంఖ్యను రాయండి.

కిరణజన్య సంయోగ క్రియ కారకాలు – ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్, నీరు, సూర్యకాంతి.

ఫిజిక్స్ – నీరు చలనం – వేళ్ల నుంచి ఆకు వరకూ జరిగే విధానం చెప్పాలి. (ఆవ మొక్క ప్రయోగం చేయించవచ్చు. ఒక పరీక్ష నాళికలో ఆవ మొక్కను ఉంచి నీరుపోసి, ఆ నీటికి ఎరుపు రంగు కలపాలి. కొంతసేపటికి మొక్క కాండం గుండా ఎరుపు నీరు పైకి పోవడం చూడవచ్చు.)

కెమిస్ట్రీ – ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్ గురించి తెలియజేయాలి. మొక్కల్లో జరిగే రసాయన చర్యల గురించి కొద్దిగా చెప్పవచ్చు.

జీవశాస్త్రం – మొక్కల్లో ఆహార తయారీ గురించి చెప్పి, వివిధ మొక్కలను పరిశీలించి నివేదిక ఇవ్వమని చెప్పాలి. అలాగే ఈ మొక్కలపై ఆధారపడే జీవుల జాబితా, ఎందుకోసం ఆధారపడుతున్నాయో కారణాల జాబితా తయారు చేయించాలి.

సోషల్ – వృక్షాలు – అడవులు వాటి ప్రాముఖ్యత – అడవులపై ఆధారపడే వారి గురించి చెప్పవచ్చు.

గణితం – నువ్వు పెంచిన మామిడి చెట్టు సంవత్సరానికి మూడొందల కాయలు కాస్తే, నాలుగేళ్లకు ఎన్ని కాయలు కాస్తాయి?

భాష – కొంచెం ఆసక్తికరంగా ఉండేలా ఒక ఐదు మొక్కల పేర్లు మూడు భాషల్లో రాయమని చెప్పవచ్చు.

మొక్కల పెంపకం గురించి వారి అనుభవాలు కథగా రాయించవచ్చు. అలాగేవారు పెంచిన మొక్కలో గమనించిన కిరణజన్య సంయోగక్రియ ప్రక్రియను వారి సొంతమాటల్లో చెప్పించాలి.

పట నైపుణ్యం – మొక్కల చిత్రాలు వేయించడం. పర్యావరణలో మొక్కల ప్రాముఖ్యత గురించి చిత్రాలు వేయించడం.



నీటిలో
మునిగేవి, తేలేవి
ఇలాంటి ప్రయోగాలతో
వివిధ కృత్యాలు
చేయించవచ్చు.

కోడిగుడ్లతో రకరకాల ప్రయోగాలు చేయిస్తాం. ఇవి చేయడానికి పిల్లలు బాగా ఇష్టపడతారు. వీటిలో ఏ పాఠ్యాంశాలను అనుసంధానించొచ్చు?

నీరు, నూనె, రంగులు

ఇదొక మంచి ప్రయోగం కదా! నీరు, నూనె, ఒకటి, రెండు రంగుల్ని కలిపి ఒక సీసాలో పోసినట్లయితే పిల్లలకు భలే ఆసక్తికరంగా ఉంటుంది. ఇక్కడ ఏయే పాఠ్యాంశాలను అనుసంధానం చేసి బోధించవచ్చో మీరే ఆలోచించండి.



గుడ్లగూబ గురించి చెప్పేటప్పుడు అది నిశాచరి అని చెబుతాం. కళ్లు పనిచేయవు కనుక చెవులతో ఇన్ఫ్రారెడ్ కిరణాలను ఎలా వినియోగించుకుంటుందో తెలియజేయాలి. దాని ఆహారపు అలవాట్లు చెప్పాలి. పర్యావరణ సమతుల్యతకు ఈజీవి ఆవశ్యకతను చెప్పాలి. (పోయిన సంవత్సరం నాలుగో తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో ఉన్న కథను చెప్పవచ్చు లేదా నాటిక వేయించవచ్చు)



ఒక నిమ్మకాయను తెమ్మనాలి. దాని రసం తీయించి, ఆ రసంలో పుల్లను ముంచి, ఒక తెల్ల కాగితంపై ఉత్తరం రాయించాలి. ఆరిన తరువాత ఆ కాగితంపై ఏమీ కనిపించదు. కానీ కొవ్వొత్తి వెలిగించి, దాని ఎదురుగా పెట్టినట్లయితే మనం రాసినది చదవవచ్చు. ఈ ప్రయోగంలో నేర్పడానికి కెమిస్ట్రీ, జీవశాస్త్రం, చరిత్ర కూడా ఉంది కదా!

అలాగే సూర్యుడు, గ్రహాలు, గ్రహణాలు, ఉప్పునీరు ప్రయోగాలు, నీటి కాలుష్యం, మొక్కల పెంపకం, అంకురోత్పత్తి, వాతావరణం, మేఘాలు మొదలైన ఎన్నో అంశాలను కొరిలేట్ చేస్తూ చెప్పొచ్చు. కాదేదీ కవితకనర్హం అన్నట్లుగా... పిల్లలు ఆడుకునే గవ్వల దగ్గర నుంచి మందారపు పువ్వుతో తయారుచేసే లిట్మస్ పేపర్ తయారీ వరకు అన్నింటినీ అనుసంధానం చేస్తూ చెప్పవచ్చు.

ఇలా కొరిలేట్ చేయడం వల్ల ఉపయోగాలు

శాస్త్రీయమైన ఆలోచనా విధానం అలవడుతుంది.

- సమస్య సాధన దిశగా మెదడు వృద్ధి చెందుతుంది.
- పిల్లల ఐక్యూ పెరుగుతుంది.
- తార్కిక, హేతువాద దృక్పథాలు అలవడతాయి. ఉపకల్పనలు, ప్రాకల్పనల విషయంలో పరీక్షించే స్థాయికి ఎదుగుతారు.
- ఏ విషయాన్నైనా లోతుగా అధ్యయనం చేయడం నేర్చుకుంటారు.
- కనెక్టివిటీ సంబంధించి ప్రతిసారీ ఆలోచిస్తారు.
- సబ్జెక్టును నేర్చుకునే విధానంలో మార్పు వచ్చినప్పుడు వారి సంగ్రహణ విధానంలో కూడా మార్పు వస్తుంది. అభ్యసన మరింత సులువౌతుంది.
- స్వయంగా కారణాలు, సంధానం చెప్పడం మొదలుపెడ్తారు. అలా చెప్పడమంటూ మొదలుపెడితే, ఇక మన కృషి ఫలించినట్లే!
- ఇలా కొరిలేషన్ పద్ధతిలో పాఠ్యబోధన జరిగినప్పుడు అన్ని పాఠ్యాంశాల్లోనూ విద్యార్థుల ప్రతిభ మెరుగుపడుతుంది.(విద్యాపరమైన ప్రయోగాల్లో ఈ విషయం నిరూపించబడింది)
- పరిశీలన, అన్వేషణ మొదలగు ఎన్నో గుణాలు పిల్లల్లో వృద్ధి చెందుతాయి.



- ఆధారం
- ప్రయోగం
- పాఠ్యాంశం
- సాధన దిశగా విద్యార్థులను ప్రేరేపించాలి.
- పాఠ్యాంశ బోధన ఎప్పటికప్పుడు ప్రయోగాత్మకంగా రూపొందించాలి

* ట్రాకింగ్ (జాడ కనిపెట్టడం)
* శాస్త్ర సాంకేతికత నిన్న నేడుపై చర్చ
* వార్తాపత్రికల నుండి పిల్లల పేజీని సేకరించి, కృత్యాలు చేయించుట
* కథలు రాయించడం.
* ప్రాజెక్టు పనులు
* వ్యక్తిగత పరిశోధనలు
* పాఠ్యాంశాలను అనుసంధానం చేస్తూ కొన్ని నాటికలు వేయించవచ్చు. అలాగే కథలూ రాయించవచ్చు.
* సైన్స్‌ఫెయిర్ పెట్టినప్పుడు ఒట్టి సైన్స్ మాత్రమే కాక ఇతర పాఠ్యాంశాల అంశాలనూ, సైన్స్‌తో వాటికి గల సంబంధాన్ని తెలిపేవిధంగా ఫెయిర్ ఏర్పాటు చేయాలి.
* ఎగ్జిబిట్స్ తయారీ కూడా ఈ సూత్రాన్ని అనుసరించాలి.

ఇవి చేయండి

సమాచారం సేకరణకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వండి.

* ప్రెడిక్షన్ (ప్రతి విద్యార్థీ చాలా విషయాలు తనకు అర్థమైనట్లుగా చెప్పగలడు. ఈ అంశానికి ప్రాధాన్యత ఇస్తూ కారణాలు చెప్పేందుకు అవకాశం ఇవ్వాలి)
* సీక్వెన్స్(అనుక్రమం) – ముందుగా అనుకున్న విషయాన్ని చెప్పి/చేసి తదుపరి సంబంధిత అంశాలతో అనుసంధానం చేస్తూ చేయించడం/ చెప్పించడం చేయాలి. అలా చేయించడం వల్ల విద్యార్థుల్లో గందరగోళం తలెత్తదు. అంతేగాక ఒకపద్ధతిలో చెప్పడం/చేయడం అలవడుతుంది.
* పోలికలు చెప్పించాలి.
* ఈ విధానంలో తాము ఎందుకు పాఠ్యాంశాన్ని అభ్యసిస్తున్నామో విద్యార్థులకు తెలియాలి.
* ఫ్యాక్ట్స్(వాస్తవాలు) ప్రయోగం/ప్రాజెక్టు/నాటకం/కథ మొదలైన శాస్త్ర వాస్తవాలను తెలియజేయాలి.

ఇలా పాఠ్యబోధన జరగాలంటే ఉపాధ్యాయుని సంసిద్ధత చాలా ముఖ్యం.

* అన్ని పాఠ్యాంశాలనూ ముందుగా అవగాహన చేసుకోవాలి.
* కొరిలేట్ చేయదగ్గ అంశాలను విభజించుకోవాలి.
* తగిన బోధనాభ్యసన సామగ్రిని తయారు చేసుకోవాలి(నేను అప్పటికప్పుడు టిఎల్ఎమ్ తయారుచేస్తాను. అది కూడా విద్యార్థుల సహకారంతోనే! ఒక్కోసారి అవసరమైన సామగ్రి తయారీని గ్రూపులకు హోంవర్క్‌గా ఇస్తాను. వారు ఆ సామగ్రిని తయారుచేసి తీసుకు రావాలంటే తగిన వనరులను సమకూర్చుకోవాలి. అలాగే టీం అంతా ఒకచోట చేరి ఆ ఛార్టు/నమూనా/బొమ్మ మొదలైనవి చేసితీరాలి. ఇలా టీం వర్క్ పెంపొందుతుంది. వనరులను సమకూర్చుకోవడం తెలుస్తుంది)



సీక్వెన్షియల్ పద్ధతిలో పాఠ్యబోధన చేయాల్సి ఉంటుంది. ఒక అంశానికి ఇతర అంశాలను జోడించి చెప్పేటప్పుడు చాలా ఆసక్తికరంగా బోధించాలి. బోధన పూర్తయ్యాక అటువంటిదే ఒక అంశాన్ని పిల్లలకు హోంవర్క్‌గానో లేదా పాఠశాలలోనే చేయదగ్గ కృత్యంగా ఇవ్వాలి. ఇలా చేయడం వల్ల వాళ్లకు ఈ పద్ధతి అలవాటవుతుంది. కనెక్టివిటీకి అలవాటుపడ్తారు.

సమకూర్చుకోవాల్సిన వనరులు

* తగిన బోధనాభ్యసన సామగ్రి
* పాఠశాల ఆవరణ
* పర్యావరణ వినియోగం
* చక్కటి డిస్‌ప్లే బోర్డు/ప్యానల్ బోర్డు
* పిల్లల ఆసక్తి/ఉత్సాహం
* ఒక నమోదు పుస్తకం

* మూల్యాంకనానికి కూడా ఈ పద్ధతి ఉపయోగించవచ్చు.
* ప్రాజెక్టు పనులు/ప్రయోగాలు మొదలైనవి ఇవ్వవచ్చు.
* నమోదు చేసిన అన్వేషణలను తరగతి గదిలో గ్రూపు కృత్యంగా ప్రదర్శించనివ్వాలి. మిగిలిన గ్రూపులు ఆ నమోదును ప్రశ్నించాలి.

BSNL Connecting India

BSNL MOBILE

స్వాగతం ప్లాన్

ఏ నెట్‌వర్క్‌కు అయినా 2 నెలల వరకు

STD/ లోకల్ ఛార్జెస్ 1 పై॥/ 2 సె॥ మాత్రమే

ప్లాన్ ఛార్జెస్ - రూ. 21/- మాత్రమే

(FRC=Rs. 20/- + SRC=Rs. 1/-)

SMS 5 పై॥ (BSNL నెట్‌వర్క్)

15 పై॥ (ఇతర నెట్‌వర్క్)

మీ ఫ్రెండ్స్ & ఫ్యామిలీతో

(రెండు నంబర్లు)

(లోకల్ కాల్స్ 15 పై॥/సె॥ (BSNL నెట్‌వర్క్)

35 పై॥/సె॥ (ఇతర నెట్‌వర్క్)

Follow us www.facebook.com/bsnlmobile www.twitter.com/bsnlmobileindia

For further details Contact Our Customer Service Centre or Call 1503 / 1800-180-1503

సి.వి.సర్వేశ్వర శర్మ
ప్రెసిడెంట్,
కోనసీమ సైన్స్ పరిషత్,
అమలాపురం
98668 43982

$$s=\frac{1}{2}\left[\frac{dcb+ad^2+ab^2-ad^2+cd^2+abd+cb^2-cd^2+b^3-bd^2}{b^2-d^2}\right]$$

$$s=\frac{1}{2}\left[\frac{bd(c+a)+b^2(c+a)+b(b^2-d^2)}{b^2-d^2}\right]$$

$$s=\frac{1}{2}\left[\frac{(bd+b^2)(c+a)+b(b^2-d^2)}{b^2-d^2}\right]$$

$$s=\frac{1}{2}\left[\frac{b(d+b)(c+a)}{(b+d)(b-d)}+\frac{b(b^2-d^2)}{b^2-d^2}\right]$$

$$s=\frac{1}{2}\left[\frac{b(c+a)+b(b-d)}{b-d}\right]$$

గణితశాస్త్రంలో సున్నా గురించి, దానిని ఉపయోగించే పద్ధతిని గురించి తొలిసారిగా చెప్పాడు ఆ మహావిజ్ఞాని. సున్నాతో భాగించడం, గుణించడంవంటి అంశాలకు సంబంధించిన నియమాలను కూడా మొట్టమొదటిసారిగా ప్రతిపాదించిన మేధావి అతడు.

ఏదైనా ధనరాశికి లేదా ఋణరాశికి సున్నాను కలిపితే ఆ రాశిలో మార్పురాదు. అదేవిధంగా సున్నాను ఆ రాశి నుంచి తీసివేసినా మార్పురాదు. ఏదైనా రాశిని సున్నాతో గుణిస్తే సున్నా వస్తుందని చెప్పాడు. అంతేకాదు, ఏదైనా రాశిని సున్నాతో భాగిస్తే అనంతం వస్తుందని కూడా చెప్పాడు. తమాషా ఏమిటంటే సున్నాను సున్నాతో భాగిస్తే సున్నా వస్తుందని చెప్పడంతో అది తప్పని మిగిలిన మేధావులు నిరూపించారు.

బీజగణితంలో ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న

$ax^2+1=y^2$ స్క్వేర్ వంటి సమీకరణాలను సాధించాడు. దీనితో అతని ఘనత ఎంతోమందికి తెలిసింది. అంకగణితం, బీజగణితం వేర్వేరని స్పష్టం చేశాడు. ఇలా చెప్పిన తొలి గణితశాస్త్రవేత్త కూడా ఇతడే.

$ax+b=o$ ఇటువంటి సరళ సమీకరణాలను సాధించేందుకు కావల్సిన నియమాలూ ప్రతిపాదించాడు. రెండో ఘాతాంక సమీకరరణం $ax^2+bx^2+c=o$ ను సాధించడానికి ఏ నియమాలు ఉపయోగించాలో తెలియజేశాడు.

బ్రహ్మస్ఫుట సిద్ధాంతం

అంకగణితం, బీజగణితంకు సంబంధించిన ఒక గ్రంథాన్ని రాశాడు. దానిపేరు "బ్రహ్మస్ఫుట సిద్ధాంతం". ఇదే మన పురాతన వైదిక సిద్ధాంతాలకు కచ్చితమైన రూపం. ఈ గ్రంథం ఎంతో ప్రసిద్ధి చెందింది. దీనిని అరబిక్ భాషలోకి అనువదించారు. ఒక ప్రామాణిక గ్రంథంగా దీనిని పరిగణించారు. శతాబ్దాలపాటు ఈ గ్రంథాన్ని భారత, అరబ్ దేశాల్లో ప్రామాణికంగా ఉపయోగించుకున్నారు. ముఖ్యంగా ఖగోళ శాస్త్రజ్ఞులకు ఇదొక ఆధార గ్రంథంగా ఉండేది.

అరబిక్ భాషలో ఈ గ్రంథానికి 'సింధ్ హింద్' అని పేరు పెట్టారు. గణితశ్రేణి పదాల మొత్తాన్ని కనుగొనే విధానాన్ని రూపొందించాడు. ఈ మహామేధావి ఎవరో కాదు బ్రహ్మగుప్తుడు.

ఈ మహామేధావి, విజ్ఞాని గుజరాత్ రాష్ట్రానికి చెందినవాడు. క్రీ.శ. 597లో గుజరాత్‌లోని భిల్లామారాలో జన్మించాడు. అప్పటి భిల్లామారా ఇప్పటి భిన్‌మాల్.

చాప రాజ్యాన్ని పాలించే వ్యాఘ్రముఖ మహారాజు బ్రహ్మగుప్తుడిని తన ఆస్థానంలో ఖగోళ శాస్త్రజ్ఞునిగా నియమించి గౌరవించాడు.

లీలావతి గణితాన్ని రచించిన రెండవ భాస్కరుడు ఈ గణితశాస్త్ర పండితుడు అయిన బ్రహ్మదత్తుడిని గురుతుల్యుడిగా భావించేవాడు. మొదటి భాస్కరుడు బ్రహ్మదత్తుడి మేధాసంపత్తిని మెచ్చుకుంటూ అతడికి 'గణక చక్ర చూడామణి' అనే బిరుదును ప్రదానం చేశాడు. గణిత శాస్త్రవేత్తలందరికీ చూడామణి అనే బిరుదు ప్రదానం చేశాడు. గణిత శాస్త్రవేత్తలందరికీ చూడామణి వంటివాడని భాస్కరుడు అతన్ని బహిరంగంగా అభినందించాడు.

'కారణఖండ ఖాద్యక గ్రంథం'

బ్రహ్మగుప్తుడు రచించిన మరొక గ్రంథం 'కారణఖండ ఖాద్యక'. ఇది ఖగోళ విజ్ఞానానికి సంబంధించిన గణితాన్ని చేసేందుకు ఉపయోగపడుతుంది. దీనిలో తొలిసారిగా బ్రహ్మగుప్తుడు బీజగణితాన్ని ఉపయోగించాడు. ఈ ప్రక్రియ అందరినీ ఆకట్టుకుంది. కానీ 'బ్రహ్మస్ఫుట సిద్ధాంతం' ప్రసిద్ధి చెందినంతగా ఈ గ్రంథం ప్రసిద్ధి చెందలేదు. బ్రహ్మగుప్తుడు పాండిత్యం, విజ్ఞానం అతని తరువాత తరాల గణిత, ఖగోళ శాస్త్రవేత్తలకు ఎంతగానో ఉపయోగపడింది. ఉన్నత గణిత శాస్త్రంలో 'న్యూమరికల్ ఎనాలిసిస్'కు నాంది పలికిన అఖండ మేధాసంపన్నుడు బ్రహ్మగుప్తుడు. అతని సమకాలీనులకు ఇతడి అసమాన కృషి ఆదర్శంగా నిలిచింది.

బ్రహ్మగుప్తుడు, మొదట భాస్కరుడు సమకాలీనులు. మొదటి భాస్కరుడు ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త అయిన ఆర్యభట్ట శిష్యుడు. బ్రహ్మగుప్తుడు ఆర్యభట్ట చేసిన కొన్ని ప్రతిపాదనలను అంగీకరించినా, మరికొన్నింటిని ఖండించాడు. బ్రహ్మగుప్తుడు సంప్రదాయాలను, ఛాందసభావాలను విశ్వసించేవాడు. మతానికి విరుద్ధంగా ఏనాడూ ప్రవర్తించలేదు.

ఆనాటి మతపెద్దలు భూమి తిరగడం లేదని, నిశ్చలంగా ఉందని వాదించేవారు. ఆర్యభట్ట ఇందుకు విరుద్ధంగా చెప్పాడు. భూమి తనచుట్టూ తాను తిరగడం వల్ల రాత్రి, పగలు ఏర్పడుతున్నాయని చెప్పాడు. భూమి గుండ్రంగా ఉందని కూడా చెప్పాడు.

బ్రహ్మగుప్తుడు భూమి గుండ్రంగా ఉందన్న విషయాన్ని అంగీకరించినా, భూమి తిరుగుతోందనే విషయాన్ని ఖండించాడు. భూమి స్థిరంగా ఉందని వాదించాడు. పెద్దల మాటలు గౌరవించి వారి అభిప్రాయాలను, నమ్మకాలను విశ్వసించేవాడు. మిగిలిన శాస్త్రవేత్తల మాదిరిగా ఇతడు ఎన్నడూ మత పెద్దల ఆగ్రహానికి గురికాకుండా వారికనుగుణంగా నడుచుకునేవాడు.

బ్రహ్మగుప్తుడు మతపెద్దల అభిమానం పొందే నేపథ్యంలో కొన్ని తప్పులు చేసినా, అతడు చెప్పిన ఎన్నో గణిత, ఖగోళ సిద్ధాంతాలు ఇప్పటికీ ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.





శాంతి విద్య
జాతీయ విద్యాచట్రం అభిప్రాయాలు

మనం మున్నెన్నడూ కనని, వినని హింసాయుత వాతావరణంలో జీవిస్తున్నాం. అసహనం, స్వైరకల్పనలు, తగవులు, అసమ్మతి మనల్ని చుట్టుముడుతున్నాయి. నైతికత, శాంతి, సంక్షేమాలకు సవాళ్లెదురవుతున్నాయి. యుద్ధోన్మాదం, హింసాచర్యలు నివారించబడని సంఘర్షణల ఫలితంగా తగాదాలు వ్యాప్తి చెందుతున్నాయి. అయితే సంఘర్షణలు పలు సందర్భాల్లో యుద్ధంగా, హింసగా పరిణమించకపోవచ్చు. సంఘర్షణల వల్లే పలు ఫలితాల్లో హింస ఒకటి మాత్రమే. అహింసాయుతమైన, సంఘర్షణా నివారణ నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా వాటిని నిర్మాణాత్మకంగా ఉపయోగించుకోవడం ద్వారా వ్యక్తుల మధ్య, సమూహాల మధ్య, దేశాల మధ్య సంభవించే తగాదాలను పరిష్కరించుకోవచ్చు. అందుకు జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రంలో శాంతి విద్యకు కూడా కొంత స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా హింసాపూరిత ఆందోళనలతోబాటు స్థానికంగా, దేశీయంగా విస్తరిస్తున్న హింసా ప్రవృత్తిని నివారించే దిశలో శాంతి విద్యకు ప్రాధాన్యత కలుగుతోంది.

విద్య ఒక దీర్ఘకాలిక ప్రక్రియ. ఈ ప్రక్రియ ద్వారానే సమాజంలో శాంతి, సహనం, న్యాయం, అంతర సాంస్కృతిక అవగాహన, పౌర బాధ్యతలను పెంపొందించవచ్చు. ప్రస్తుతం పాఠశాలల్లో అందించబడుతున్న విద్య తరచుగా ఏదో ఒక విధమైన హింసను పెంచి పోషిస్తుందన్న అభిప్రాయం సర్వత్రా ఉంది. ఈ పరిస్థితుల్లో విద్యావ్యవస్థను సమీక్షించి విద్యా ప్రణాళికలో శాంతివిద్యకు స్థానం కల్పించడం అత్యంతావశ్యకమని చెప్పవచ్చు. ఒక విలువగా అన్ని విషయక్షేత్రాలను ఛేదించుకొన్న అంశంగా, ఆయా అంశాల్లో పొందుపరిచిన విలువలకు ప్రతీకగా శాంతివిద్యను పేర్కొనవచ్చు. అందువల్లే పాఠశాల బోధనాంశాల్లో దీనిని ప్రవేశపెట్టి ఉపాధ్యాయుల్లో ఈ విషయం పట్ల చైతన్యస్ఫూర్తిని రగిలించాలి.

శాంతి కోసం విద్య నైతికాభివృద్ధిని పెంచి పోషిస్తుంది. విలువలను, వైఖరులను, నైపుణ్యాలను, సామరస్యంతో జీవనం చేయగల శక్తిని పెంపొందిస్తుంది. ఇది జీవించడంలో ఆనందాన్ని కలిగించి మూర్తిమత్వాభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రేమానురాగాలు, ధైర్యసాహసాలు, ఆశావహ దృక్పథం వైయుక్తిక అభివృద్ధిలో భాగమవుతున్నాయి. శాంతి విద్య మానవ హక్కులను గౌరవించడంతోపాటు, న్యాయం, సహనం, సహకారం, సామాజిక బాధ్యత, సాంస్కృతిక వైవిధ్యాన్ని గౌరవించడం, ప్రజాస్వామ్యానికి నిబద్ధత కనపరచడం అహింసాయుత సంఘర్షణ నివారణ దృక్పథాలను పెంపొందిస్తుంది.

పిల్లలను వరుసల్లో నిలబడమనాలి. వారికి ఒక టేకు మొక్క లేదా అరటి ఆకును(కాగితంతో చేసినది) ఇవ్వండి. దీనిని ఒకరు మరొకరికి వారి తలపై నుంచి అందించుకోమనండి. ఆ క్రమంలో ఒకసారి వెనకనున్న పిల్లవాడి వరకు వెళ్లిన ఆకు తిరిగి ముందు నిలిచిన వాడి వద్దకు వస్తుంది. మళ్లీ మళ్లీ కృత్యాన్నే చేయమనండి. ఇలా చేతులు మారుతున్నప్పుడు ఆకుకు కలిగిన నష్టాన్ని పరిశీలించమనండి. ఈ పరిశీలన వివిధ వృక్షాల నుంచి తెచ్చిన ఆకులపై చర్చకు దారితీస్తుంది. ఒక ఆకుకు కలిగే నష్టం మొత్తం ప్రకృతికి కలిగే నష్టంగా ఆ క్రమంలో పిల్లలు గుర్తిస్తారు. ఒక ఆకు సమస్త సృష్టికి ప్రతినిధి అవుతుంది.

పిల్లలను వృత్తాకారంగా కూర్చోబెట్టండి. వారు ఒకరినొకరు ప్రశ్నించుకునేలా ప్రోత్సహించండి. ప్రశ్నలు ఈ దిగువ విధంగా ఉండవచ్చు.

'జీవితంలో ఆనందకరమైన రోజు ఏది? ఈ ఆనందం ఎలా కలిగింది?' పిల్లలందరినీ ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పనివ్వండి. కొందరు పిల్లలు పాత్ర పోషణ ద్వారా తమ అనుభవాలను చెప్పడానికి అనుమతించండి. తమ అనుభూతులను పంచుకోవడంలో విద్యార్థులు లీనమైనప్పుడు అంతకన్నా కఠినమైన ప్రశ్నలు అడగండి. ఈ ప్రశ్నలు ఇలా ఉండవచ్చు.

"మీకు ఏది భయాన్ని కలిగిస్తుంది? ఎందుకు మీరు భయపడతారు? కొందరు తగవులాడుతున్న సన్నివేశాన్ని చూసిన తరువాత మీరేమనుకుంటారు? మీరావిధంగా ఎందుకు భావిస్తారు? మీకెందుకు విచారం కలుగుతుంది. ఆ విచారానికి కారణం ఏమిటి?

10+
వయస్సులో అన్యాయాన్ని న్యాయంతో అధిగమించండి

ప్రపంచంలో జరుగుతున్న అన్యాయాలకు పలు కారణాలు ఉన్నాయని చెప్పి వాటిలో ఏవేని మూడింటిని పిల్లలకు వివరించండి. న్యాయం శాంతి స్థాపనకు ప్రాతిపదిక అని చెప్పండి. మరో రెండు లేదా మూడు అన్యాయాలకు సంబంధించిన ఉదాహరణలు చెప్పండి. విద్యార్థులను మరిన్ని ఉదాహరణలు ఇవ్వమనండి.

- అన్యాయానికి కారణం ఏమిటి?
- నీకు అన్యాయం జరిగితే ఎలా ప్రవరిస్తావు (భావిస్తావు)

పిల్లలు కొందరు తమ సమాధానాలు చెప్పడానికి ప్రోత్సహించండి. తరగతిలో మిగతా పిల్లలు వాటిని పంచుకుంటారు.

12+ వయస్సులో శాంతిని ప్రతిపాదించండి

పిల్లలంతా శాంతి ప్రవక్తలు అని చెప్పండి. వారు దేశానికి శాంతి చట్టాలను సిద్ధం చేస్తారని చెప్పండి. పిల్లలు సూచించిన ఏవైనా ఐదు నియమాలను నల్లబల్లపై రాయండి. ఈ పట్టికలో లేని ఇతర నియమాలను చెప్పమనండి. వీటిలో ఏ నియమాలను అంగీకరిస్తారు? ఏ నియమాలను అంగీకరించరో చెప్పమనండి. అంగీకరించకపోవడానికి కారణాలు చెప్పమనండి.

సామాజిక న్యాయం శాంతి విద్యలో ఒక ముఖ్యమైన అంశం. సమానత్వం, సమన్యాయం అనేవి లేనివారిని, పేదవారిని, బలహీనవర్గాల వారిని దోపిడీ నుంచి రక్షించి, అహింసాయుతమైన సామాజిక వ్యవస్థను ఏర్పరుస్తాయి. ఈ రెండూ శాంతి విద్యకు రెండు కళ్ళవంటివి. అదేవిధంగా మానవ హక్కుల భావన కూడా శాంతి విద్యలో భాగమే. వ్యక్తుల హక్కులకు భంగం కలిగినప్పుడు శాంతికి విఘాతం కలుగుతుంది. మానవ హక్కులకు విచక్షణా రాహిత్యం, సమానత్వం ప్రాతిపదికలు. ఇవి సమాజంలో శాంతి సంస్కృతిని పెంచిపోషిస్తాయి. ఈ అంశాలన్నీ పరస్పరాధారితాలే. పడిపోతున్న విలువలు, అతి వ్యాప్తి చెందుతున్న విలువల నుంచి సమాజాన్ని శాంతి విద్య కాపాడుతుంది.



- పాఠశాలల్లో పఠనాలయాలు, ప్రత్యేక శాంతి క్లబ్ ఏర్పాటు చేయండి. ఇవి శాంతివార్తలను, సంఘటనలను, సామాజిక న్యాయం, సమానత్వం ఉల్లంఘిస్తున్న సన్నివేశాలపై దృష్టి సారిస్తాయి.
- కొన్ని చిత్రాల పట్టికను ఏర్పాటు చేయండి. ఇందులో డాక్యుమెంటరీలు, ఫీచర్ ఫిల్ములు ఉండవచ్చు. ఇవి శాంతి, న్యాయం వంటి విలువలను వృద్ధి చేసేవిలా ఉండాలి. పాఠశాలలో నియతకాల వ్యవధుల్లో వీటిని పిల్లల ముందు ప్రదర్శించండి.
- ప్రసార మాధ్యమాలను శాంతి విద్య పరిరక్షకురాలిగా భావించండి. పలుకుబడి కలిగిన పత్రికా రచయితలను, సంపాదకులను ఆహ్వానించి పిల్లలతో మాట్లాడమనండి. శాంతికి సంబంధించిన పిల్లల అభిప్రాయాల ప్రచురణకు కనీసం నెలకొకసారి పత్రికల్లో అవకాశం కల్పించమని విజ్ఞప్తి చేయండి.
- భారతీయ సాంస్కృతిక, మత వైవిధ్యతలు ప్రతిబింబించే ఉత్సవాలు, పండుగలను పాఠశాలల్లో నిర్వహించండి పండుగలు చేసుకోండి.
- స్త్రీలను గౌరవించడం, వారి బాధ్యత తీసుకోవడం పట్ల పిల్లల్లో మంచి వైఖరిని పెంపొందించే కార్యక్రమాలను రూపొందించి నిర్వహించండి.

శాంతి విద్య పాఠశాల జీవితంలోకి విద్యా ప్రణాళికల్లోకి పాఠ్య సహకార్యక్రమాల్లోకి, తరగతి వాతావరణంలోకి, పాఠశాల యాజమాన్య వర్గంలోనికి చొచ్చుకుపోవాలి. ఉపాధ్యాయ-విద్యార్థి సంబంధాలు, బోధనాభ్యసన ప్రక్రియతోపాటు అన్ని పాఠశాల కార్యక్రమాల్లోనూ అంతర్భాగం కావాలి. ఇదే సమయంలో విద్యా ప్రణాళిక, పరీక్షా వ్యవస్థ విద్యార్థుల్లో పెరుగుతున్న నిరాశా నిస్పృహలు, అసహనం, అభద్రతభావాలు ఏమేరకు తొలగించడానికి తోడ్పడతాయో పరిశీలించాలి. వారి పరిసరాల్లో చెలరేగుతున్న హింసా వాతావరణాన్ని, వారిపై దాని ప్రభావాన్ని చెరిపేయడానికి మార్గాలను అన్వేషించాలి. అదేవిధంగా మాధ్యమాల ద్వారా హింసాభావనల వ్యాప్తి, అవి పిల్లలపై చూపుతున్న ప్రభావాన్ని నివారించడానికి కృషి చేయాలి. ఇదే సమయంలో పిల్లలు అర్థవంతమైన, నీతిదాయకమైన, శాంతియుత జీవనాన్ని గడపడానికి అవసరమైన పరిసరాలను సృజించాలి. విద్య విలువలకు మరింత ఊతమియ్యాలి. పిల్లల మాటలు, చేతలు శాంతియుతం కావాలి. హింసకు బదులుగా అహింసను, శాంతిని అలవరచుకోవాలి. పిల్లలు శాంతికాముకులుగానూ, శాంతిప్రియులుగానూ, శాంతిస్థాపకులు గానూ, శాంతిని అనుభవించేవారిగానూ మారిపోవాలి.

పైథాగరస్ థియరీ... మూడు చదరాల సీనరీ!

లెక్కల్లో కనిపించే సూత్రాలన్నీ మన రోజువారీ జీవితంలో ఎన్నో చిక్కుముళ్లను విడగొడతాయి. అలాంటి థియరీలను తయారుచేసి మనకందించిన శాస్త్రవేత్తలందరూ మహా మేధావులే. అలాంటి ఒక మేధావి పైథాగరస్ అందించినదే పైథాగరస్ సిద్ధాంతం. ఈ రోజు మనం మూడు చదరాలతో ఒక యాక్టివిటీ చేసి దీని నిరూపణ చేద్దాం.

ఒక గ్రాఫ్ పేపరుగానీ, గ్రిడ్ పేపర్‌నుగానీ తీసుకోండి. పొడవు, వెడల్పు సమానంగా ఉండేలా 3X3, 4X4, 5X5 కొలతలతో మూడు చదరాలు నిర్మించి వాటిని కట్ చేయండి. (బొమ్మ-1)

3X3 చదరంలో ఒక భుజాన్ని భూమిగా, చదరంలో ఒక భుజాన్ని ఎత్తుగా, చదరంలోని ఒక భుజాన్ని కర్ణముగా అమరిస్తే వాటి మధ్య ఒక త్రిభుజం ఏర్పడుతుంది. (బొమ్మ-2)

ఈ త్రిభుజానికి ఎబిసి అనే పేరు పెట్టండి.

ఎసి భుజం అంటే కర్ణముమీద ఏర్పడిన చతురస్ర వైశాల్యం కనుక్కుందాం.. 5X5 = 25 యూనిట్లు అవుతుంది. అలాగే బిసి అంటే భూమి కిందుగా, ఎబి అంటే ఎత్తు కిందగా ఏర్పడిన చతురస్రాల వైశాల్యాలను కూడా కనుక్కుందాం.. అవి 3X3=9, 4X4=16 అవుతుంది కదా!

ఈ ఫలితాలను పైథాగరస్ సిద్ధాంతానికి అనువర్తించి చూద్దాం...

సూత్రం: లంబకోణ త్రిభుజంలోని కర్ణము మీద చదరం యొక్క వర్గం(చతురస్ర వైశాల్యం) మిగిలిన భుజాల మీద చదరాల యొక్క వర్గాల మొత్తానికి (చతురస్రాల వైశాల్యాల మొత్తానికి) సమానమవుతుంది.

$(3^2+4^2)=(9+16=25$ అలాగే $5^2=25$ రెండూ సమానం అయ్యాయి కదా! ఇలానే 6 సెంమీ. భూమి, 8 సెంమీ ఎత్తు, 10 సెంమీ కర్ణములతో ... 9,12,15 సెం.మీల కొలతలతోనూ ఈ ప్రయోగం చేసి చూడండి. పైథాగరస్ సిద్ధాంతం నిరూపణ అవుతుంది. మనం తీసుకున్న మూడు భుజముల కొలతలు 3,4,5.... 6,8,10.... 9,12,15... వీటిని పైథాగరస్ త్రికాలు అంటారని మీకు తెలుసుకదా!

బొమ్మ 1



బొమ్మ 2



నిశ్చల్ స్మార్ట్ లెర్నింగ్ సొల్యూషన్స్ సౌజన్యంతో...

nischal's smart learning solutions pvt. ltd.
access to excel...

Visit our exclusive outlet at:
5th Floor, Varun Towers - I, Begumpet, Hyderabad, A.P., India - 500 016.
Tel : +91-40-3258 4602 / 3258 4635, Mobile: 7702 7707 11 / 12
e-mail : contact@nsls.in url : www.nsls.in
SMS <MATHS> to 56677, Toll Free No.: 1800-200-7002

అమూర్త భావనల అభ్యసనకు మూర్త భావనలతో పునాది...

దృశ్యమాన అభ్యాసకులు
పాఠ్యాంశ భావనలను వినడంతో పాటు చూడడం ద్వారానే నేర్చుకోగలరు.

మేడా ప్రసాద్
అనంతపురం
94911 32517
pragathiprasadmeda
@gmail.com

మనకున్న జ్ఞానేంద్రియాలను జ్ఞాన సముపార్జనకు ద్వారాలుగా పేర్కొంటారు.(Sense organs are Gate ways of knowledge) మన మెదడుకు చేరే ప్రతి విషయమూ ఈ జ్ఞానేంద్రియాల ద్వారానే స్వీకరించబడుతాయి. ప్రతి జ్ఞానేంద్రియం ద్వారా ఎంతో కొంత జ్ఞానాన్ని మనం సముపార్జించుకుంటాము. కావున పిల్లలకు జ్ఞాన సముపార్జనలో వారి జ్ఞానేంద్రియాలు కీలకపాత్ర వహిస్తాయన్న కోణంలో విద్యా మనోవైజ్ఞానిక శాస్త్రవేత్తలు పిల్లలను, వారి అభ్యసనా సామర్థ్యాలను ఆధారంగా చేసుకొని మూడు రకాలుగా వర్గీకరించారు. అవి...

[illegible]

[illegible]

[illegible]

సాధారణంగా ప్రాథమిక తరగతుల విద్యార్థులు గతిజమాన అభ్యాసకులుగా ఉండి క్రమంగా చదివే తరగతి పెరిగే కొద్దీ దృశ్యమాన అభ్యాసకులుగా మారి చివరకు శ్రవణమాన అభ్యాసకులుగా పరిణతి చెందుతారు. ఎందుకంటే పిల్లలు తల్లి ఒడి నుండి బడికి వచ్చే సమయానికి కుటుంబ సభ్యుల ద్వారా వినడం, చూడడం, ప్రత్యక్షంగా తాకడం ద్వారా కొన్ని పదాలను పలకడం కొన్ని వస్తువులను గుర్తించడం, కొన్ని భావనలను అర్థంచేసుకొనే శక్తి కలిగి ఉంటారు. బడికి వచ్చేటప్పటికి మరిన్ని కొత్త పదాలను పకలడం, కొత్త భావనలను అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆ పరిస్థితులలో కొత్త పదాలను, కొత్త విషయాలను, కొత్త భావనలను వినడం కన్నా చూడడం ద్వారా ఎక్కువగా అవగాహన చేసుకుంటారు, వినడం, చూడడం కన్నా తాకడం, చేయడం వంటివి చేసినపుడు ఇంకా ఎక్కువ అవగాహన చేసుకుంటారు, ఎందుకంటే విన్నపుడు కేవలం ఒక జ్ఞానేంద్రియం(చెవులు) ద్వారా మాత్రమే జ్ఞాన స్వీకరణ జరుగుతుంది, అలాగాకుండా విన్న విషయం యొక్క మూర్తరూపాన్ని చూస్తే రెండు జ్ఞానేంద్రియాల(చెవులు, కళ్ళు) ద్వారా జ్ఞాన స్వీకరణ జరిగి విషయధారణ మెరుగ్గా ఉంటుంది, మరి విన్న విషయం యొక్క మూర్త రూపాన్ని చూడడంతో పాటూ ఆ మూర్త రూపాన్ని తాకితే దానితో ఒక చిన్న కృత్యం చేసినట్లైతే మూడు జ్ఞానేంద్రియాల(చెవులు, కళ్ళు, చర్మము) ద్వారా జ్ఞాన స్వీకరణ జరిగి పిల్లల్లో విషయధారణ అత్యున్నతంగా ఉంటుంది. శిశువు మెదడు ఏమీ రాయబడని నల్లబల్ల వంటిది(తబులరస) అని మనో వైజ్ఞానిక శాస్త్రవేత్తలు పేర్కొన్న విషయం ఉపాధ్యాయులలోకానికి విదితమే. మరి అటువంటి శిశువు మస్తిష్కంలో బోధనాంశాలు శాశ్వతంగా నిక్షిప్తం కావాలంటే, విషయధారణ అత్యుత్తమంగా ఉండాలంటే ఉపాధ్యాయులు తమ తరగతి పిల్లల అన్ని జ్ఞానేంద్రియాలనూ ఉత్తేజపరిచి జ్ఞాన స్వీకరణ జరిగే విధంగా చేయాలి. అందుకు తగ్గట్టు బోధనా తీరును మలచుకోవాలి.

కావున ప్రాథమిక తరగతులకు బోధించే ఉపాధ్యాయులు ముఖ్యంగా 1, 2 తరగతులకు బోధించే ఉపాధ్యాయులు తమ విద్యార్థులలో అత్యధికులు గతిజమాన అభ్యాసకులుగా ఉంటారని, గతిజమాన అభ్యాసకులకు కేవలం బోధనాంశ భావనలను వినిపించడం ద్వారా లేదా చూపించడం ద్వారా నేర్పించడం సరికాదని వారికి బోధనాంశ భావనలను వినిపించడం, చూపించడంతో పాటు, స్వయంగా చేయడానికి అవకాశం కల్పించాలి. అలా చేయాలంటే వారికి అభినయ గేయాలు వినిపించడం, బొమ్మలు చూపించడంతో పాటు, స్వయంగా చేయడానికి అవసరమైన బోధనోపకరణాలను రూపొందించుకొని ఉపాధ్యాయులు ఉపయోగించడం, వారి విద్యార్థులతో వినియోగింపజేయడం పిల్లల సంపూర్ణ వికాసానికి ఎంతో అవసరం. అలాగాకుండా ప్రాథమిక తరగతులను బోధించే ఉపాధ్యాయులు నల్లబల్ల, సుద్దముక్క అదనంగా వీలైతే మరో చార్టుముక్కతో పాఠాలు బోధిస్తే మరి





మన గతిజమాన అభ్యాసకుల మాటేమిటి? పెద్ద తరగతుల పిల్లలైతే వారు శ్రవణమాన అభ్యాసకులుగా ఉంటారు కాబట్టి వారు బోధనాంశాలను వారు చూడకపోయినా, వాటి మూర్త రూపాలను వారు తాకకపోయినా ఊహించుకోగలరు, అవగాహన చేసుకోగలరు. మరొక ముఖ్య విషయమేమంటే పెద్ద పిల్లలు కూడా వారు ప్రాథమిక తరగతులలో ఉన్నపుడు కృత్యాధార బోధనకు నోచుకోనట్లైతే పై తరగతులలో అమూర్త భావనలను అర్థం చేసుకోలేక అభ్యసన ప్రక్రియలో సతమతమౌతూ బట్టీ పద్ధతే దిక్కుగా తరగతులను దాటుకుంటూ చదువు సా...గిస్తున్నారు.

ఈ పరిణామాలన్నింటిని నిశితంగా గమనిస్తున్న నేను, నేను బోధించే 1, 2 తరగతుల విద్యార్థులు భవిష్యత్తులో అమూర్త భావనల అభ్యసనలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు "అమూర్త భావనల అభ్యసనకు మూర్తభావనలతో పునాది" అనే నినాదంతో ప్రతి బోధాంశాన్నీ కృత్యాధార పద్ధతిలోనే బోధిస్తున్నాను, నా విద్యార్థులతో అభ్యసింపజేస్తున్నాను అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా అడుగులేస్తున్నాను. ఆ అనుభవాలను ప్రయోగ ఫలితాలనే మీకు "నాబడి – నా ప్రయోగం" అనే శీర్షికన "అమూర్త భావనల అభ్యసనకు మూర్తభావనలతో పునాది" అనే ఉపశీర్షికతో వివరించే ప్రయత్నం చేస్తున్నాను.

ఈ సంచికలో కృత్యాధార పద్ధతిలో రెండో తరగతి విద్యార్థులకు ఏవిధంగా ఒత్తులు పరిచయం చేసి వాటిపైన నా తరగతి విద్యార్థులు ఎలా పట్టు సాధించేలా చేశానో నా చిరు ప్రయోగాలను మీ ముందుంచుతున్నాను.

కృత్యాధార పద్ధతిలో ఒత్తులు నేర్పించిన పద్ధతిలో సోపానాలు



6. ఒత్తులను ఎలా రాయాలో నేర్పడం.
7. ఒత్తుల పదాలను చెక్ రూల్డ్ నోటు పుస్తకంలో రాయించడం.
8. ఉక్తలేఖనం నిర్వహించడం.



ఒత్తుల మెరుపు అట్టలు సిద్ధంచేసుకొని, పరిచయం చేయాల్సిన ఒత్తును నల్లబల్లపై పెద్దగా రాసి, దాని మెరుపు అట్టను మెరుపు అట్టల సమూహం నుండి తీసుకొని వచ్చి చూపించి మెరుపు అట్టల ప్రదర్శన స్టాండులో గాంచడం జరిగింది. ఈ కృత్యంతో పిల్లలు ఒత్తును చూడడం, దాని ఉచ్ఛారణను వినడం జరిగింది. తరువాత ఆ ఒత్తు కోసం నేను రూపొందించుకున్న లేదా పుస్తకంలో ఉన్న అభినయ గేయాన్ని పాడి వినిపించడం జరిగింది.

అభినయగేయాలు చిన్న పిల్లల అభ్యసనకు అయువుపట్టు లాంటివి. పిల్లలకు పరిచయం చేసిన భావనలు వారి మస్తిష్కంలో నిక్షిప్తమయ్యేటట్లు చేయాలంటే ఆ భావనలు వారి నాలుకపై నానుతూ ఉండేలా చేయాలి. అలా భావనలు పిల్లల నాలుకలపై నానుతూ ఉండాలంటే ఆభావనలను అభినయగేయ రూపంలోకి మార్చి వారికి నేర్పించాలి. అందుకే నేను ఒక్కొక్క ఒత్తుకూ ఒక్కొక్క అభినయగేయం నేర్పించాను. ఈ ఒత్తుల అభినయగేయాలు కొన్ని పాఠ్యపుస్తకంలోనివి (పాత 2వ తరగతి తెలుగువాచకం). కొన్నింటిని నేనే స్వంతంగా రూపొందించుకున్నాను. ఇలా అభినయగేయాల ద్వారా మెరుపు అట్టల ద్వారా ఒత్తులను పరిచయం చేయడంతో తరగతిలోని పిల్లలందరూ ఒత్తులను గుర్తుపట్టడం, చదవడం నేర్చుకున్నారు.



నేను రూపొందించి/ సేకరించి నేర్పించిన ఒత్తుల అభినయగేయాలు

గమనిక : 'లి' గుర్తున్న అభినయగేయాలు నేను సొంతంగా రూపొందించుకున్న అభినయగేయాలు.

'క' ఒత్తు అభినయగేయం

టక్కరి నక్క ఎక్కడ?
అదిగో అదిగో అక్కడ
పొదల చాటున దాక్కుంది
నక్కి నక్కి చూస్తుంది

లి 'జ' ఒత్తు అభినయగేయం

పాపకు గజ్జెలు కావాలి
ఎండకు మజ్జిగ తాగాలి
సూదికి బెజ్జం ఉండాలి
గణపతి స్వామికి బొజ్జుండాలి
మాకూ బజ్జీలు కావాలి

లి 'గ' ఒత్తు అభినయగేయం

పాల బుగ్గల పాపాయి
పూల మొగ్గలు తుంచింది
ముగ్గుపిండి తీసింది
ముగ్గులు బాగా వేసింది
ఇన్ని బొగ్గులు తెచ్చింది
అగ్గిలోన వేసింది
అగ్గి పెట్టె తెచ్చింది
అగ్గిపుల్లను బగ్గుమంటూ గీసింది

లి 'చ' ఒత్తు అభినయగేయం

మచ్చల ఆవు వచ్చింది
పచ్చిక బాగా మేసింది
లచ్చిందేవి వచ్చింది
అచ్చుల పాట పాడింది
బొచ్చు కుక్క వచ్చింది
కుచ్చుల తోక ఊపింది
పచ్చని చిలుక వచ్చింది
నిచ్చెన పైకి ఎగిరింది
లచ్చా నాయక్ వచ్చాడు
గచ్చు మీద పడ్డాడు
హచ్చీ హచ్చని తుమ్మాడు

ి 'త' ఒత్తు అభినయగేయం :

అత్త ఉత్తరం చదివింది
పూల గుత్తులు కోసింది
అత్తరు సీసా తీసింది
కొత్త చీరకు పూసింది
కొత్త బస్సు ఎక్కింది
కొత్త పల్లికి పోయింది
పుత్తడి బొమ్మను తెచ్చింది

ి 'య' ఒత్తు అభినయగేయం :

తాతయ్య వచ్చాడు
కొయ్యబొమ్మ తెచ్చాడు,
ఉయ్యాల్లోని పాపాయికి ఇచ్చాడు
అత్తయ్య వచ్చింది
నెయ్యి దోసెలు పోసింది
మామయ్య వచ్చాడు
నెయ్యి దోసెలు తిన్నాడు

'ట' ఒత్తు అభినయగేయం :

గట్టుమీద చెట్టు
చెట్టుమీద పిట్ట
చెట్టుకింద పుట్ట
పుట్టలోన పాము

ి 'ద' ఒత్తు అభినయగేయం :

చెవులకు దుద్దులు కావాలి
కళ్ళకు అద్దాలు కావాలి
అత్తకు సుద్దులు చెప్పాలి
లెక్కకు పద్దులు రాయాలి
అల్లరికి హద్దులు ఉండాలి
హద్దులు దాటితె గుద్దులు గుద్దాలి

'న' ఒత్తు అభినయగేయం :

వెన్న తిన్న చిన్నవాడు
వెన్నెలలో ఆటలాడ
కన్న తల్లి చేరబిలిచి
చిన్న కథను చెప్పింది
జున్ను పాలు తాపింది

'వ' ఒత్తు అభినయగేయం :

అవ్వ మాట వినరా
పాల బువ్వ తినరా
పువ్వులాగ నవ్వరా
నవ్వుతూ ఆడరా

ి 'ల' ఒత్తు అభినయగేయం :

మల్లె పూవు తెల్లన
మా పిల్లి నల్లన
పల్లెలన్ని పచ్చన
తల్లి మనసు చల్లన

ి 'ర' ఒత్తు అభినయగేయం :

మర్రి చెట్టు నీడలోకి
కర్రి ఆవు వచ్చింది
మర్రి చెట్టు తొర్రలోని
గడ్డి కాస్త మేసింది
బుర్ర మీసం ఉన్న తాత
బర్ర పట్టి వచ్చాడు
కర్రి ఆవు వీపు మీద
బర్రతోనా కొట్టాడు

'ళ' ఒత్తు అభినయగేయం :

తలుపుకు గొళ్ళెం పెట్టాలి
గుళ్ళో పెళ్ళికి వెళ్ళాలి
పెళ్ళి భోజనం తినాలి
మంచి నీళ్ళు తాగాలి

ి 'ప' ఒత్తు అభినయగేయం :

నేలపై గెంతేది కప్ప
నీళ్ళపై తేలేది తెప్ప
పశువులు మేసేది చొప్ప
తాబేలుపైనుండేది డిప్ప
కోతికి కావాలి కొబ్బరి చిప్ప

ి 'స' ఒత్తు అభినయగేయం :

బస్సు బస్సు ఎర్ర బస్సు
సరస్సు సరస్సు చిలుకా సరస్సు
ధనస్సు ధనస్సు ఇంద్ర ధనస్సు
లెస్సు లెస్సు తెలుగు లెస్స
తుస్సు తుస్సు టైర్లోగాలి తుస్సు

ి 'బ' ఒత్తు అభినయగేయం :

గొబ్బి పాటలు పాడాలి
రబ్బరు బంతితో ఆడాలి
మబ్బుల వాన కురవాలి
సబ్బుతొ స్నానం చెయ్యాలి
దెబ్బకు దెబ్బ తీయాలి
బొబ్బిలి పులిలా ఉండాలి

ి 'మ' ఒత్తు అభినయగేయం :

అమ్మ రమ్మని పిలిచింది
కమ్మని కథలు చెప్పింది
బొమ్మలు ఎన్నో ఇచ్చింది
ఆడుకొమ్మని చెప్పింది
మళ్ళీ రమ్మని పిలిచింది
కమ్మని పాలు తాపింది
చదువుకొమ్మని చెప్పింది

ి 'డ' ఒత్తు అభినయగేయం :

దొడ్డిలోన గొడ్డు
గొడ్డు ముందు గడ్డి
గడ్డి పైన బిడ్డ
బిడ్డ చేతిలో లడ్డు

2. ఒత్తుల ఔట్‌లైన్‌లకు రంగులు దిద్దించడం

పాత కరపత్రాలు, ఒకవైపు ఖాళీగా ఉన్న వృథా జిరాక్సు పేపర్లు, పాత డైరీ పేపర్లు... మొదలగు వాటిని సేకరించి వాటిపైన ఒత్తుల యొక్క ఔటులైనును బోల్డ్ చిసిల్ మార్కర్‌తో రాసి వాటిని పిల్లలకు ఇచ్చి, ఒత్తుల ఔటులైన్ లోపల క్రేయాన్స్‌తో రంగు నింపమని చెప్పాను. పిల్లలకు రంగులు నింపడమంటే ఎంత ఇష్టమో చెప్పాల్సిన అవసరంలేదు. కావున ఈ కృత్యాన్ని పిల్లలు చాలా ఇష్టంగా చేస్తారు. వారు రంగులు నింపేటపుడు రంగులు లైను దాటి బయటికిపోకుండా వేయాలని, ఔటులైను లోపల ఎక్కడా ఖాళీ లేకుండా రంగు నింపాలని సూచనలు ఇస్తూ వారు ఏ ఒత్తుకు రంగు వేస్తున్నారో వారితోనే చెప్పించడం, వారి మిత్రులు ఏ ఒత్తుకు రంగు వేస్తున్నారో చెప్పించడం వంటివి చేశాను. ఇలా పిల్లలకు వారికి ఇష్టమైన పనిచేయిస్తూ ఒత్తుల పరిచయంలో మూడో సోపానాన్ని పూర్తి చేశాను.

3. ఒత్తుల పైన చింత పిచ్చులను ఉంచే కృత్యం చేయించడం

ఇది పిల్లలకు చాలా ఇష్టమైన కృత్యం, భిన్నమైన కృత్యం. తరగతి గదిలో ఒక్కొక్క విద్యార్థి ముందు ఒక్కొక్క ఒత్తును గచ్చుమీద పెద్దగా సుద్దముక్కతో రాసి వారిచేతికి ముందుగా సేకరించి ఉంచుకున్న చింతపిచ్చులు ఇచ్చి, ఒత్తుల మీద ఉంచమని చెప్పాను. ఇంకేం పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఏకాగ్రతతో చింతపిచ్చులు ఉంచారు. ఎవరు ఏ ఒత్తుకు చింత పిచ్చులు ఉంచారో చెప్పాలి. తరువాత తమ మిత్రులు ఏయే ఒత్తులకు చింత పిచ్చులు ఉంచారో చెప్పాలి. చివరగా గచ్చుమీద ఒత్తును రాయకుండానే చింత పిచ్చలతో ఒత్తును అమర్చడం అలవాటుచేయించాను. దీనితో వారికి ఒత్తు స్వరూపం పూర్తిగా అర్థమౌతుంది.

4. అగ్గిపెట్టెలతో రూపొందించిన బోధనోపకరణంతో ఒత్తుల కృత్యం చేయించడం

కుక్క పిల్లా, అగ్గి పుల్లా, సబ్బు బిళ్ళా...
హీనంగా చూడకు దేన్నీ. కవితామయమేనోయ్ అన్నీ...
అని అన్నారు శ్రీశ్రీ.

ఇసు పుల్లా, అగ్గి పెట్టె, సబ్బు పెట్టె...
హీనంగా చూడకు దేన్నీ. బోధనోపకరణాలేనోయ్ అన్నీ... అని అంటాను నేను.

అనడమే కాదు, వాటిని బోధనోపకరణాలుగా రూపొందించుకుని ఉపయోగించాను. నా తరగతి పిల్లలతో ఉపయోగింపజేశానుకూడా. ఈ సందర్భంలో ఖాళీ అగ్గిపెట్టెలను ఒత్తులు నేర్పడానికి ఎలా ఉపయోగించానో వివరిస్తాను.

పిల్లల ద్వారా సేకరించిన ఖాళీ అగ్గిపెట్టెలను తీసుకొని, అగ్గిపెట్టె పరిమాణంలో కత్తిరించి ఉంచుకున్న ఫ్లోరోసెంట్ రంగు పేపర్ల మీద ఒక్కొక్క హల్లు అక్షరాన్ని (ఉదా : క – గ – చ – జ – ట – డ – త – ద) బోల్డ్ చిసిల్ మార్కర్‌తో గుండ్రంగా రాసుకొని, ఒక్కొక్క అగ్గిపెట్టె పైన అతికించాను. అవి పాడవకుండా ఉండేందుకు దానిపైన సెలోఫిన్ టేపు అతికించాను. అగ్గిపుల్లలు ఉండే ఖాళీ కార్టన్ లోపల అగ్గిపెట్టెపైన ఏ హల్లు అక్షరం ఉంటే ఆ హల్లు అక్షరం యొక్క ఒత్తును కార్టన్ పరిమాణంలో కత్తిరించి ఉంచుకున్న ఫ్లోరోసెంట్ రంగు పేపర్ల మీద గుండ్రంగా బోల్డ్ చిసిల్ మార్కర్‌తో రాసి అగ్గిపెట్టె కార్టన్ లోపల అతికించాను. దీంతో ఒత్తుల బోధనోపకరణం సిద్ధమైంది. మొదట ఈ అగ్గిపెట్టెల ఒత్తుల బోధనోపకరణాన్ని ఎలా ఉపయోగించాలో చూపించాను. అది



ఎలాగంటే... హల్లుల అక్షరాలున్న అగ్గిపెట్టల నుండి వాటి ఒత్తులు ఉన్న కార్టన్‌లను వేరుచేశాను. ప్రదర్శన స్టాండుకు ఒకవైపున హల్లుల

అక్షరాలున్న అగ్గిపెట్టలను అక్షరాలు కనపడకుండా ఉండేటట్లు బోర్లించి ఉంచాను. మరోవైపు ఒత్తులు రాసి ఉంచిన ఖాళీ అగ్గిపుల్లల కార్టన్‌లను కనపడేటట్లు ఉంచాను. ఇపుడు బోర్లించి ఉంచిన అగ్గిపెట్టెల్లో ఏదో ఒక దానిని తీసుకొని దానిపైన ఉన్న హల్లు అక్షరాన్ని చదివి మరోవైపు గాన్న ఒత్తుల కార్టన్ల సమూహంలోనుంచి

హల్లు అక్షరం ఒత్తును వెతికి, గుర్తించి తీసుకొని చదివి, దాన్ని హల్లు అక్షరం ఉన్న అగ్గిపెట్టెలోకి కొద్దిగా చొప్పించి ప్రదర్శనా స్టాండు పై ఉంచాలి. అంటే...

'గ' అక్షరం ఉన్న అగ్గి పెట్టె తీసుకుంటే 'గ' అని చదివి 'గ' ఒత్తు ఉన్న కార్టన్ వెదికి గుర్తించి తీసుకొని 'గ' ఒత్తు అని చదివి 'గ' అక్షరం ఉన్న అగ్గిపెట్టెలోకి కొద్దిగా చొప్పించి ప్రదర్శనా స్టాండుపై ఉంచాలన్నమాట. తరువాత మరో అగ్గిపెట్టె తీసుకొని దాని పైన ఉన్న హల్లు అక్షరాన్ని చదివి మరోవైపు గాన్న ఒత్తుల కార్టన్ల సమూహంలోనుంచి హల్లు అక్షరం ఒత్తును వెతికి, గుర్తించి తీసుకొని చదివి, దాన్ని హల్లు అక్షరం ఉన్న అగ్గిపెట్టెలోకి కొద్దిగా చొప్పించి ప్రదర్శనా స్టాండుపై ఉంచాలి. ఇలా అన్ని హల్లుల అక్షరాల అగ్గిపెట్టెలలోకి వాటి ఒత్తులున్న కార్టన్లను సరిగ్గా జతచేస్తూ ప్రదర్శన స్టాండుపై ఉంచడంతో కృత్యం పూర్తవుతుంది. ఈ కృత్యాన్ని చూడగానే పిల్లలు మేంచేస్తాం.. మేంచేస్తాం.... అంటూ సిద్ధమయ్యారు. తొలుత బాగా వచ్చిన పిల్లలతో చేయించి మిగిలిన వారిని పరిశీలించమని చెప్పి, ఒకరి తరువాత ఒకరితో అందరితో కృత్యం చేయించాను. ఒత్తులను(పేర్లను) వినడమే కాకుండా వాటిని చూడడం, వాటిని చేతిలోకి తీసుకొని ప్రత్యక్షంగా కృత్యం చేయడం వంటివి చేసిన తరువాత పిల్లలకు ఒత్తులు వద్దన్నా వచ్చేశాయి. మరి మీ పిల్లలకు ఒత్తులు నేర్పించాలంటే ఈ కృత్యాన్ని ప్రయత్నించి చూడండి.. ఫలితం పొందండి.

జట్టు కృత్యాన్ని పిల్లలను రెండు జట్లుగా చేసి ప్రతి జట్టు నుండీ ఒకరి తరువాత ఒకరు వచ్చి హల్లుల పేర్లున్న అగ్గిపెట్టల సమూహం నుండి ఒక అగ్గిపెట్టె తీసుకొని దాని హల్లును వెతికి గుర్తించి.. ఆ హల్లు అక్షరానికి ఒత్తును జతచేసి.. ఆ ఒత్తు యొక్క అభినయగేయం పాడాలి. ఇలా ఏ జట్టు వారు ఎక్కువగా చేస్తే ఆ జట్టు గెలిచినట్లు.



పిల్లలకు పరిచయం చేసిన ఒత్తులు ఎలా రాయాలో వారి వ్యావహారిక భాషలోనే నేర్పాను నేను. అది ఎలా అంటే...

- జ మరియు ణ అక్షరాల ఒత్తులు ఆ అక్షరాలను యథాతథంగా కాస్త చిన్నవిగా రాయాలని చెప్పాను.
- గ, ట, డ, ద, హ అక్షరాల ఒత్తులను.. ఆ అక్షరాలను తలకట్టు లేకుండా రాయాలని, ('ట'కు మాత్రం పొల్లు లేకుండా రాయాలి).
- చ, ప, బ, ళ, శ, ష, స అక్షరాల ఒత్తులను.. ఆ అక్షరాలను తలకట్టు లేకుండా రాసి, వాటి కుడివైపు చివరి అంచులను ఎగలీకాలని చెప్పాను.
- 'క'ను తలకట్టు లేకుండా తిరగేసిరాసి దాని కుడిపక్కనున్న చివరి అంచుకు చిన్న గీత గీస్తే 'క ఒత్తౌతుందని' నేర్పాను.
- దీర్ఘాన్ని తలకిందులుగా రాస్తే 'త ఒత్తౌతుందని' చెప్పాను, రెండులాగా రాస్తే 'న ఒత్తౌతుంది'. దీర్ఘం రాసి దానిపైన పాము పడగ వేస్తే 'మ ఒత్తౌతుంది'.
- తలకట్టు లేకుండా 'క'ను రాసి దాని ఎడమవైపు అంచుకు చిన్నగీత గీస్తే 'య ఒత్తౌతుంది'. కొమ్ములాగా రాస్తే 'ర ఒత్తౌతుంది'.
- రెండు గ ఒత్తులను చిన్నవిగా రాసి ఒకదానికొకటి తగిలిస్తే 'ల ఒత్తౌతుంది'. తలకట్టు లేకుండా 'వ' రాసి కుడివైపు అంచును ఎగలీకి దిగలీకితే 'వ ఒత్తౌతుంది' అని చెప్పడం జరిగింది.

...ఇలా అన్ని ఒత్తులనూ ఎలా రాయాలో చెప్పడంవల్ల పిల్లలకి ఒత్తులు రాయడానికి అవసరమైన మైండ్ మ్యాప్ సిద్ధంగా ఉండి తప్పులకు, అయోమయానికి తావులేకుండా సరిగ్గా రాస్తారు.

పిల్లల దగ్గరున్న చెక్ రూల్డ్ పుస్తకాలలో ఒత్తుల పదాలను నేను మాదిరి లైన్‌ను రాయించి వాటిని రాయమనిచెప్పి, పిల్లలచేత రాయించడం జరిగింది. తరువాతి దశలో నేను రాయించకుండా పిల్లలనే ఒత్తుల చార్టులోని పదాలను చూసిరాయమని చెప్పి రాయించడం జరిగింది. పిల్లలు రాసేటపుడు పదాలను గుండ్రంగా రాయాలని, బాగా రాసిన వారికి మిఠాయిలు ఇవ్వడం జరుగుతుందని పదే పదే చెప్పి, వారిని ప్రోత్సహిస్తూ రాయించడం జరిగింది.

చివరగా పిల్లల అభ్యసనను నిర్మాణాత్మక మదింపులో భాగంగా వారికి ఉక్తలేఖనం నిర్వహించడం జరిగింది. దీని ద్వారా వివిధ కారణాల వల్ల అభ్యసనలో వెనుకపడ్డ పిల్లలను గుర్తించి, వారికి సవరణాత్మక బోధన చేయవచ్చు. కాని పై పద్ధతుల ద్వారా బోధించడం వల్ల 80 శాతం పిల్లలు ఒత్తులను చక్కగా నేర్చుకోవడం జరిగింది.

గమనిక : కృత్యాల గురించి పూర్తి అవగాహనకు నా బ్లాగులోని వీడియోలనూ, ఫొటోలనూ చూడవచ్చు.

అంతర్జాలంలో (ఇంటర్‌నెట్) myschooltrends. blogspot.com అని టైపు చేసినట్లయితే 'నాబడి – నూతన ఒరవడి' వస్తుంది. అందులో పై కృత్యాలకు సంబంధించిన ఫొటోలూ, వీడియోలూ చూడవచ్చు.



ఒక ఐవరీ చార్టును లేదా జె.కె. షీట్ చార్టును మూడు సమాన భాగాలుగా కత్తిరించుకొని ఒక్కొక్క చార్టు భాగం మీద ఒక్కొక్క ఒత్తు పదాలను(ఒకవైపు రెండక్షరాల పదాలు, మరోవైపు మూడక్షరాల పదాలు) బోల్డ్ చిసిల్ మార్కర్‌తో రాసి వాటి మన్నిక కోసం వాటిని బుక్ కవర్ ప్లాస్టిక్ పేపరుతో లామినేషన్ చేసి చుట్టూ ఎరుపు రంగు టేపు వేసి వాటిని పిల్లలకు కనపడేటట్లు తరగతి గది గోడకు వేలాడదీశాను. ఒక్కొక్క ఒత్తు పదాలున్న చార్టును పిల్లలు వెంటనే గుర్తు పట్టడానికి ఏ బొమ్మ పేరులో అయితే ఆ ఒత్తు వస్తుందో ఆ బొమ్మను అతికించాను.

ఉదాహరణకు... 'క ఒత్తు' పదాలున్న చార్టుకు కుక్క బొమ్మను, 'గ ఒత్తు' పదాలున్న చార్టుకు ముగ్గు బొమ్మను, 'చ ఒత్తు' పదాలున్న చార్టుకు నిచ్చెన బొమ్మను, 'ట ఒత్తు' పదాలున్న చార్టుకు చెట్టు బొమ్మను, 'య ఒత్తు' పదాలున్న చార్టుకు రొయ్య బొమ్మను అతికించాను. ఇలా ఒత్తుల పదాల చార్టులకు సరిపోయే బొమ్మలను అతికించడం వల్ల, పిల్లలను 'క ఒత్తు' పదాలు ఎక్కడున్నాయి అని ప్రశ్నించినపుడు కుక్క బొమ్మ దగ్గరున్నాయని జవాబుచెప్పి 'క ఒత్తు' పదాలను చదువుతారు. ఇలా నేను అడిగిన ఒత్తు పదాలు ఏ బొమ్మ చార్టులో ఉన్నాయో చెప్పి ఆ ఒత్తు పదాలను చదవడం నేర్పించాను.



అక్టోబర్ రేడియో పాఠాలు



తేదీ - ప్రస్తుత ప్రసార పాఠ్యాంశం పేరు	సంబంధిత నూతన పాఠ్యపుస్తక పాఠ్యాంశం పేరు	విషయం/తరగతి
01 మంగళ లెసన్ 14 (1నుంచి 20 వరకు అంకెల లెక్కింపు)	ఇంగ్లిష్	1,2
02 ప్రసారం లేదు		
03 ఐడెంటిఫైయింగ్ మోర్‌దాన్ వన్ దిస్ అండ్ దోస్	గ్రామర్	5
04 నుంచి 17 వరకు ప్రసారం లేదు		
17 కరెక్టింగ్ స్టేట్‌మెంట్ యూజింగ్ నెంబర్స్	గ్రామర్	3,4,5
18 పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించడం	టి.టి.పి	
19. ప్రసారం లేదు		
20. ప్రసారం లేదు		
21. గ్రామపంచాయతీ		
22. లెసన్ - 14 ఐడెంటిఫికేషన్ ఆఫ్ బర్డ్స్ అండ్ యానిమల్స్	ఇంగ్లిష్	1,2
23. కొలతలు - వైశాల్యాలు	ఆవరణలు - ప్రహరీలు 2	గణితం 5వ తరగతి
24. సుభాషితాలు	తెలుగు	4,5
25. టీచింగ్ రైమ్స్		
26. ప్రసారం లేదు		
27. ప్రసారం లేదు		
28. కొలతలు - పొడవులు		
29. లెసన్ 16 కౌంటింగ్ నెంబర్స్ 1 టూ 20		ఇంగ్లిష్ 1,2
30. ఉగాది. మన పండుగ	తెలుగు	3వ తరగతి
31. గురు ఆన్ యొక్క ఉపయోగించి వేర్ ఉపయోగించి లొకేషన్ ఎక్కడ అని అడగడం	గ్రామర్	3,4

టెన్త్ ఫిజికల్ సైన్సు పాఠ్యపుస్తక ఎడిటర్‌గా సి.వి. సర్వేశ్వర శర్మ



సుప్రసిద్ధ సైన్సు రచయిత, ప్రముఖ విద్యావేత్త, పలు జాతీయ, రాష్ట్ర ప్రభుత్వ అవార్డుల గ్రహీత, కోనసీమ సైన్సు పరిషత్ అధ్యక్షుడు సి.వి. సర్వేశ్వర శర్మను రాష్ట్ర ప్రభుత్వ టెన్త్ ఫిజికల్ సైన్సు పాఠ్యపుస్తక ఎడిటర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులను యస్.సి.ఇ.ఆర్.టి డైరెక్టర్ ఎమ్.గోపాలరెడ్డి సర్వేశ్వర శర్మకు అందజేశారు.

తూర్పుగోదావరి జిల్లా అమలాపురానికి చెందిన సర్వేశ్వర శర్మ గతంలో అనేక ప్రభుత్వ పాఠ్యపుస్తకాలకు ఎడిటర్‌గా, రచయితగా ఉన్నారు. సైన్సును జనరంజకంగా మలచిచెప్పడంలో ఒక నూతన ఒరవడిని సృష్టించిన సర్వేశ్వర శర్మ ఇప్పటికి 101 పాపులర్ సైన్సు పుస్తకాలు రాశారు.

KiDs Zone

బీదవాడు - గొప్పవాడు

ఒకరోజు సభలో అక్బర్ చక్రవర్తి బీర్బల్‌ను ఈ విధంగా ప్రశ్నించాడు. 'ఒక వ్యక్తి ఒకే సమయంలో బీదవాడు, గొప్పవాడుగా గుర్తింపు పొందడం సాధ్యమవుతుందా?"

"సాధ్యమవుతుంది ప్రభూ" అని చెప్పాడు బీర్బల్. అలాగా! "అయితే అలాంటి వ్యక్తిని నాకు చూపించగలవా?" అడిగాడు అక్బర్. "తప్పకుండా చూపిస్తాను ప్రభూ" అని బీర్బల్ సభ నుండి బయటికి వెళ్లిపోయాడు. కొద్దిసేపటి తరువాత ఒకవ్యక్తిని వెంటబెట్టుకొని సభకు తిరిగి వచ్చాడు. "ఇతడు కడు బీదవాడు ప్రభూ! బిచ్చమెత్తుకొని జీవిస్తాడు" అని బీర్బల్ ఆ వ్యక్తిని అక్బర్ ముందు నిలబెడుతూ చెప్పాడు.

"ఆ విషయం చూస్తేనే అర్థమవుతోంది, మరి ఇతడు గొప్పవాడు ఎలా అవుతాడు?" ఆసక్తిగా అడిగాడు అక్బరు. "ఒక చక్రవర్తితోపాటు ఇతడు కూడా ప్రజల ముందు సత్కారాన్ని పొందగలిగితే, ఇతను తన బిచ్చగాళ్ల మధ్య గొప్పవానిగా గుర్తింపు పొందుతాడు" అన్నాడు బీర్బల్.

బీర్బల్ చాతుర్యానికి అక్బర్ చక్రవర్తి ముగ్ధుడయ్యాడు.

సృష్టికి ప్రతిసృష్టి టుస్సాడ్స్ మ్యూజియం

టుస్సాడ్స్ మ్యూజియంకు చారిత్రక విశిష్టత ఉంది. 200 సంవత్సరాల క్రితం ఏర్పాటైన మ్యూజియంలో ఎన్నో వింతలూ విశేషాలు దాగి ఉన్నాయి. అప్పట్లో ఇంగ్లాండ్‌లో మేడమ్ టుస్సాడ్స్ ప్రముఖుల మైనపు బొమ్మలను తయారుచేస్తుండేవారు. ఆమె తన మైనపు బొమ్మలను అన్ని ప్రాంతాలకూ తిరిగి ప్రదర్శించేవారు. 30 సంవత్సరాలపాటు ఊరురా తిరిగి విసిగిపోయిన మేడమ్ టుస్సాడ్స్ తమ కళాఖండాలకు స్థిరంగా ఒక మ్యూజియం ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అద్భుతమైన మేడమ్ టుస్సాడ్స్ మైనపు బొమ్మల మ్యూజియం ఏర్పాటైంది. తన 74 సంవత్సరాల వయస్సులో మేడమ్ టుస్సాడ్స్ 1835వ సంవత్సరంలో ఈ మ్యూజియం ప్రారంభించారు. మ్యూజియం ఏర్పాటు చేసిన తరువాత ఆమె మైనపు బొమ్మలను రూపొందించడంలో పలువురికి శిక్షణ ఇచ్చారు. ఇక మరికొద్ది సంవత్సరాల్లో తాను మరణిస్తాననగా స్వయంగా తన మైనపుబొమ్మను ఆమె రూపొందించుకోవడం విశేషం. అనేకమంది ప్రపంచ ప్రముఖులతోపాటు భారతీయ ప్రముఖుల, అదేవిధంగా బాలీవుడ్ సూపర్‌స్టార్ల మైనపు ప్రతిమలు కూడా ఇక్కడ ఉండడం విశేషం.



Kids Zone

యమధర్మరాజుకు ఆలయాలు

ప్రాణాలు తీసే యముడికి కూడా ఆలయాలున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌కు సుమారు 30 కిలోమీటర్ల దూరంలో 'పాటన్' అనే చోట సూర్యదేవాలయ ఆవరణలో 'కుందర సరస్సు' ఒడ్డున యముడి ఆలయం ఉంది. ఇక మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి దగ్గరల్లో ఉన్న కాయిదా గ్రామంలోనూ మరో దేవాలయం ఉంది. తమిళనాడులోని మైలాడదురైలోనూ, అదేవిధంగా మన రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా ధర్మపురిలోని ఉగ్ర నరసింహమూర్తి ఆలయంలోనూ యమధర్మరాజు పూజలందుకుంటున్నాడు.

మీకు తెలుసా?

రెండో ప్రపంచయుద్ధంలో మరణించిన వారు మొత్తం 55లక్షల మంది. వీరిలో సగమంది రష్యన్లేనట.

ప్రపంచంలో ప్రతిసంవత్సరం అనేకవేల భూకంపాలు వస్తాయి, అయితే వాటిలో పెద్దవి, ప్రమాదభరితమైనవి ఒక పాతికవరకే ఉంటాయి.

ప్రతి మిలియన్ టన్నుల సముద్రపు జలాల్లో నాలుగు గ్రాముల బంగారం ఉంటుందట!

అన్ని ఖండాల యొక్క ఇంగ్లీష్ పేర్లు ఏ అక్షరంతో అయితే ప్రారంభం అవుతాయో అదే అక్షరంతో ముగుస్తాయి.

ఇంగ్లీష్ అక్షరం ఐపై ఉండే చుక్కను టైటిల్ అని అంటారు.

చార్లీచాప్లిన్‌లా ఉండే వ్యక్తుల కోసం నిర్వహిస్తున్న పోటీలో పాల్గొన్న చార్లీచాప్లిన్‌కు నిర్వాహకులు మూడో బహుమతి ఇచ్చారట.

ప్రపంచంలో పాడైపోని ఆహారపదార్థం తేనె ఒక్కటేనట.



శ్రీకాకుళం జిల్లా విశేషాలు

శ్రీకాకుళాన్ని ఆంగ్లేయుల కాలంలో ఆంగ్లేయులు 'చికాకోల్' అని పిలిచేవారు. ఒకప్పుడు ఇది బౌద్ధమతానికి ముఖ్య స్థానంగా వర్ధిల్లింది. శాలిహుండం, దంతపురి, జగతిమెట్ట వంటి బౌద్ధారామాలు ఇక్కడ కనుగొనబడ్డాయి. విశాఖపట్నం జిల్లాలో భాగంగా ఉండే ఇది 1950 ఆగస్టు 15న ప్రత్యేక జిల్లాగా అవతరించింది. ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ ఉద్యమం ప్రారంభమైంది ఈ జిల్లాలోనే. ఈ జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలో నాగావళి నది ప్రవహిస్తోంది. దేశంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన అరసవిల్లి సూర్యదేవాలయం శ్రీకాకుళానికి 2 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. శ్రీకాకుళం పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉండే శ్రీకూర్మం దేశంలోని ఏకైక కూర్మావతార దేవాలయం. ఇక శ్రీకాకుళానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉండే తెలినీలాపురం ఒక సంరక్షిత పక్షి ఆవాస కేంద్రం. శీతాకాలంలో సైబీరియా నుంచి పెలికాన్ పక్షులు ఇక్కడకు వలస వస్తాయి.

పెట్రోల్ ఇంజిన్లలో డీజిల్ ఆయిల్ ఉపయోగించరు ఎందువల్ల?



పెట్రోల్, డీజిల్ ఇంజన్లు రెండూ అంతర్దహన యంత్రాలే! డీజిల్ ఇంజన్ కన్నా ముందు పెట్రోల్ ఇంజన్ కనుగొన్నారు. పెట్రోల్ ఇంజన్‌లో పెట్రోలుకు చెందిన సూక్ష్మకణాలు గాలిలో కలుస్తాయి. ఈ కణాలు దహనగదిలోకి వెళ్లే మార్గంలో ఆవిరవుతాయి.

ఈ పెట్రోల్ ఆవిరి, గాలి 6:1 లేదా 10:1 నిష్పత్తికి సంపీడనం కాబడతాయి. అప్పుడు ఈ సంపీడన మిశ్రమం స్పార్క్ ప్లగ్ విడుదల చేసే విద్యుత్ స్పార్క్‌తో అంటుకుంటుంది. ఈ మిశ్రమం దహనం చెంది వ్యాకోచం చెంది పిస్టన్‌ను బలంగా కిందకు నెడుతుంది.

డీజిల్ ఆయిల్ కన్నా పెట్రోల్ చురుగ్గా ఆవిరవుతుంది. అందువల్ల దహనగదిలోకి పెట్రోల్ ఆవిరి, గాలి మిశ్రమం లాగడం తేలిక అవుతుంది. పెట్రోల్ ఇంజన్‌లో డీజిల్ ఆయిల్ ఉపయోగిస్తే చాలా తక్కువ డీజిల్ ఆవిరి అందుబాటులో ఉంటుంది. ఫలితంగా దహనగదిలోని చాలా తక్కువ డీజిల్ ఆవిరి లాగబడుతుంది.

పైగా డీజిల్ ఆవిరి గాలి మిశ్రమాలు మండించేందుకు కనీస ఉష్ణోగ్రత 75 డిగ్రీల సెల్సియస్ ఉండాలి. స్పార్క్ ప్లగ్ విడుదల చేసే విద్యుత్ స్పార్క్ ఈ మిశ్రమాన్ని మండించలేకపోవచ్చు.

ఈ సమస్యకు పరిష్కారంగా డీజిల్ ఇంజన్‌లో ముందుగాలిని గదిలోకి లాగి సంపీడనం చెందిస్తారు. ఈ సంపీడనం నిష్పత్తి 12:1 నుంచి 25:1 వరకు ఉండవచ్చు. ఇంతగా సంపీడనం చెందించడం వల్ల ఆ గాలి బాగా వేడెక్కి దాని ఉష్ణోగ్రత 800 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగిపోతుంది. ఆ సమయంలో డీజిల్ ఆయిల్ జల్లు గదిలోకి కురిపిస్తారు. గదిలో వేడికి డీజిల్ ఆయిల్ సులువుగా ఆవిరవుతుంది. వెనువెంటనే దహనం చెందుతుంది. ఆపైన వ్యాకోచిస్తుంది. ఈ దహనంలో వెలువడే వాయువులు పిస్టన్‌ను బలంగా కిందకు గెంటుతాయి. ఇంత అధిక పీడనాన్ని తట్టుకునేందుకు డీజిల్ ఇంజన్లను పెట్రోల్ ఇంజన్‌కన్నా చాలా బలంగా నిర్మిస్తారు.

™ nischal's
NSLS
smart learning solutions pvt. ltd.
access to excel...

Long Term 2013
ABACUS Class I and above
REGULAR MATHS Class I and above
VEDIC MATHS Class VII and above
Contact : 7702 7707 11 / 12

School Partnering Program
We invite schools of twin cities to partner with us.
ABACUS ₹500/-
REGULAR MATHS ₹1500/-
VEDIC MATHS ₹500/-*
Suitable for any curriculum ❖ Activity based learning
*per child

We invite
Distributors & Franchises for All India

Distributors: For unique, international, high quality Math and Science products.
Franchises: For Abacus, Regular Maths and Vedic Maths programs.

contact@nsls.in www.nsls.in
Contact: 9848034999

అలెగ్జాండర్ మూడు కోరికలు

అలెగ్జాండర్ తన ప్రపంచ జైత్రయాత్రను ముగించుకొని తిరుగు ప్రయాణమైనప్పుడు మార్గమధ్యంలో తీవ్ర అనారోగ్యానికి గురై మరణపు అంచులకు చేరుకున్నాడు. ఇంటికి చేరుకుని తల్లికి తన ముఖాన్ని చూపించి కన్ను మూయాలని ఆశపడ్డాడు. అయితే ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆఖరి శ్వాస కోసం ఎదురు చూస్తున్నాడు. అప్పుడు అలగ్జాండర్ తన సైన్యాధికారులను దగ్గరికి పిలిచి, "నేను ఇంకా కాసేపటిలో ఈలోకం నుంచి నిష్క్రమిస్తున్నాను. నాకు చివరిగా మూడు కోరికలున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని నెరవేర్చకుండా విస్మరించకండి" అని వారి నుంచి వాగ్దానం తీసుకున్నాడు.

అశ్రునయనాలతో కడసారిగా తమ రాజు ఆజ్ఞను వారు వినమ్రంగా అంగీకరించారు. నా మొదటి మొదటి కోరిక : 'నా శవపేటికను కేవలం నా వైద్యులు మాత్రమే మోయాలి.", ఇక రెండో కోరిక : 'నా దేహాన్ని శ్మశానం వరకు తీసుకెళ్లే దారిలో నేను సంపాదించిన విలువైన వజ్రాలు, మణిమాణిక్యాలను పరచండి.", ఇక చివరి కోరికగా "శవపేటికలో నుంచి నా ఖాళీ చేతులు బయటకు కనిపించే విధంగా ఉంచండి" అని కోరాడు. ఆయన విచిత్ర కోరికలు విని సైనికులు ఆశ్చర్యపోయారు. కానీ ఎవరికీ ఆయన్ని అడిగే ధైర్యం లేకపోయింది. అలెగ్జాండర్‌కు అత్యంత ప్రీతిపాత్రుడైన ఒక సైనికుడు ఆయన వద్దకొచ్చి, ఆయన చేతులను ముద్దాడి, ఆయన కోరికలను తప్పక నెరవేరుస్తామని మాట ఇచ్చాడు. ఈ కోరికల వెనక అంతర్యమేమిటని కోరాడు. అలెగ్జాండర్ అతికష్టం మీద ఇలా చెప్పాడు.. "ఈ మూడు కోరికలు నేను ఇప్పుడే నేర్చుకున్న మూడు పాఠాలకు ప్రతిరూపాలు.". "మొదటి కోరికలో నా అంతర్యం, నిజానికి ఏ వైద్యుడూ మరణాన్ని ఆపలేడు. ఒకవేళ వైద్యం చేసినా వల్లకాటి వరకే" అని చెప్పడానికి. "రెండో కోరికలో నా అంతర్యం.. నా జీవితంలో సింహభాగం సంపదను కూడబెట్టడానికే సరిపోయింది. అదేదీ నా వెంట తీసుకెళ్లలేకపోతున్నానని, కేవలం సిరిసంపదల వెంటపడి, విలువైన సమయాన్ని, జీవితంలో మాధుర్యం కోల్పోవద్దని చెప్పడానికే." ఇక "మూడో కోరికలో నా ఆంతర్యం.. "ఈ ప్రపంచంలోకి నేను వచ్చేటప్పుడు వట్టి చేతులతో వచ్చాను. ఇప్పుడు వట్టి చేతులతోనే వెళ్లిపోతున్నానని' చెప్పడానికే" అని కన్ను మూశాడు.

స్వామి వివేకానంద చలోక్తులు

ఒక సమావేశంలో స్వామీ వివేకానంద ఎంతో ఉద్వేగంగా ప్రసంగిస్తున్నాడు. ఆ సమయంలో ఒక తుంటరి 'ఫూల్' అని రాసి ఉన్న కాగితాన్ని ఆయనకు ఇచ్చాడు. వివేకానంద దాన్ని చూసి నెమ్మదిగా నవ్వుకుంటూ, "మామూలుగా మనం ఏదైనా లేఖ రాసి చివర సంతకం పెట్టడం మర్చిపోతుంటాం. కానీ ఇక్కడ చూడండి. సంతకం పెట్టి లేఖ రాయడం మర్చిపోయాడు పాపం" అని అన్నాడు.

సుడోకు

	6			7			1	
7		8	6		2	3		5
5			9		4			6
	7		4	6	1		8	
9		4				6		2
	8		2	9	7		4	
4			7		6			
1		7	3		8	9		4
	5			4			3	



మూడు దశాబ్దాలుగా
విద్యార్థులకు తోడుగా నిలిచిన పత్రికలు

10వ తరగతి (తె.మీ.) విద్యార్థుల కోసం

విడి ప్రతి వెల : రు. 15.00
సంవత్సర చందా : రు. 150.00

వ తరగతి (ఇం.మీ.) విద్యార్థుల కోసం

విడి ప్రతి వెల : రు. 18.00
సంవత్సర చందా : రు. 180.00

7వ తరగతి (తె.మీ.) విద్యార్థుల కోసం

విడి ప్రతి వెల : రు. 10.00
సంవత్సర చందా : రు. 100.00

వ తరగతి (ఇం.మీ.) విద్యార్థుల కోసం

విడి ప్రతి వెల : రు. 12.00
సంవత్సర చందా : రు. 120.00

5వ తరగతి (తె.మీ.) విద్యార్థుల కోసం

విడి ప్రతి వెల : రు. 10.00
సంవత్సర చందా : రు. 100.00

చందాలు పంపాల్సిన చిరునామా

పాఠశాల / మాబడి

చౌడేపల్లె - 517 257, చిత్తూరు జిల్లా.

గత కథనంలో వయోజన విద్యా తరగతిలో ఉండే వయోజనుల మనస్తత్వాలు గమనించాం. ఈ కథనంలో వయోజన అభ్యసకుల యొక్క మరికొన్ని లక్షణాలతోపాటుగా ఇటువంటివాటితో వ్యవహరించేటప్పుడు బోధకులు ఎటువంటి వ్యూహాలను అనుసరించాలనే దానిని మనం చూద్దాం.

వయోజన తరగతిలోని వయోజన అభ్యసకుల యొక్క లక్షణాలు ఇలా ఉంటాయి

- వయోజకులు తమతోపాటు కొంత పూర్వ పరిజ్ఞానాన్ని తరగతి గదికి తీసుకొస్తారు.
- వయోజన తరగతి గది ద్వారా తమకు ఎలాంటి పరిజ్ఞానం లభిస్తుందో తెలుసుకోవాలని అనుకుంటారు.
- తరగతి గదిలో ఉన్న ఇతరులతో మాట్లాడటాన్ని ఇష్టపడతారు.
- అభ్యసనకు సంబంధించి వీరికి కొన్ని నిశ్చితాభిప్రాయాలుంటాయి.
- అభ్యసకులు తరగతి గదిలో మీకు అవసరమైన సాయం చేయడానికి సిద్ధంగా ఉంటారు.
- తమను గౌరవించాలని వారు అనుకుంటారు.
- యాక్టివ్ లెర్నింగ్‌ను ఆస్వాదిస్తారు. తరగతి గదిలో వన్ టూ వన్ లెక్చర్స్ కంటే చిన్న గ్రూపులతో కలిసి పనిచేయడం, తరగతి గదిలో అటూ ఇటూ తిరుగుతూ వివిధ శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఇష్టపడతారు.
- తాము నేర్చుకున్న విషయాలను తక్షణం ఉపయోగించాలన్న కుతూహలంతో ఉంటారు.
- వయోజనులు విభిన్న వేగాలతో, విభిన్న మార్గాల ద్వారా నేర్చుకుంటారు. ఏ ఇద్దరూ కూడా ఒకేవిధమైన పద్ధతిని పాటించరు.
- వీరికి ఫీడ్‌బ్యాక్ అవసరం. అదేవిధంగా నిర్మాణాత్మక విమర్శను స్వీకరిస్తారు.

వయోజకులకు బోధించే బోధకుడు తరగతి గదిలో అనివార్యంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు :

1. మద్దతు ఇచ్చే వాతావరణాన్ని సృష్టించడం
2. వయోజన విద్య వల్ల కలిగే లాభాలను వారికి నొక్కి వక్కాణించడం
3. చురుగ్గా పాల్గొనేందుకు దోహదపడే శిక్షణా విధానాలను ఉపయోగించడం
4. వివిధ రకాల శిక్షణా పద్ధతులను ఉపయోగించడం
5. నిర్మాణాత్మక అభ్యసన అవకాశాలను కల్పించడం
6. వారి అభ్యసనకు సంబంధించి తక్షణం ఫీడ్‌బ్యాక్ ఇచ్చేవిధంగా చూడడం
7. అభ్యసకుల యొక్క వ్యక్తిగత అవసరాలను తీర్చడం
8. కోర్సు కంటెంట్ మరింత ఉపయోగకరంగా ఉండేవిధంగా చూడడం



ఉభయుల మధ్య పరస్పర మర్యాద వాతావరణాన్ని సృష్టించాలి, అభ్యసన ప్రక్రియలో వారి విశ్వాసాలకు, నమ్మకాలకు, విలువలకు గౌరవం ఇవ్వాలి. వయోజకుల యొక్క పూర్తి అనుభవాలను తెలుసుకొని, అనుక్షణం వాటిని అనువర్తిస్తూ ముందుకు సాగాలి.

- అభ్యసన కాలం మొత్తం వీరిని పేరుతో పిలవండి
- ప్రతి వ్యక్తి యొక్క ప్రశ్నలు, అభిప్రాయాలు, ఆలోచనలు వినండి
- ఎవరినీ కూడా వ్యక్తిగతంగా కించపరచవద్దు
- ఎప్పుడూ మర్యాదగానూ, సహనంగానూ ఉండండి.
- అభ్యసన ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్కరూ కూడా తప్పులు చేస్తారని, అటువంటివి సహజమనే భావనను వారిలో కలిగించండి.
- ప్రతి వ్యక్తినీ మదింపు చేయడానికి అవకాశాల కోసం చూడండి.
- అభ్యసన ప్రక్రియలో భాగంగా ఒకరికొకరు సహాయ సహకారాలు అందించే విధంగా చూడండి.
- భౌతికంగా తరగతి గది సాధ్యమైనంత వరకు సౌకర్యవంతంగా ఉండేవిధంగా చూడండి.

వయోజన విద్యాతరగతిలో ఉండే అభ్యసకులు అందరూ కూడా ఒకేవిధమైన అభ్యసనను కలిగి ఉండరు. నిజం చెప్పాలంటే, వయోజన అభ్యసకులు నేర్చుకోవడానికి అనేక రకాల అభ్యసన, శిక్షణా విధానాలను ఉపయోగిస్తారు. వారి వ్యక్తిత్వం, తెలివితేటలు, విద్య, అనుభవాలు, సంస్కృతి, జ్ఞాన మేధోపరమైన ఎంపికలు మొదలైనవి దీనిపై ప్రభావం చూపిస్తాయి.

అభ్యసకులందరూ తరగతి గదిలో నిమగ్నం కావడానికి బోధనా ప్రక్రియలో ఈ దిగువ పేర్కొన్న విధానాలన్నీ నిమగ్నం చేయాలి. కొన్నిసార్లు సమాచార పునరుక్తి చోటుచేసుకున్నప్పటికీ, తరగతి గదిలో గరిష్ఠ సంఖ్యాకులకు మీ సమాచారం చేరడానికి అవకాశం ఉంటుంది.

వయోజన అభ్యసకులు తాము నేర్చుకునే విషయం తమ నిజజీవితంలో ఎలా ఉపయోగపడుతుంది, అదేవిధంగా దానిని తమ వృత్తిగతంగా కలిగే లాభాలు తక్షణం తెలుసుకోవాలని అనుకుంటారు.

- అభ్యసనకు సంబంధించి అభ్యసన కోణంలోనే వ్యక్తిగత లక్ష్యాలు ఏర్పరుచుకునేవిధంగా ప్రతి అభ్యసకుడినీ ప్రోత్సహించడం
- పైన పేర్కొన్నది సాధించడం కోసం, అభ్యసన ఆధారంగా వారు చేయగలగల కార్యకలాపాలను జాబితా చేయించడం
- చురుగ్గా పాల్గొనేందుకు దోహదపడే శిక్షణా విధానాలను ఉపయోగించడం

- విద్యార్థి కేంద్రితంగా ఉండేవిధంగా వయోజన విద్యా కరిక్యులంను రూపొందించడం
- శిక్షకుడు తరగతి గదిలో ఉపన్యాస విధానాన్ని పరిమితం చేసుకోవడం
- తరగతి గది కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవిధంగాను మరియు వారి అనుభవాలను పంచుకునేవిధంగానూ ప్రోత్సహించడం
- ప్రశ్నించే టెక్నిక్‌లను ఉపయోగించడం
- అభ్యసకులు ఒక నైపుణ్యాన్ని అందిపుచ్చుకునేందుకు లేదా తమ అభ్యసన పరిజ్ఞానాన్ని అనువర్తించడానికి చర్చా కార్యక్రమాలను ముందస్తుగా నిర్వహించడం

[illegible]

- గ్రూప్ డిస్కషన్లు(చిన్న బృందాలు లేదా పెద్ద బృందాలు)
- నైపుణ్య ప్రదర్శన(రోల్ ప్లే)
- లెక్చర్
- కేస్ స్టడీ
- లేబరేటరీ
- ప్యానల్/గెస్ట్ ఎక్స్‌పర్ట్
- ఆటలు
- ఒక నిర్మాణాత్మకంగా నోట్స్ తీసుకోవడం
- వ్యక్తిగతంగా శిక్షణ
- ప్రశ్న/సమాధానం
- ప్రదర్శించి చూపడం
- సాంకేతిక(మీడియా, వీడియో కంప్యూటర్ ఇంటరాక్టివ్)

[illegible]

వయోజన విద్యా లక్ష్యాలను తమకు తాముగా సాధించే విధంగా అభ్యసకులను స్వయం సంవృద్ధులను చేయాల్సి ఉంటుంది. దీనికోసం వారికి ఒక విషయంలో ఎలా పట్టు సంపాదించాలి, ఆ విషయంపై పట్టుసాధించడానికి వారికి మాత్రమే పొసిగే అభ్యసన విధానాన్ని ఎంచుకోవాలన్న విషయాల్లో వారికి మార్గదర్శకత్వం అందించాలి.

అభ్యసన అవకాశాలు కల్పించే టెక్నిక్‌లు

ఎ. కరిక్యులంకి అభ్యసన ఉపకరణాలను ఎలా జోడించాలన్న విషయాన్ని అభ్యసకులకు తెలియజేయాలి.

1. నిర్మాణాత్మకంగా నోట్స్ తీసుకోవడం
2. సమస్యా పరిష్కారం అభ్యాసాలు
3. మేధో మధనం
4. ప్రోగ్రెస్ లాగ్‌లు
5. వ్యక్తిగతంగా స్వంతపనిని, ఇతరుల పనిని మదింపు చేయడం

అభ్యసన శైలులను గుర్తించడం, వారి అభ్యసన శైలిపై పట్టు సాధించేందుకు సాయపడటం, దీనికోసం...

1. ఒక అభ్యసన ప్రాజెక్టును వారు ఏవిధంగా చేపట్టారనే విషయాన్ని వారే స్వయంగా విశ్లేషించుకునే అవకాశం కల్పించడం
2. అభ్యసకులు ఒకరినొకరు శిక్షణ అందించు కోవడంతో పాటుగా అవసరమైన సమయాల్లో సహాయసహకారాలు ఇచ్చిపుచ్చుకునేలా చూడాలి.

సరైన సమయంలో సరైన ఫీడ్‌బ్యాక్ ఇవ్వడం వల్ల అభ్యసకులు సరైన పంథాలో నడిచి, తమ అభ్యసన లక్ష్యాలు, నైపుణ్యాలను పెంపొందించుకుంటారు. సున్నితమైన ఫీడ్‌బ్యాక్ వల్ల శిక్షకులు తమకుతాముగా దిద్దుబాటు చర్యల్ని చేపట్టడంతోపాటు, వారి ప్రవర్తనలో మార్పు కనిపిస్తుంది. అయితే ఈ ఫీడ్‌బ్యాక్ ఎంతో నిర్మాణాత్మకంగా ఉండాలి.

టెక్నిక్‌లు

స్వంత ఫీడ్‌బ్యాక్

సహవిద్యార్థుల ఫీడ్‌బ్యాక్

శిక్షకుని ఫీడ్‌బ్యాక్

ఒక సమర్థుడైన వయోజన శిక్షకుడు తాను విభిన్న ఆసక్తులు, అనుభవాలు, స్ఫూర్తిని పొందిన వ్యక్తిగత అభ్యసకులకు శిక్షణ ఇస్తున్నాననే విషయాన్ని గుర్తుంచుకుంటాడు.

- అభ్యసకులను వ్యక్తిగతంగా తెలుసుకోవడం
- ప్రతి శిక్షకుని వ్యక్తిగత సామర్థ్యాలు, ఆసక్తులను పరిగణనలోకి తీసుకోవడం
- వ్యక్తిగతంగా వారిలో ఉండే సృజనాత్మకతను, చొరవను ప్రోత్సహించాలి
- వారితో మాట్లాడే విషయంపై మరింత ఎక్కువగా శ్రద్ధ పెట్టాలి
- వ్యక్తిగతంగా వారిలో ఉండే వైవిధ్యాన్ని గుర్తించాలి, దాన్ని గౌరవించాలి.

బోధనకు అద్భుతమైన వ్యూహాల్ని ఏర్పరుచుకున్నప్పుడే కంటెంట్ ఒక సమకాలీన విధానంలో వారికి చేరుకుంటుంది. దీనికోసం ప్రాథమికాంశాలతో ప్రారంభించాలి అదేవిధంగా అదే క్రమంలో విషయ పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ పోవాలి.

అభ్యసన కార్యకలాపాలు వారి నిజజీవితంలో అనువర్తించే సందర్భాలతో ఉండాలి.

- కోర్సు లక్ష్యాలను వివరిస్తూ కోర్సును పూర్వావలోకనం చేయాలి
- కొత్తగా చెప్పే ప్రతి విషయాన్నీ ఇంతకుముందు చెప్పిన అంశానికి జోడించాలి
- కొత్త మెటీరియల్ ప్రజంట్ చేసేటప్పుడు, మొదట భావనను వివరించండి
- అనుభవపూర్వక అభ్యసన విధానాన్ని ఉపయోగించుకోవడం
- అభ్యసకులు చేసే పనికి సంబంధించిన ఉదాహరణలు ఎక్కువగా ఉపయోగించడం చేయాలి

అంతర్జాతీయ విద్యా సంఘాలు వాటి వెబ్ చిరునామాలు

అంతర్జాతీయ విద్యా ప్రణాళికా సంస్థ - విద్యా ప్రణాళిక, నిర్వహణ సమాచారాన్ని అందుబాటులో ఉంచడమే కాకుండా అంతర్జాతీయ విద్యా ప్రణాళిక, నిర్వహణ సంస్థ(ఐఐఈపి) నిర్వహించే శిక్షణ కార్యక్రమాలు, పరిశోధనలు, ఆన్‌లైన్ ప్రచురణలను కూడా ప్రకటిస్తుంది.

http://www.unesco.org/iiep/

యునెస్కో విద్యా సమాచార సేవలు

విద్యా పథకాలు, ప్రచురణల నిర్వహణ సంస్థల ముఖ్యమైన వివరాలు ఇందులో ఉంటాయి. ఇంటర్నెట్ ద్వారా ఇతర విద్యా సర్వర్లతో లింక్ ఏర్పరచుకొని సంధాన విషయాలను అందిస్తుంది.

http://www.education.unesco.org/index.html

అందరికీ విద్య.. వేదిక

వివిధ దేశాల్లో విద్యా నివేదికలు, స్థితి, పరిమాణాల సమాచారం, ప్రచురణలు ఇందులో అందుబాటులో ఉంటాయి.

http://www.unesco.org/education/efa/index.shtml

ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ బాలల నిధి(యునిసెఫ్)

మల్టీ మీడియా రూపకల్పనతో విశ్వవ్యాప్తంగా బాలల సమాచారం తెలుసుకోవచ్చు. విద్యార్థుల కోసం విద్యా కార్యకలాపాల వనరుల విశేషాలను వివరిస్తుంది.

www.unicef.org

యునిసెఫ్‌కు సంబంధించి ఈ వెబ్‌సైట్‌లో పరస్పర ప్రజ్ఞ పోటీలు, సాధన సామగ్రితో పాటు, కొన్ని ఆన్‌లైన్ పథకాలను ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి.

http://www.unicef.org/teachers/action/index.html

ఐక్యరాజ్య సమితి సైబర్‌స్కూలు బస్సు అనే ఈ వెబ్‌సైట్ వివిధ ప్రపంచీకరణ అంశాలను చిన్నారులకు బోధించడానికి ఉత్తమ నాణ్యత కలిగిన బోధనా సామగ్రిని, కార్యకలాపాలను తయారుచేస్తుంది.

http://www.un.org/Pubs/CyberSchoolBus/index.html



డి. ఎ. ఎ. సత్యరిషి

విజయానికి ఆయువుపట్టు ఏకాగ్రత

ఈ ప్రపంచంలో ప్రతి ప్రాణికీ తగినంత ఏకాగ్రత ఉంది. అది లేదనుకోవడం అవివిఏకం. ఆకాశంలో ఎగిరే గద్దకు నేలమీద పాము కనపడటం ఏకాగ్రతే. దాన్ని పట్టుకోవడానికి ఎంత వేగంలో రావాలి? ఆ సమయానికి కిందనున్న ప్రాణి ఎంత వేగంలో వెళ్తుంది? అనేవి తన మనసులో అంచనా వేసుకొని రపీమని దాన్ని పట్టుకుని పైకి లేచిపోతుంది. గద్దకు చక్కటి ఏకాగ్రత, ఫెర్ఫెక్ట్ టైమింగ్ ఎవరు నేర్పారు? అది సహజసిద్ధంగా ఉన్నదే. తిరుపతిలో మీచేతిలోని అరటిపండు కోతి ఎత్తుకుపోయినా, పాము హఠాత్తుగా కప్పని పట్టుకున్నా, చిరుతపులి మైళ్ల తరబడి జింకను తరిమి చంపినా ఏకాగ్రతే ముఖ్యం. అది ఒక క్షణం సడలితే ఆకలికి బలి కావాల్సిందే. అంటే మనిషిలో ఏకాగ్రత పెరగాలంటే ఆ ఆరాటం, తపన పెరగాలి. అంటే తాము చేపట్టిన కార్యం పట్ల నిరంతరం కృషిలాంటి తపన కావాలి. ఈ కాలం విద్యార్థులకు చదువు పట్ల అది అంతగా లేదు. పాపం అదేదో వాళ్ల తల్లిదండ్రుల్లోనే ఉంది. విద్యార్థులు మాత్రం తమకు చదువు పట్ల తగినంత ఏకాగ్రత కుదరడం లేదని, ఇతర విషయాల్లో ఉన్న ఏకాగ్రతను తమకు తెలియకుండానే పెంచుకుంటారు. అమూల్యమైన సమయాన్ని అరుదైన జీవితావకాశాలను చేజేతులా పోగొట్టుకుంటున్నారు.

ఊహని ఊహతోనే తిప్పికొట్టాలంటారు వివేకానంద స్వామి. ఆయన శిష్యులతో "ఊహాశక్తిని మనం చక్కగా వినియోగించుకుంటే, అది చక్కని స్నేహితుడు కాగలదు. మనల్ని ఎక్కడికైనా చేర్చగలదు. ఊహాశక్తి మనిషిని అంతరిక్షంలోకి తీసుకెళ్లగలదు, అధ:పాతాళానికి నెట్టగలదు" అనేవారు. దీనికొక కథ ఉన్నది.

పాము - ముంగిస

ఒక తాగుబోతు తూలుకుంటూ పోతున్నాడు. అతని చేతిలో ఒక పెట్టె ఉంది. దానికి నాలుగు రంధ్రాలు నాలుగువైపులా ఉన్నాయి. లోపలేదైనా ప్రాణి ఉంటే దానికి గాలి సోకడానికి పెట్టినట్లుగా ఉన్నాయి. తూలుతూ వెళ్తున్న ఆ వ్యక్తిని దారినబోయే దానయ్య ఆపి, ఆ పెట్టెలో ఏముంది? అని అడిగాడట. 'ముంగిస' అని సమాధానమిచ్చాడు తాగుబోతు.

'ముంగిసా' అది నీకెందుకు? అని అడిగాడు. దానికి అతడు "నేను తాగి ఉన్నాను. రాత్రి నాకు పీడకలలు వస్తాయి. ముఖ్యంగా పాములు వస్తాయి. అవంటే నాకు చచ్చేంత భయం. అందుకే దీన్ని నా తల దగ్గరే పెట్టుకొని పడుకుంటాను" అన్నాడు.

దారినపోయే దానయ్య దానికి నవ్వుతూ, "పిచ్చివాడా! నీకు కలలో వచ్చే పాములు నిజమైనవి కావు కదా! వాటికి ముంగిస ఎందుకు?" అన్నాడు.

"నిజమే ఆ విషయం నాకు తెలుసు. అలాగే ఈ ముంగిస కూడా నిజం కాదు. ఇది ఖాళీ పెట్టె మాత్రమే" అంటూ తూలుకుంటూ వెళ్లిపోయాడు. తరువాత తూలడం దారినపోయే దానయ్య వంతయింది.

ఇదేవిధంగా ఊహను ఊహతోనే తిప్పికొట్టాలి. మీరు చదువు, ఉద్యోగం, ఆరోగ్యం ఇలా ఏ విషయం గురించి భయపడినా, తక్షణం మీ జీవితంలో జరిగిన లేదా జరగబోయే ఒక అద్భుతాన్ని ఊహించుకొని ఎదురుదాడి చేయాలి.

సాధనతో సాధించవచ్చు

ఏకాగ్రత సాధించడానికి అనేక మార్గాలను అనాదిగా ఎందరో సూచిస్తూనే ఉన్నారు. యోగసాధన చేసేవారు మనసుని ఒక మదపుటేనుగుతో పోల్చారు. అది అదుపూ ఆజ్ఞ లేకుండా విచ్చలవిడిగా అడవిని ధ్వంసం చేస్తుంది. కానీ దానిని తెలివిగా బంధించి, తగిన శిక్షణ ఇస్తే మనిషి చెప్పినట్లుగా వింటుంది. ఎంత బరువైనా మోస్తుంది. చివరికి సర్కస్‌లో సైకిల్ కూడా తొక్కుతుంది. అదేవిధంగా మన మనసుని అదుపులో ఉంచుకుంటే ఏకాగ్రత దానికదే వస్తుంది. దీనికొక చిన్న సాధానం ఉంది.

ప్రశాంతంగా కళ్లు మూసుకుని ఇది సాధన చేయాలి. కళ్లు మూసుకొని మనసుని ఎటుపోవాలంటే అటుపోనియ్యండి. దానిని నియంత్రించే ప్రయత్నం చేయవద్దు. అది ఎటుపోతే అటు పోవచ్చు. కొంతసేపు మీ చదువు, మరికొంతసేపు మీ స్నేహితులు, మీరూ మీ తల్లిదండ్రులు, భవిష్యత్తు, సమస్యలు ఇలా ఏదైనా కానివ్వండి. మీరు నిశ్చలంగా ఉండండి. కొంతసేపయిన తరువాత మీరొక నదీతీరాన కూర్చున్నట్లుగా భావించండి. చిన్నచిన్న కెరటాలొచ్చి మీ కాళ్లను తాకుతున్నట్లుగా ఊహించుకోండి. ఆ చిన్నచిన్న కెరటాలే మీ ఆలోచనలు. అవి అలా వచ్చి మీ కాళ్ల దగ్గర ఆగిపోతున్నాయి. ఆ విధంగా ఎన్నయినా ఫరవాలేదు. చివరిగా దూరం నుండి చాలా పెద్ద కెరటం అత్యంత వేగంగా వచ్చి చిన్నచిన్న కెరటాలను నామరూపాలు లేకుండా చేసి, అన్నింటినీ జయించినట్లు అద్భుతంగా ఉంటుంది.



నాలుగు అలవాట్లు

మనసును ప్రశాంతంగా ఉంచుకోగలిగితే ఏకాగ్రత మీ బానిసలా పడి ఉంటుంది. సహజంగా చాలామంది విద్యార్థులు చదివే సమయంలో తమకన్నా బాగా చదివేవారి గురించి ఆలోచించడమో, అసూయ పడటమో చేస్తారు. అది ఏకాగ్రతను భంగం చేస్తుంది. ఇది మానుకోవాలి. యోగా సూత్రాలను ప్రపంచానికి అందజేసిన పతంజలి మహర్షి మనసును నిశ్చలం చేసుకొని ఏకాగ్రత పొందాలంటే నాలుగు అలవాట్లు నేర్చుకోవాలని ఆదేశించాడు.

1.
ఆనందంగా ఉన్నవారి పట్ల స్నేహభావం
అంటే బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకునేవారితో స్నేహంగా ఉంటే అసూయ ఉండదు. అసూయపడితే దు:ఖభారం తప్పదు.

2.
దు:ఖంలో ఉన్నవారి పట్ల దయ
అంటే మీకన్నా సమస్యల్లో ఉన్న విద్యార్థుల పట్ల ప్రేమ, దయలను పెంచుకోవాలి. ఇలాంటి వాళ్లు మనచుట్టూ చాలామంది ఉంటారు.

3.
మంచివారి పట్ల సంతోషం
ఇది చాలా ముఖ్యమైనది. మీ ఫ్రెండ్స్ విజయం సాధించినప్పుడు మీరు సంతోషించగలిగితే మీరు అదృష్టవంతులు. లేనిపక్షంలో బాధలు తప్పవు.

4.
చెడ్డవారి పట్ల ఉపేక్ష
మిమ్మల్ని విమర్శించిన వారిని మీరు క్షమించగలగాలి. ఒకవేళ నిజంగా మీలో లోపం ఉన్నట్లయితే అది వెంటనే దిద్దుకోవాలి.

మన మనసులో సంకుచిత్వం ఉంటే అది అంతర్గత అశాంతిని రేపుతుంది. కనుక ప్రశాంతంగా ఉండేలా ప్రవర్తించమని పతంజలి ఆదేశం. విద్యార్థులకు ఈ నాలుగు సూత్రాలూ ప్రామాణికాలే.

పైన చెప్పిన నాలిగింటిలో మొదటిది, నాలుగోది కొంచెం కష్టమనిపించవచ్చు. కానీ సాధన చేస్తే సాధించవచ్చు. లేదా కష్టాలు తప్పవు. ఆ మధ్య మెడిసిన్ చదివే ఒక ఫస్ట్‌క్లాస్ విద్యార్థిని తనకన్నా ఎక్కువ మార్కులొచ్చిన ఒక విద్యార్థిపై అసూయ పెంచుకొని చివరికి ఆత్మహత్య చేసుకున్న విషయం మనం పేపర్లలో చదివాం. అటువంటి వారు అసూయపడటం కన్నా, కష్టపడి ఇంకా ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలి. స్పర్ధ వల్ల విద్య వర్ధిల్లాలి తప్ప... ఇలా అర్ధాంతరంగా ఆగిపోకూడదు. చదువులో సహచరులంతా రైలు ప్రయాణంలో సహ ప్రయాణికుల్లాంటివారే. ఎవరి స్టేషనులో వారు దిగిపోతారు. వారి కోసం మన స్టేషను కన్నా ముందు దిగం. అదేవిధంగా సహచరుల కోసం త్యాగాలు, ఆత్మహత్యలు అవసరం లేదు. మీరు మీ కోసం చదువుకుంటున్నారు తప్ప ఇతరుల కోసం కాదు. వాళ్లెవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు.

చెడ్డవారి పట్ల ఉపేక్ష అంటే విద్యార్థులు కాలేజీల్లో చదివేటప్పుడు క్రమశిక్షణ లేనివారికి దూరంగా ఉండాలి. విమర్శించిన వారికి విజ్ఞానంతో సమాధానం చెప్పాలి. అయితే మీ మనసులో ఒక ప్రశ్న కలగవచ్చు. మనమంతా ఇలా మౌనంగా ఉంటే చెడ్డవాళ్ల పని ఎవరు చేస్తారు? అది చూసుకోవడానికి పెద్దలున్నారు. పూర్వం దుష్టులను సంహరించడానికి అవతార పురుషులుండేవారు. ఇప్పుడు కూడా ఉన్నారు. మీ చదువు మీరు చూసుకోండి.

జిడ్డు లక్షణాలు

విజయం సాధించడానికి సూచించిన పద్ధతులు ప్రారంభించిన వెంటనే ఫలితాలు కనపడవు. దానికి కూడా కొంతకాలం సాధన తప్పదు. మీరు ఒక ప్లాస్టిక్ బాటిల్ నూనె కొని ఇంట్లో వాడిన తరువాత దానిని, మంచినీళ్ల బాటిల్‌గా వాడుకోవాలనుకున్నారనుకోండి. దాంట్లో మంచినీళ్లు పోసి, చిలకరించి బయటికి తీస్తే ఇంకా నూనె జిడ్డు ఉంటుంది. అలా నాలుగైదుసార్లు చేయాల్సి వస్తుంది. అయినా ఆ జిడ్డు వదలదు. చాలా సాధన చేసిన తరువాత అది పోతుంది. అదేవిధంగా మనసులో కూడా కొన్ని జిడ్డు లక్షణాలుంటాయి. అవన్నీ శుభ్రం చేయాలి. అప్పటికిగానీ మీలక్ష్యం నెరవేరదు.

ఇదే విషయాన్ని ఆదిశంకరాచార్యులు బోధిస్తూ 'చెరువులో నీటిపైన తేలే నాచు పక్కకు తోసినప్పుడు మాయ కమ్మివేస్తుంది" అంటారు. "మెట్లపై నుంచి జారవిడిచిన బంతి ఒక్కొక్క మెట్టు దిగుతూ గెంతుకుంటూ కిందకు ఎలా పడిపోతుందో అదేవిధంగా మనస్సు ఏ మాత్రం ఇతర ఆకర్షణలపైకి మరలినా, క్రమక్రమంగా హీనస్థితికి జారిపోతుంది" అని కూడా హెచ్చరించారు. కాబట్టి మన దృష్టి కేవలం లక్ష్యం మీదకే గురిచేసి ఉంచాలి. ఇతర విషయాలను వాయిదా వేస్తూ ఉండండి.

మనసు మాయ

ఇష్టపడి చదువు ప్రారంభించినా, శరీరానికి కొంత కష్టం ఇవ్వక తప్పదు. కానీ దానిని బాహ్య ఆకర్షణల నుండి బయటికి

తీసుకురావడానికి కొంచెం శ్రమ తప్పదు. దానిని కూడా కొంతకాలం సాధన తప్పదు. రాగద్వేషాలను విద్యార్థులు కొంతవరకైనా జయించగలగాలి. ఏసుక్రీస్తు తన శిష్యులతో "నీవు భగవంతునికి నైవేధ్యాన్ని పెట్టే ముందు, నీ సాటివారితో సఖ్యత కుదుర్చుకో, ఆ తరువాతే నివేదనను దేవునికి సమర్పించు" అన్నారు. ఇది చాలా లోతైన అర్థం కలిగినది. మనం సాటివారి పట్ల ఈర్ష్యాద్వేషాలు తగ్గించుకోగలిగితే మనల్ని మనం ముందుకు తీసుకుపోగలం.

వివేకానందుడు మనసు గురించి ప్రస్తావిస్తూ, 'మనసు కోతిలాంటిది. కోతి చేష్టలు అందరికీ తెలిసినవే. దానికితోడు అది సారాయి తాగింది. ఆ పైన దానిని తేలు కరిచింది. ఇక దాని చేష్టలు ఎలా ఉంటాయో ఊహించుకోండి. మన మనసు కూడా అలాంటిదే. బాహ్య ఆకర్షణలకులోనైతే అలాంటి గతే పడుతుంద'ని హెచ్చరించాడు.



హోప్

మీరు రాసే పరీక్ష ఏదైనా కానివ్వండి. ఐదో తరగతి నుంచి ఐఎఎస్ దాకా ఏ పరీక్షలు రాసినా విజయం స్వంతం చేసుకోవాలనుకుంటే కింది సూచనలు పాటించండి.

- హై విజన్ (ఉన్నత స్వప్నం)
- వోవర్ కమ్ అట్రాక్షన్ (ఆకర్షణలకు స్వస్తి)
- పాజిటివ్ థింకింగ్ (ఆశావహ దృక్పథం)
- ఎఫెక్టివ్ రిలేషన్స్ (సత్సంబంధాలు)

పై ఇంగ్లిష్ పదాల్లోని మొదటి అక్షరాలు కలిపితే వచ్చేదే హోప్. హోప్ అంటే ఆశయాన్ని సాధించగలనన్న విశ్వాసం. ఆ ఆశయసిద్ధికి నాలుగు లక్షణాలు జీర్ణం చేసుకోవాలి.

హై విజన్ అంటే మీరు నిర్ణయించుకునే లక్ష్యం సామాన్యంగా ఉండకూడదు. అది సాధించినందువల్ల మీతోపాటు, మీ కుటుంబం, బంధుమిత్రులందరికీ శుభం కలగాలి. "మీ స్వప్నం మిమ్ముల్ని చీకట్లో కూడా నడిపిస్తుంది" అంటారు అంబేద్కర్. లక్ష్యం చిన్నదిగా ఉంటే దానికి మీరు పెద్దగా ప్రయాసపడవలసిన అవసరం లేదు అంటారు మహాత్మాగాంధీ.

ఆకర్షణలను అధిగమించడం అనేది విద్యార్థులకు కొంచెం ఇబ్బందిగా అనిపించవచ్చు. కానీ లక్ష్యం గట్టిది కాబట్టి వీరు ఆకర్షణలకు లొంగరు. న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామ్(ఎన్ఎల్పి) అనే శాస్త్రంలో రిచర్డ్ బ్యాండ్లర్ ఒక చక్కటి పద ప్రయోగం చేశారు. 'నో పెయిన్ – నో గెయిన్' అని అంటాడు. అంటే కష్టపడకపోతే ఫలితం లేదు. దీనికే మనవాళ్ళు 'కష్టేఫలే' అన్నారు. కాబట్టి చదువుకునే సమయంలో ప్రేమా, దోమా అంటే కుదరదు. క్రికెట్లు, వికెట్లు అంటే పనికిరాదు. సినిమాలు, టీవీలకు సెలవియ్యాలి. చెత్త స్నేహితులను విడిచిపెట్టి, సరదాగా ఇంటివాళ్లతో సంతోషంగా గడపండి. ఇష్టదేవతా ప్రార్థన, ధ్యానం వంటివి నిగ్రహాన్ని పెంపొందిస్తాయి.

పాజిటివ్ థింకింగ్ తప్పనిసరైన లక్షణం. ప్రతి వ్యక్తికీ జీవితంలో తాను చేపట్టే పని పట్ల నమ్మకం ఉండాలి. తాను రాసే పరీక్షలో విజయం సాధించి తీరుతాననే సానుకూల దృక్పథం పెంచుకుంటూ ఉండాలి. అది పెరిగినప్పుడు చదివే చదువుపై ఏకాగ్రత, శ్రద్ధ వాటికవే పెరుగుతాయి. ఆ సమయంలో ఇతరుల వైఫల్యాలను చూసి బెంబేలు పడకూడదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిపోవాలి. మధ్యలో ఏవైనా వైఫల్యాలు ఎదురైనా అవి మనకు పాఠాలు నేర్పుతాయి తప్ప అడ్డంకులు కాదు. ఆ నేర్చుకున్న పాఠాలతో విజయానికి చేరువకావాలి.

సత్సంబంధాలు ఈ కాలంలో చాలా ముఖ్యం. ఏ వ్యక్తి ఎప్పుడు ఎలా మనకు పనికొస్తాడో తెలియదు. వారికి మనం ఎలా సహాయం చేయగలుగుతామో మనకు తెలియదు. అందువల్ల సమాజంలో అందరినీ ప్రేమించాలి, అభిమానించాలి. ఎవరిలో ఎంత విద్య ఉందో ఎవరూ పసిగట్టలేరు.

ఈ నాలుగు లక్షణాలూ సాధన చేసినవారు మనసును జయించినట్లే. గౌతమబుద్ధుడు బోధించినట్లుగా "వెయ్యిమంది వెయ్యిసార్లు యుద్ధంలో ఓడించిన రాజుకన్నా తన మనసుని జయించినవాడే అసలైన పరాక్రమవంతుడు" అవుతాడు.

కాబట్టి ప్రియమైన విద్యార్థినీ, విద్యార్థులారా! మీరు మనసు చేసే మాయలో పడకుండా జాగ్రత్తపడండి. గుడ్‌లక్.

చుక్కా రామయ్య
ప్రముఖ విద్యావేత్త

బోధనలో మార్పు అవసరమా?

విద్యా బోధన లక్ష్యం విద్యావ్యాప్తి అయినప్పటికీ ఈ లక్ష్యంలో అప్పటికీ ఇప్పటికీ ఎంతో మార్పొచ్చింది. సమాజ అవసరాలలో వచ్చిన మార్పుల్ని కూడా గమనించవచ్చు. దేశంలో విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిన బ్రిటిష్ పాలకులు నాడు సమాచారం అందించడమే లక్ష్యమని నిర్దేశించారు. భారతీయులతో ఒక పౌర సమాజాన్ని నిర్మిస్తే పాలకులుగా తమకు ఏ అవరోధాలూ ఎదురుకావని తలపోశారు. అప్పుడు ఆ పాలకులకు కావల్సింది తమ దేశం నుంచి భారత్‌కు దిగుమతి చేసుకున్న పరికరాలను నిర్వహించగలిగే సామర్థ్యం కలిగినవారు మాత్రమే. అంతేతప్ప సృజనాత్మకంగా ఉత్పత్తి కార్యకలాపాల్లో పాల్గొనేవారు కాదు. అంటే ఈ సామర్థ్యం కలిగినవారు తయారుకావాలంటే వారికి కేవలం సమాచారం అందిస్తే చాలు, అంతేతప్ప వారికి పరిశోధనాత్మక దృక్పథం అవసరం లేదు. అందుకే వారు సిలబస్ తయారుచేసి పరీక్షలు నిర్వహిస్తారు. కేవలం ఆ సిలబస్ బోధిస్తే చాలు అనే దృష్టితో అటువంటి విద్యా విధానానికి పునాది వేశారు. ఈ విద్యా విధానాన్ని పరిశీలిస్తే ఇందులో ఉపాధ్యాయుడి పాత్ర పరిమితం. సమాచారాన్ని అందిస్తేచాలు. ఆపై బ్రిటిష్ పాలకులు పరీక్షలు నిర్వహించేవారు. యోగ్యత గలవారికి పట్టాలు ప్రదానం చేసేవారు. ఉపాధ్యాయుడు బాగా బోధించడం వల్ల తమకు పట్టాలొచ్చాయని విద్యార్థులు భావించేవారు కాదు. తాము పరీక్షలు బాగా రాసినందువల్లే ఉత్తీర్ణులయ్యామని మరికొందరు నమ్మేవారు. బ్రిటిష్ పాలకులకు కావల్సిందీ అదే. అదే సమయంలో పలు ఇతర దేశాలలో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయుడే అవకాశాలను కల్పించేవాడు. భారత్‌లో మాత్రం ఉపాధ్యాయుడికి ఆ అవకాశం లేదు. అతని పాత్ర పరిమితం. స్థూలంగా చెప్పాలంటే పాత ప్రణాళికను బ్రిటిష్‌వారు కేంద్రీకరించారు. అలాగే పరీక్షా విధానాన్ని కూడా కేంద్రీకరించారు. ఒక్క బోధనను మాత్రమే వికేంద్రీకరించి విద్యా విధానంలో ప్రధాన రంగాలను తమ నియంత్రణలో ఉంచుకున్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించి కొఠారి కమిషన్ సిఫారసులు వెలువడే వరకు దేశంలో ఇదే విద్యా విధానం కొనసాగింది. స్వతంత్ర భారతంలోనూ టీచర్ పాత్రను నిర్వచించలేదు. అయితే కొఠారి కమిషన్ ఉపాధ్యాయుల బాధ్యతను స్పష్టంగా తేల్చిచెప్పింది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని, వాస్తవానికి ఉపాధ్యాయుడు వివిధ నైపుణ్యాలను విద్యార్థులకు అందించాల్సి ఉంటుందని పేర్కొంది. అంటే సమాచారాన్ని విద్యార్థి ఆకళింపు చేసుకుంటే

అవగాహన పెరుగుతుంది. దానిని నిజజీవితంలో ఉపయోగిస్తే నైపుణ్యం అలవడుతుందని కమిషన్ సూచించింది. నేడు కేవలం జ్ఞానాన్ని నిజజీవితంలో వర్తింపజేస్తే చాలదు. దానిని వినియోగించడం ద్వారా సమాజంలో తమవంతు పాత్రను ప్రతి విద్యార్థీ నిర్వహించాలి. ఈ బాధ్యత ఉపాధ్యాయుడి భుజస్కంధాలపై ఉంది.

విద్య జీవించడం నేర్పాలి. అంటే విద్య ద్వారా లభించే కౌశలాల ద్వారా బుద్ధి వికసించడంతోపాటు చేతికీ పని దొరకాలి. జ్ఞానం అనేది అవగాహనను పెంచి ఆపై నైపుణ్యాన్ని ఇచ్చి కార్యాచరణకు పునాది కావాలి. అయితే నేటి అవసరం ఇక్కడితో తీరిపోవడం లేదు. సమాజంలో అందరూ ఈ విధమైన నైపుణ్యాన్ని ఆర్జిస్తారు. కాబట్టి ఇతరులతో కలిసి పనిచేసే వ్యవహార జ్ఞానాన్ని ఉపాధ్యాయుడు కల్పించాలి. విద్యార్థి తాను ఒక్కడే ఏకాంతంగా వృత్తి జీవితాన్ని సాగించలేడు. నలుగురితో కలిసి పనిచేస్తేనే లక్ష్యం సిద్ధించేది. అందువల్ల ఇతరులతో కలిసి పనిచేసే పరిస్థితుల అవగాహనను ఉపాధ్యాయుడు కల్పించాలి.

ఇక చివరిగా వృత్తి జీవితంలోకి ప్రవేశించడంతోనే వ్యక్తి జీవితం ముగియదు. జీవిత పర్యంతరం అతడు వృత్తి జీవితంలో రాణించాలి. అదే సమయంలో సమాజంలో పెనువేగంతో మార్పులు సంభవిస్తుంటాయి. అందువల్ల తన రంగానికి సంబంధించిన జ్ఞానార్జన కొనసాగిస్తూ ఉండాలి. ఈ రకమైన జిజ్ఞాసను ఉపాధ్యాయుడు విద్యాభ్యాస కాలంలోనే కల్పించాలి. ఉపాధ్యాయుడు పాత్ర పరిపూర్ణమయ్యేది ఇప్పుడే.

స్థూలంగా చెప్పాలంటే ఉపాధ్యాయుడి పాత్ర ఒకప్పుడు సమాచారం అందించడంతోనే పూర్తయ్యేది. ఈ తరువాత అతడి భవిష్యత్తు గురించి ఉపాధ్యాయుడికి బాధ్యత లేదు. కానీ నేటి ఉపాధ్యాయుడు విద్యార్థి భవిష్యత్తుకూ బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఎందుకంటే విద్యార్థికి నైపుణ్యాలను ఇవ్వడంతోనే నేటి ఉపాధ్యాయుడి బాధ్యత తీరిపోవడం లేదు. సమాజ అవసరాలకు తగినట్లు అతడు తన నైపుణ్యాలను ప్రదర్శిస్తూ జీవిత పర్యంతం తన కౌశలాలను మెరుగుపర్చుకునే జిజ్ఞాసా దృక్పథాన్ని అలవర్చడం ఉపాధ్యాయుడి బాధ్యత అయింది. దీంతో నేడు ఉపాధ్యాయుడు విద్యావిధానంలో కీలక భూమిక పోషించాల్సి వస్తోంది. నాడు నిమిత్త మాత్రుడైతే... నేడు అతడు శక్తిమంతుడు. మారిన ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నేటి బోధనా విధానంలోనూ మార్పులు అవసరం, అనివార్యం.

సర్వీస్ ప్రొవైడర్లు, శ్రద్ధ వహించండి

బయపడాల్సిన అవసరం లేదు
ఇప్పుడు విసిఈఐఎస్ ఉంది

నాన్ ఫైలర్లు, ఫైలు చేయడం ఆపివేసినవారు, సరిగ్గా రిటర్న్‌లు ఫైలు చేయని వారు

SERVICE TAX
VCES
స్వచ్ఛంధ
అంగీకార
ప్రోత్సాహ
పథకం

చురుగ్గా ఉండండి, ఒక తాజా ప్రారంభం చేయండి

మానసిక ప్రశాంతతకు నాలుగు సులభమార్గాలు

○ రిజిస్టర్ ○ టాక్స్ డిక్లేర్ చేయడం ○ వాయిదాలో చెల్లించడం ○ ఇమ్యూనిటిని పొందడం

అన్ని సర్వీసులు టాక్స్‌కు అర్హత కలిగినవి

నెగిటివ్ జాబితా మరియు మినహాయింపు కేటగిరీలో చేర్చనివి మినహా

కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్

davp 15502/13/0050/1314

[illegible]

(Managment of Stress)

డా॥ నస్రీన్ బాను (సీనియర్ శాస్త్రవేత్త),
శ్రీమతి. కె.ఉషారాణి (రీసెర్చ్ అసోసియేట్)
అఖిల భారత సమన్వయ పరిశోధనా పథకం, గృహ విజ్ఞానం(శిశు సంవర్ధనా విభాగము) ఫోన్: 9949349384

మానవ జాతిని అన్ని దశలలో బాధించు సార్వత్రిక భావం పేరే 'ఒత్తిడి'. దీని లక్షణాలు పలువిధాలుగా ఏర్పడి వివిధ మనుషుల్లో వివిధ రకాలుగా వ్యక్తమౌతాయి. మన సాధారణ భావాలకు భయం కలుగజేయు లేదా మన దినచర్యకు భంగం కలిగించు భావాలు మనల్ని ఒత్తిడికి గురిచేస్తాయి.

[illegible]

ఒత్తిడి లక్షణాలు తెలుసుకోవలసిన అవసరం అందరికీ ఉంది. ఒత్తిడి పట్ల అవగాహన ఉన్నట్లయితే, ఒత్తిడిని తట్టుకునే శక్తిని సమకూర్చుకోవచ్చు. సాధారణంగా బాహ్య వస్తువులపై ప్రీతి మనలో ఒత్తిడిని కలిగిస్తుంది. ఉదాహరణకు ఆర్థిక సమస్యలు, సంబంధ లోపాలు మరియు శక్తికి మించిన బాధ్యతలు మొదలైనవి. ప్రతి మనిషీ చేసే తప్పేమిటంటే – ఒత్తిడికి గురైన శరీరం జారీచేసే హెచ్చరికలను గుర్తించకపోవడం. కావున ఈ కింద తెలిపిన లక్షణాలను మనం గుర్తించడం ఎంతో అవసరం.

జ్ఞాన సంబంధిత లక్షణాలు

[illegible]

శ్రద్ధ లోపించడం

[illegible]

తరచూ వ్యతిరేక భావాలు కలిగి ఉండడం

[illegible]

నిరంతరం బాధ పడుతుండడం

భావ సంబంధిత లక్షణాలు

- ముభావతత్వం
- కోపం లేక చికాకు
- ఉద్రేక భావాలు
- అతిగా స్పదించడం
- ఒంటరితనం లేక ఎవరితోనూ కలవకపోవడం
- మానసిక వ్యధ లేక అసంతోషత, అసంతృప్తి

[illegible]

- శారీరక నొప్పులు
- మలబద్దకం లేక విరోచనలు
- కళ్ళు తిరగడం, వాంతు వస్తున్నట్లు అనిపించడం
- గుండెలో నొప్పి లేక గుండె తీవ్రంగా కొట్టుకోవడం
- లెంగిక సమస్యలు
- తరచూ జలుబుతో బాధపడడం
- అతిగా లేక తక్కువగా తినడం
- అతిగా లేక తక్కువగా నిద్రపోవడం

[illegible]

- అందరితో కలవకపోవడం
- బాధ్యతను వాయిదా వేయడం లేక తప్పించుకోవడం
- శరీరాన్ని అదుపులో ఉంచడానికి మద్యం, సిగరెట్లు, లేక రసాయనిక మందులు అలవాటు చేసుకోవడం
- గోర్లు కొరకడం లేక ఆందోళన చెందడం

[illegible]

- జీవిత భాగస్వామి మరణం లేక సన్నిహితుల మరణం
- విడాకులు
- వైవాహిక జీవితంలో సమస్యలు
- కారాగార శిక్ష
- శారీరక దెబ్బలు లేక అనారోగ్యం
- ఉద్యోగం కోల్పోవడం
- వివాహ జీవితంలో రాజీపడడం
- పదవీ విరమణ

ఒత్తిడికి కారణాలనేకం. ఇది ప్రతి మనిషికీ వివిధ రకాలుగా ఉంటాయి. మన భావాలకనుగుణంగా ఒత్తిడి లక్షణాలు ఉంటాయి. అయినప్పటికీ మనకు శారీరకంగా లేక మానసికంగా శ్రమను కలిగించే పనులు ఒత్తిడిని కలుగజేస్తాయి. అంతేగాక, మనకు ఆనందం కలుగజేసే పనులు ఉదా : పెళ్ళి చేసుకోవడం, సొంత ఇల్లు కొనుక్కోవడం, కళాశాలలో చేరడం, ప్రమోషన్ రావడం... వంటివి కూడ ఒత్తిడి కలుగజేస్తాయి.



ఒత్తిడి యాజమాన్యతకు సులువైన చిట్కాలు

- ప్రతి వ్యక్తీ ఎటువంటి పనిలో నిమగ్నమైనప్పటికీ మానసిక ఆందోళనకు గురౌవుతాడు. ఒత్తిడి అనేది నిత్య జీవితంలో ఎదుర్కొనే తప్పని ప్రక్రియ. కావున, ఒత్తిడి యాజమాన్యతను తెలుసుకోవడం ఎంతైనా అవసరం.
- మనం ఒత్తిడిని తట్టుకొని, జయించగలమన్న నమ్మకాన్ని పెంచుకోవాలి. కష్టమైనా, జీవితంలో అభివృద్ధివైపు మార్పులు సాధించాలి.
- మనం రోజువారీ, ప్రతివారమూ సాధించాలనుకున్న ఆశయాలను గుర్తించి.. వాటిని ఎంతవరకు సాధించగలిగామో పరిశీలించుకోవాలి. మన కార్యసాధనవైపు నడిపించే పనులను గుర్తించి, అమలుపరచాలి.
- మనకు అమితానందమిచ్చే పనులను గుర్తించి, అమలుపరచాలి. అవసరమైతే మన దిన చర్యను మార్చుకొని, నచ్చిన పనులకు సమాయాన్ని కేటాయించాలి.
- మన చుట్టూ సహాయక బృందాన్ని ఏర్పరుచుకోవాలి. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరుల బృంద సహాయాన్ని అందుబాటులో ఉంచుకున్నట్లయితే, ఒత్తిడికి గురయ్యే సందర్భాలు తగ్గుతాయి.
- పరస్పర సంబంధాలలో మన భావాలను నిర్మొహమాటంగా వ్యక్తపరచడం ద్వార ఒత్తిడిని నివారించవచ్చు
- అనవసరమైన బాధ్యతలను స్వీకరించకూడదు.
- అనవసరమైన ఆలోచనలతో బాధపడే కన్నా, అవసరమైన వాటిపై దృష్టిని పెట్టాలి.
- మంచి వ్యక్తిగా ఉండడానికి ప్రయత్నించాలి. అందరికీ అన్నీ చేయలేమని తెలుసుకొని, తగు విధంగా మసలుకోవాలి.
- సమతుల ఆహారం తీసుకోవాలి. చక్కెర, కాఫీ, కొవ్వు, ఉప్పువంటి పదార్థాలను ఎక్కువగా సేవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- మద్యపానం, ధూమపానం, మత్తు పదార్థాలను మన జీవనశైలి నుంచి తొలగించాలి.
- ఒత్తిడిని తట్టుకోడానికి సరిపడా విశ్రాంతి తీసుకోవాలి.
- వైద్యుల సలహా మేరకు, తగిన వ్యాయమం చేస్తూ, ఒత్తిడిని తట్టుకునే శక్తిని పెంచుకోవాలి.
- ఎల్లప్పుడూ ఉల్లాసంగా, నవ్వుతూ ఉండాలి. పదిమందిలో కలిసి సంతోషంగా, సరదాగా గడుపుతూ ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి.

ఒత్తిడిని తట్టుకునే సలహాలు

వ్యాయామం

- తరచూ అవసరమైన వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడిని చాలవరకు తగ్గించవచ్చు. వ్యాయామం వల్ల అనేక లభాలున్నాయి.
- వ్యాయామం మెదడుకు రక్త సరఫరాను అభివృద్ధి చేస్తూ, అవసరమైనపుడు అధిక చక్కెరను, ఆక్సిజన్‌ను అందుబాటులో ఉంచుతుంది.
- వ్యాయామం ద్వారా మెదడుకు రక్త ప్రవాహ వేగం పెంచబడి, రక్తంలోని మలినాలు తొలగింపబడతాయి.
- వ్యాయామం ద్వారా ఎండార్ఫిన్ అనే రసాయనం రక్తంలోకి విడుదల చేయబడి, మనకు సంతోషాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తుంది.

ధ్యాన పద్ధతి

ధ్యానం ద్వారా మన ధ్యాసను ఒక ఆహ్లాదకరమైన వస్తువు లేక సంఘటనపై కేంద్రీకరించాలి. ఈ పద్ధతి వల్ల మన ధ్యాస సమస్యల వైపు నుండి తొలగి, ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ విధంగా శరీరం విశ్రాంతికిలోనై, శరీరంలో పెరిగిన మలినాలను తొలగించడానికి తోడ్పడుతుంది.

ధ్యానం వలన ఉపయోగాలు

- మనశ్వాస ప్రక్రియను నెమ్మదిస్తుంది.
- రక్తపోటును నియంత్రిస్తుంది.
- మన కండరాలకు విశ్రాంతినిస్తుంది.
- మన శరీరంలోని మలినాలను తొలగించడానికి సహకరిస్తుంది
- ఆత్రాన్ని తగ్గిస్తుంది.
- ఒత్తిడిని కలిగించే ఆలోచనలను తొలగిస్తుంది.
- మంచి ఆలోచనలకు తోడ్పడుతుంది.
- ఏకాగ్రత పెంచడానికి తోడ్పడుతుంది.
- కోపాన్ని తగ్గిస్తుంది.
- ఒత్తిడితో కూడిన తలనొప్పిని తగ్గిస్తుంది.



సమయ యాజమాన్యం

సరైన సమయ యాజమాన్యం లేకపోవడం కూడా ఒత్తిడికి కారణం కాగలదు. ఒత్తిడికి లోనైనవారు తమ ఉద్యోగాలను, దిన చర్యలను, ఇతర పనులను చక్కగా నిర్వర్తించలేరు. వీరికి సమయ యాజమాన్యం చాలా అవసరం. వీరు ఒక సమయ పట్టికను పాటిస్తూ పనులు చేసుకోవాలి.

సాంఘిక సహాయ వలయాలను ఏర్పరచుకొనటం

మనం అధిక ఒత్తిడికి గురైనపుడు, మానవ సంబంధాల నుండి దూరమై, సమస్యలపై దృష్టిని పెట్టి మరింత ఒత్తిడికి లోనౌతాము. అలాగాకుండా నలుగురితో/మన శ్రేయోభిలాషులతో, చర్చించి సమస్యలను పరిష్కరించుకోవాలి.

Y. Mallikarjun Rao
handwriting56@gmail.com
Ph: 9849546608

బాలల దస్తూరి నైపుణ్యం పెద్దల పుణ్యం - 2

రేపటి తరం నవ నవోన్మేషితంగా రంగుల హరివిల్లులో విహరించాలంటే నేటి బాలల కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సరైన విషయ పరిజ్ఞానంపై దృష్టిపెట్టి, బలబాలికల విద్య, మానసిక వికాసం, సామాజిక పెరుగుదలకు ఉపకరించేలా నిత్యం వారికి శిక్షణ ఇవ్వాలి. దస్తూరి మెరుగుదల నూటికి నూరుశాతం ప్రతి బాలబాలికల హక్కు దస్తూరిని ఒక సబ్జెక్ట్‌గా పరిగణిస్తే నేర్పడం కష్టమవుతుంది. ఇదొక స్కిల్.

నాలుగైదేళ్ల ప్రాయంలో అప్పుడే జీవితంలో మొట్టమొదటిసారిగా అక్షరమాల రాయడం అభ్యసించే బాలబాలికల దస్తూరిలో పెద్దగా తేడాలుండవు. ఇలా...

అదే విద్యార్థులు క్రమేపీ అభ్యసిస్తూ మూడు, నాలుగేళ్ల తరువాత వారు రాసే పద్ధతిలో మార్పులు చోటుచేసుకుంటాయి. ఇలా...

ఇందుకు ప్రధాన కారణం మెదడు, చేతి మధ్య సమన్వయం.

మొదటి దశ

చేతి రాత స్పష్టత శాతం మెదడుకు, చేతికి ఎంతటి సమన్వయం ఉందనే దానిమీదే ఆధారపడి ఉంటుంది. అంటే పెద్దలు రాసే అక్షరం సరైన ఆకారంలో కాస్త పెద్దదిగా, పుష్టిగా ఉండేలా జాగ్రత్త పడాలి. అదిరాసే దిశను విద్యార్థులు గమనించేలా చూడాలి. బాలబాలికలు రాయడం మొదలుపెట్టకముందే ఆ అక్షరాన్ని గురించి వివరించాలి.

రెండో దశ

పెద్దలు అక్షరాన్ని బోర్డు మీదో, పలకమీదో రాసిన క్షణం వారు అక్షరాన్ని ఆవహించినట్లో, అందులోకి పరకాయ ప్రవేశం చేసినట్లో హావభావాలుండాలి. అప్పుడే చిన్నారులు ఆయా అక్షరాల ఆకారాలను పూర్తిగా మనసుకు ఎక్కించుకుంటారు.

మూడోదశ

అక్షరం మనసులో ముద్రవేసుకున్న తరువాత మెదడు నుంచి కండరాల ద్వారా ప్రయాణించి వేలికొసలకు చేరుకుంటుంది. ఇంతవరకూ చాలామంది విద్యార్థులకు ఒకేవిధమైన ప్రక్రియ జరుగుతుంది. వేలికొసల్లోంచి పెన్సిల్ లేదా బలపం ద్వారా బయటపడే పరిణామంలోనే అక్షరాల స్పష్టతతో తేడాలు చోటుచేసుకుంటాయి. చేతికండరాలను దైనందిక కార్యక్రమాల్లో ఎవరు అత్యంత సునాయాసంగా కుడివైపుకు, ఎడమవైపుకు కదిలించగలరో వారి చేతిరాత అందంగా, స్పష్టంగా ఉన్నట్లనిపిస్తుంది. ఎందుకంటే అక్షరాన్ని తయారుచేసే గీత ఎలాంటి ఒడిదుడుకులూ లేకుండా సాగిపోవడంతో అది అందంగా ముస్తాబవుతుంది.

నాలుగు నుంచి ఏడేళ్ల బాలబాలికలను పెంచే క్రమంలో తల్లిదండ్రులు, పాఠశాలలో ఉపాధ్యాయులు బాలల చేతి కండరాల సున్నితమైన కదలికల విషయంలో పలు అభ్యాసాలు చేయించాలి. ఎక్కడైతే బాలలు వారివారి చిన్నచిన్న పనులకు తల్లిదండ్రులపై ఆధారపడకుండా వారే చేసుకుంటూ జీవనశైలిని గడుపుతారో, వారి మానసిక, సామాజిక అవగాహనతోపాటు చేతికండరాల మధ్య సమన్వయం అభివృద్ధి చెంది మెదడు నుంచి ప్రసరించిన అందమైన అక్షరం అంతే అందంగా పలకమీదో, కాగితంమీదో రూపుదిద్దుకుంటుంది.

చేతిరాత కండరాల కదలికల అభ్యాసాలు

- బంకమట్టితో రకరకాల చక్రాలు, బొమ్మల ఆకారాలను పిల్లలచేత చేయించడం(మార్కెట్లో లభ్యమయ్యే 'క్లే' దీనికి ప్రత్యామ్నాయమే.)
- పాత దినపత్రికలు రెండు చేతులతో చింపించడం
- బూట్లు లేసులు విప్పడం, తిరిగి కట్టడం, బొత్తాములు విడదీయడం, తిరిగి పెట్టడం..
- సీసాల మూతలు పెట్టడం, తీయడానికి చేతిని కుడివైపుకు, ఎడమవైపుకు తిప్పే ఎక్కువ మరలున్నవి ఎంచుకొని వారిచేత చేయించడం
- వెడల్పాటి కంచంలో ఇసుక పోసి అందులో పిల్లల చూపుడువేలుతో రకరకాల గీతలు గీయించడం
- ఒక్కొక్క రంగుకు 20 చొప్పున రెండు మూడు రంగుల పూసలను ఒకే సీసాలో పోసి, అందులోంచి మీరు చెప్పిన రంగు పూసలను పిల్లల బొటనవేలు, చూపుడు వేలు ఉపయోగించి తీసేలా చేయడం.
- శీతల పానీయాలు తాగడానికి ఉపయోగించే స్ట్రాలో ఒకవైపు నుంచి మరోవైపుకు వచ్చేలా దారాన్ని గుచ్చడం.
- కొన్ని నాణాలను నేలమీద పరిచి వాటిని అక్కడికక్కడే రెండు, మూడుసార్లు వెనక్కి తిప్పించడం.



ఎటువంటి విద్యార్థుల్లో ఈ విధమైన ప్రవర్తన కనిపిస్తుంది?

క్లాసులో వెనబడిన విద్యార్థులే ఈ విధంగా ప్రవరిస్తారు. వీరు లోలోపల నరకం అనుభవిస్తూ ఉంటారు. ఆత్మనూన్యతా భావానికి గురవుతారు. ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్లు ఉంటారు. వీరిలో బడికి సెలవులు వచ్చినప్పుడు తప్ప, మిగతారోజుల్లో ఎప్పుడూ ఆనందం కనిపించదు. తోటి విద్యార్థులతో కలిసి ఆటలాడుకోవడానికికూడా అంత ఆసక్తి కనపరచరు. వీలైనప్పుడల్లా బడి మానేయడానికి శతవిధాలా ప్రయత్నిస్తారు. ఎప్పుడూ భయం భయంగా ఉంటారు. ముఖ్యంగా వీరు విద్యలో ఎప్పటికీ కూడా వెనకబడినవారిలానే ఉంటారు.

ఇలా ఎందుకు జరుగుతుంది?

ఇటువంటి విద్యార్థులు ఇలా చేయడానికి కారణం.. వీరిపై



రాజు: నేనొక కంప్లైంట్ ఇవ్వాలి...

అధికారి: దానికో బాక్స్ ఉందిగా...

రాజు: అది కనిపించడం లేదనేదే నా కంప్లైంట్!



వరుణ్: భయం అన్న పదమే నాకు తెలియదు...

కిరణ్: డిక్షనరీ చూడు తెలుస్తుంది



ఉపాధ్యాయుని ప్రభావం, తోటివిద్యార్థుల ప్రభావం, తల్లిదండ్రుల ప్రభావం ఎక్కువగా ఉంటాయి.

ఉపాధ్యాయుల ప్రభావం

కొంతమంది ఉపాధ్యాయులు తరగతి గదిలో కఠినంగా వ్యవహరిస్తారు. తమ ఆదేశాలను మీరిన విద్యార్థులను వీరు తరచుగా దండిస్తుంటారు. ఇతర విద్యార్థుల ముందు వీరిని అవమానిస్తూ ఉంటారు. ఇలాంటి చర్యల వల్ల చదువులో వెనకబడిన విద్యార్థికి ఉపాధ్యాయునిపై భయం పెరుగుతుంది. పాఠాలన్నా, బడి అన్నా పాఠశాల అన్నా, ఒక భయంతో కూడిన విరక్తి కలుగుతుంది. మరోపక్క దండిస్తారనే ఆందోళన వల్ల చదివిన పాఠం పూర్తిగా ఆకళింపు చేసుకోలేకపోతారు. ఇది నిత్యకృత్యంగా మారడంతో ప్రతిరోజూ బడికి వెళ్లకుండా ఉండటానికి శతధా ప్రయత్నిస్తాడు.

తోటి విద్యార్థుల ప్రభావం

క్లాసులో వెనకబడ్డ విద్యార్థి ఇంకా వెనకబడటానికి కూర్చుంటారు. వీరు ఒంటరితనాన్ని అనుభవిస్తారు. అందువల్ల క్లాసుకి రావాలంటే వీరికి చిన్నతనంగా ఉంటుంది. ఉపాధ్యాయుడు చెప్పే పాఠాలను కూడా అంత ఆసక్తిగా వీరు వినరు.

ఉపాధ్యాయుని పాత్ర

క్లాసులో విద్యార్థులందరికీ రోల్‌మోడల్‌గా ఉండేవిధంగా ఉపాధ్యాయుడు వ్యవహరించాలి.

బట్టీపట్టే విధానాన్ని కాకుండా, విద్యార్థులందరికీ అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలి.

ఉపాధ్యాయుని యొక్క బోధనా విధానం క్లాసురూమ్‌లోని విద్యార్థులందరినీ ఆకట్టుకునేవిధంగా ఉండాలి.

విద్యార్థులు ప్రశ్న –జవాబులను బట్టీ పట్టకుండా సొంతంగా ప్రశ్నలకు జవాబులను తయారు చేసుకునే సృజనాత్మకతను వారిలో పెంపొందించాలి.

తరగతి గదిలో వెనకబడి ఉండే విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించడం కంటే వారితో స్నేహపూర్వకంగా మెసలి, వారి సమస్యల్ని అర్థం చేసుకొని, వారి అవసరాలను తీర్చగలగాలి.



తల్లిదండ్రుల ప్రభావం

ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు నిరక్షరాస్యులుగా ఉంటారు. అందువల్ల తమ పిల్లలు విద్యలో ఎలా ఉన్నారనే విషయంపై పెద్దగా దృష్టి సారించరు. బడి ద్వారా పిల్లవాడు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించలేకపోతారు, దీని వల్ల అవసరమైతే దండించి మరీ పిల్లవాడిని బడికి పంపుతారు. దీని వల్ల పిల్లలు అన్నిరకాలుగా కుంగిపోవడంతోపాటు పూర్తిగా ఆత్మనూన్యతలో కూరుకుపోతాడు.

ఇలా తరగతి గదిలో వెనకబడి, ఆ మేరకు బడికి దూరం అవుతున్న విద్యార్థి భవితను తిరిగి పట్టాలు ఎక్కించాలంటే ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు దానికితోడు తల్లిదండ్రులు సైతం తమవంతు ప్రయత్నించాలి. అయితే ఉపాధ్యాయుని పాత్రే ఎక్కువగా ఉంటుంది.

తోటివిద్యార్థులు కూడా కారణమే. క్లాసులో ప్రతిరోజూ పాఠాలు చదువుకొని వచ్చి, ఉపాధ్యాయులు మన్ననలు పొందే విద్యార్థులకు, చదువురాని విద్యార్థుల పట్ల చులకన భావం ఉంటుంది.ఆటల్లో వీరిని కలుపుకోరు. మిగతా అన్ని విషయాల్లో వీరిని చిన్నచూపు చూస్తారు. వీరితో అంతగా స్నేహం చేయరు. అందువల్ల ఈ వెనకబడి ఉన్న విద్యార్థులు క్లాస్‌రూమ్‌లో కూడా వెనకవరసల్లో

విద్యార్థులతో తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ వారిపిల్లల గురించి వారికి తగిన మార్గదర్శనం చేయాలి.

ఉపాధ్యాయుడు ఆసక్తికరంగా పాఠాలను బోధించినప్పుడు, విద్యార్థులు కూడా ఆసక్తిగా వింటారు, చురుకుగా ఉంటారు. స్కూళ్లు మానేద్దామనే ఊసే వారిలో ఉండదు.

జి మధుసూదనరావు

రాము: నేను ఏడాదికోసారి రక్తదానం చేస్తా తెలుసా?

భాస్కర్: అంతేనా! నేనైతే రోజూ చేస్తా...

రాము: అదెలా?

భాస్కర్: దోమలకి



ధర్మారావు: మీరు ఆస్తికులా, నాస్తికులా?

అప్పారావు: నాకు ఆస్తి లేదు నాస్తికుణ్నే!



అజేయ కుమార్ బాబు
లెక్చరర్, DIET, కర్నూలు

వైకల్యం అభ్యాసంలో వైఫల్యం

శిశు సంపూర్ణ వికాసమే విద్యా లక్ష్యం. వికాసం శారీరక, మానసిక, ఉద్వేగ, సాంఘిక నైతిక అంశాల ద్వారా పురోగమించాలి. పరిపూర్ణ వికాసాన్ని సాధించడానికి విద్య ఒక సాధనం. వికాస సాధనం విద్యే.

విద్యార్థులు – విద్యా అభ్యసన విధానాలు

1. విజువల్ లెర్నర్స్. 2. ఆడిటరీ లెర్నర్స్ 3. కైనస్థిటిక్ లెర్నర్స్. శ్రవణ, దృశ్య అభ్యసనలతోపాటు కండర కదలికలు అభ్యసనంలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తాయి. చలన సంబంధితమైన రాయడం, గీయడం, నిర్మించడం, సేకరించడం, ప్రదర్శించడం, ప్రయోగాలు, ప్రాజెక్టులు మొదలగు కృత్యాలు అనుభవాలను, అనుభూతిని మిగులుస్తాయి. అనుభవమే అభ్యసనం కదా! కృత్య ప్రధానమైన అభ్యసన రీతిలో కండరాల సమన్వయ లోపం అభ్యసనానికి అవరోధంగా, భవిష్యత్తుకు అంధకారంగా నిలుస్తుంది. పోలియో తరువాత 'సెరిబ్రల్ పాల్సీ' సమస్య ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో తీవ్ర సమస్యగా మారుతోంది. దీనిపై అందరికీ అవగాహన ఎంతో అవసరం.

కొన్ని సందర్భాల్లో నాడీ సంబంధ అపసవ్యతల వల్ల చలనశక్తిలో లోపాలు చోటుచేసుకుంటాయి. ఇవి పుట్టుకతోగానీ, ప్రమాదాల వల్ల, అంటువ్యాధులు, పోలియో వంటివాటి వల్ల సంభవించవచ్చు. దీనివల్ల చలనశక్తి సంబంధిత అసౌకర్యం ఏర్పడుతుంది. దీన్ని చలన వైకల్యం అని కూడా అంటారు. విద్య, అభ్యసన కార్యక్రమాలకు ఇది అవరోధంగా నిలుస్తుంది.

సెరిబ్రల్ పాల్సీ (నాడీకండర చలన వైకల్యం) అనగా సెరిబ్రల్... అంటే మెదడులోని భాగం, పాల్సీ అంటే శారీరక సమస్య లేదా లోపం... అనగా కండరాల మధ్య సమన్వయం లేకపోవడం. నాడీ ముఖ్యకేంద్రమైన మెదడుకు గట్టి దెబ్బ తగలడం వల్ల కనిపించే లక్షణం. స్పాస్టిక్ అనే మాటకు వైద్యశాస్త్ర సంబంధిత పేరు 'సెరిబ్రల్ పాల్సీ'. ఈ పాక్షిక పక్షవాతం, ఒకరకమైన నాడీ సంబంధిత బలహీనత తరువాత చలన సంబంధిత సమస్యను ఎదుర్కొంటారు. సెరిబ్రల్ పాల్సీని పుట్టుకతో సంభవించే అపసామాన్యతగా 'చైల్డ్ న్యూరో' గుర్తించింది. ఒకక్లిష్టతరమైన నాడీకండర అశక్తతగా దీనిని నిర్వచించారు.

ఈ లక్షణాల్లో కొన్నింటిని మనం గమనించవచ్చు.

- పాలు తాగడంలో, శ్వాసపీల్చడంలో ఇబ్బంది
- కండరాల నియంత్రణ లోపం, శారీరక కదలికలను నియంత్రించలేకపోవడం
- కండరాల బిగువు, ఈడ్పు, కదలికల్లో సమస్యలు ఎదుర్కొనడం
- కాళ్లు కత్తెరపడడం
- చొంగ కార్చడం, మూర్ఛలకు గురికావడం
- కాల్లు మడవడం, చాచడం చేయలేకపోవడం
- చెవి, కళ్లు, భాష, స్పర్శలకు సంబంధించిన గ్రహణశక్తి సమస్యలు.
- బోర్లాపడడం, పాకడం మొదలైన చలనాత్మక ప్రవర్తనలు సాధారణ సమయంలో కంటే ఆలస్యంగా జరగడం

- పిల్లల్లో భాషణ అపసవ్యతలు సర్వసాధారణం.
- భయం, అనాదరణ, భద్రతారాహిత్య సమస్యలు ఎక్కువ.
- వ్యక్తుల మీద ఆధారపడడం వల్ల న్యూన్యతాభావన కలుగుతుంది.
- మానసిక, ఉద్వేగ సమస్యల కారణంగా సాంఘిక సమస్యలు ఎదుర్కొనాల్సి రావడం.
- చలన అసౌకర్యం వల్ల ఇతరులలో సానుభూతితో ఆత్మాభిమాన సమస్య.
- అభ్యసనంలో ఇతర సాధారణ పిల్లల కంటే వెనకబాటు సమస్య, చదువుపట్ల అనాసక్తి, అభ్యసన స్థాయి తక్కువగా ఉంటుంది.
- అమూర్తభావనల అవగాహన లోపం, ముఖ్యంగా గణితభావనల అవగాహనాలోపం.

సమస్య ఏమిటి?

ఈ సమస్య పోలియో వ్యాధిని పోలినట్లుగా కనిపిస్తుంది. పోలియో అనేది వైరస్ ద్వారా వ్యాపించే వ్యాధి. కానీ సెరిబ్రల్‌పాల్సీ నాడీ సంబంధమైన వ్యాధి. అంటు వ్యాధి కాదు. వైరస్, బ్యాక్టీరియా వంటి సూక్ష్మక్రిముల కారణంగా సంక్రమించేది కాదు. ప్రధానంగా తల్లిగర్భంలో ఉన్నప్పుడో, కాన్పు సమయంలో లేదా ప్రసవానంతరం బిడ్డ మెదడులోని కీలక కేంద్రాలు, అందులోనూ కండరాల కదలికలను నియంత్రించే మెదడు భాగాలు దెబ్బతినడం దీనికి మూలం. ఫలితంగా కాళ్లు వంకర తిరిగిపోవడం, చేతులు, వేళ్లు స్వాధీనంలో లేకపోవడం, కదలికలు కష్టమై అంగవైకల్యానికి గురవుతారు. ఈ పాక్షిక పక్షవాతం కారణంగా 1. చలన సమస్యలను, 2. బుద్ధి, అవగాహన వికాస సమస్యలు ఎదుర్కొనాల్సి వస్తుంది. పాక్షిక పక్షవాతం అనేది వంశపారంపర్యంగా వచ్చే సమస్య కాదు, అంటువ్యాధి కాదు, వయసుతో పెరిగేది కాదు. ప్రాణాంతకం కాదు, సంపూర్ణ చికిత్స లేదు. అలా అని దానంతటదే తగ్గేది కాదు. పూజలు, మంత్రాలతో దూరం చేయలేం.

మెదడు - కండర సమన్వయ లోపం

ఒక వస్తువును చేతిలోనికి తీసుకోవాలంటే అనేక చర్యల ఫలితమే. ముందు చేతివేళ్లు కండరాల సమన్వయంతో కదులుతూ ముందుకు సాగాలి. చేతివేళ్లు తీసుకోవాల్సిన వస్తువు వద్దకు వెళ్లాలి. అవి వస్తువును పట్టుకోవాలి. వెంటనే చేతివేళ్లు బిగువుగా మారి, వస్తువును పైకి లేపి, తిరిగి వెనక్కి రావాలి. ఇలా ప్రతి కదలికా, ప్రతి పనీ కండరాల సమన్వయంతో జరుగుతాయి. ఇందుకోసం మెదడులోని కొన్ని కీలక కేంద్రాల్లో ఎప్పుడు బిగువుగా మారాలి, ఎప్పుడు వదలాలి, ఎప్పుడు కదలికలన్నది నియంత్రించాల్సిన వ్యవస్థ మెదడు. మెదడు భాగాలు దెబ్బతినడం వల్ల ఆయా కండరాలకు ఆదేశాలను పంపించే వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుంది. ఫలితంగా కండరాల కదలికలో అసహజంగా అస్తవ్యస్తంగా, అనియంత్రితంగా తయారవుతాయి. క్రమేపీ కండరాలు బిగుసుకుపోవడం, చేతుల వేళ్లు ముడుచుకుపోవడం ఇలా ఎన్నో వైకల్య లక్షణాలు చోటుచేసుకుంటాయి.

గుర్తించడం ఎలా?

- మూడు నెలలలోపే బిడ్డ కదలికల్లో మరీ అసహజంగా ఉండడం.
- బిడ్డ చూడడానికి బాగానే ఉన్నప్పటికీ మెడ నిలబెట్టడం, కూర్చోవడం, నిలబడడం, నడవడం వంటి శారీరక వికాసాలు ఆలస్యమవుతాయి.
- బిడ్డ పుట్టగానే ఏడవకపోవడం కీలక సమస్యకు సంకేతం.
- పిల్లల్లో పాలు తాగడం, మింగటం, మాటలు కష్టంగా ఉండవచ్చు.
- కండరాలు బలంగా ముడుచుకోవడం, జర్కుతో కూడిన అసహజమైన కదలికలు.
- ప్రసవానంతరం, ఫిట్స్, మూర్ఛలు, సిపి సమస్యల కారణం కావొచ్చు.

6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో సిపి గుర్తించే పట్టిక

- శారీరక కండరాలు బిగుసుకొని ఉన్నట్లుగా ఉన్నాయా?
- తల, కాళ్లు, చేతులు, కళ్లు తమకు తెలియకుండానే చలనం కలిగి ఉన్నవా?
- లేదా బలహీనమైన కండరాల నియంత్రణ కలిగి ఉన్నారా?
- నడుస్తున్నప్పుడు, నిలబడినప్పుడు తనకు తెలియకుండానే నియంత్రణ కోల్పోతున్నారా?
- గాలి పీల్చుకోవడంలో ఏవైనా సమస్యలు కలిగి ఉన్నారా?
- నడుస్తున్నప్పుడు కాళ్లు, చేతులు పీకుతున్నాయా?
- వినడంలో, చూడడంలో, మాట్లాడడంలో, స్పర్శలో సమస్యలు ఎదుర్కొంటున్నారా?
- తరచుగా చొంగ కార్చుకుంటున్నారా?
- మోకాళ్లు, మోచేతులు వంచలేకపోతున్నారా?
- వయసుకు తగిన శారీరక పెరుగుదలను కలిగి ఉన్నారా?
- తీవ్ర కోపం, పళ్లు కొరడం, తనకు తానుగా గాయపరుచుకోవడం వంటి పనులు చేస్తున్నారా?

పై వాటిలో ఏవైనా నాలుగు లేదా ఐదింటికి అవును అనే సమాధానం వస్తే సెరిబ్రల్ పాల్సీ ఉన్నవారిగా గుర్తించవచ్చు.

మస్తిష్క పక్షవాతం అనేది బహుళాత్మక నాడీమండల లోపం. ఈ లోపం వల్ల ఇంద్రియ, చలన, భాష, ప్రత్యక్ష, మానసిక, సాంఘిక నడీ సమస్యలుంటాయి. ఈ సమస్యలు మెదడు దెబ్బ తగిలిన ప్రదేశాన్ని బట్టి, దాని తీవ్రతను బట్టి ఈ లోపం స్వల్పంగాను, కొందరిలో మధ్యస్తంగాను లేదా తీవ్రంగానూ, మరీ తీవ్రంగానూ ఉంటుంది.

శిశువు మెదడు ఎదుగుదల తల్లిగర్భంలోనే ఆరంభమై, పుట్టిన తరువాత దాదాపు 3 సంవత్సరాల వరకు సాగుతుంది. ఇలా గర్భంలో పెరుగుతున్నప్పుడే దీని ప్రభావాలు కనిపించవచ్చు.

చికిత్స ఎలా?

సెంట్రల్ పాల్సీ వ్యాధిని పూర్తిగా నయంచేసి, వారిని చక్కని ఆరోగ్యవంతులుగా మార్చలేకపోవచ్చు. కానీ సమస్యను గుర్తించి తగిన సంరక్షణ చర్యల వల్ల స్వతంత్రులుగా చక్కగా ఎదగడానికి సహాయపడుతుంది. తగిన కాలిపర్స్ అమర్చడం వల్ల కూర్చోవడం, నడవడాన్ని ప్రతిదశలోనూ మెరుగుపరచవచ్చు. ఫిజియోథెరపీ, మసాజ్, సర్జరీ, శిక్షణా కార్యక్రమాలను కొనసాగించడం ద్వారా సమస్యను అధిగమించే అవకాశముంది.

అభ్యసన సంసిద్ధత

సెరిబ్రల్ పాల్సీ బాధితుల్లో శారీరక కదలికలు కష్టం తప్పించి, చాలా మందిలో తెలివితేటలు బాగానే ఉంటాయి. చేతివేళ్ల కదలికలను అభివృద్ధి పరచడం ద్వారా రాతపరమైన సమస్యలు అధిగమించవచ్చు.

భాషా సంసిద్ధత

- స్కూలు, క్లాస్, కుటుంబ సాధారణ విషయాలను సంభాషించడం
- ధ్వనులను అనుకరించడం
- కథలు, జోక్స్, పొడుపు కథలు చెప్పించడం
- నటన, అనుకరణ, పేర్లు పిలవడం, అంత్యప్రాస గీతాలు
- అక్షరాలను పునరుచ్ఛరించడం ద్వారా నిరంతర అభ్యసనాలు, భాషాభివృద్ధి సాధనాంశాలుగా ఉపకరిస్తాయి.

లేఖన సంసిద్ధత

- ఔట్‌లైన్ లోపల రంగులు నింపే ప్రయత్నం చేయడం
- చుక్కలను కలుపుతూ చిత్రాలను గీయడంలో ప్రోత్సహించడం
- నమూనాలు, ఆకారాలను అనుకరిస్తూ గీయడంలో కృత్యాల రూపకల్పన.
- వంకరటింకరగా గీతలు గీయడం, వివిధ ఆకృతులను గీయడంలో అభ్యసనాలు చేయడం
- ట్రేసింగ్ పేపర్‌ను నమూనాగా చిత్రంపై ఉంచి చిత్రాలను గీయడం
- కార్బన్ పేపర్ ఉపయోగిస్తూ చిత్రాలను గీస్తూ చేతవేళ్ల నైపుణ్యాన్ని అభివృద్ధి పరచడం.





సహాయ అనుకూల పరికరాలు

- పెన్/పెన్సిల్ గ్రిప్ కొరకు, పి.వి.సి ట్యూబ్ తొడుగు, అదేవిధంగా మార్కెట్లో దొరికే పెన్సిల్ గ్రిప్పర్స్ వాడడం
- చేతివేళ్ల సమస్యను బట్టి అవసరమైన ఉపకరణాలను అనుసంధానిస్తూ లేఖన సమర్థతను పెంపొందించవచ్చు.

భాషాభివృద్ధి

సెరిబ్రల్ పాల్సీ బాధితుల్లో ముఖంలోని కండరాల మధ్య సమన్వయం దెబ్బతినడం వల్ల ముఖ కవళికలు భిన్నంగా ఉండవచ్చు. ఉచ్చారణ లోపాలు కనిపించవచ్చు. వలు ప్రయత్నాల ద్వారా భాషాభివృద్ధి సమస్యను అధిగమించవచ్చు.

తల్లి: దీపా! రమ్య తిడితే తిట్లాలిగానీ ఎందుకు కొట్టావ్!

దీప: ఆ అమ్మాయికి చెప్పుడు మరి ఏం చేయనూ!

ప్రాథమిక పాఠశాలల అక్టోబర్ సిలబస్

విషయం	1వ తరగతి	2వ తరగతి
తెలుగు	12. ఆట 13. మంచం 14. ఊయల	10. గువ్వకు ముక్కెర 11. ముత్యాల చెమ్మచెక్క
ఇంగ్లీష్	**1. Ammu and Her Friend at Her School**	**1. Snoopy Comes to School**
గణితం	10 నుండి 20 వరకు సంఖ్యలు (13)	తీసివేతలు (6) స్థానమార్పిడి తీసివేతలు (7)
పరిసరాల విజ్ఞానం	8. మన ఆహారం (10) • రోజూ తినే ఆహారం • నాకు ఇష్టమైన ఆహారం	9. మన ఆహారం (10) • ప్రత్యేక సందర్భాలలో తినే ఆహారం • మధ్యాహ్న భోజనం
శారీరక, ఆరోగ్య విద్య	Eating habits	Sources of food
సాంస్కృతిక-కళావిద్య	సాంస్కృతిక-కళావిద్య	సాంస్కృతిక-కళావిద్య
కంప్యూటర్-పని విద్య	**Input Device**	**Output Devices**
విలువల విద్య - జీవన నైపుణ్యాలు	5. సత్యం (సత్యమునే పలకడం)	5. నిజాయితీ

రాము: మీ అబ్బాయి
ఎందుకలా కుక్క మీద
కూర్చుని రాస్తున్నాడు?

సోము: వాళ్ల టీచర్ కుక్క
మీద వ్యాసం
రాయమంటేనూ!



సోమేష్: ఉత్తరం అంత
నెమ్మదిగా ఎందుకు
రాస్తున్నావ్?

రమేష్: మా తాతయ్య
వేగంగా చదవలేడు మరి!



3వ తరగతి	4వ తరగతి	5వ తరగతి
9. మన పండుగలు (8) • కాకుల లెక్క (1)	• తెలుగు సంవత్సరాలు (వ్యాసం)	9. సీతాకోకచిలుకలు (గేయకథ) • ఎండ (గేయం) 10. నీడ ఖరీదు (కథ)
1. Deepavali	4.The Unlucky Face Superstitions	4. A Big Surprise
కూడిక, తీసివేతల ఉపయోగం (7) గుణకారం (2)	• సమానభాగాలు-సమాన సమూహాలు	• ఆవరణలు-ప్రహరీలు-2 • మ్యాపులు - మార్గాలు
5.మనఆహారం 12.మానవుని జీవన క్రమంలో వచ్చిన మార్పులు	6. దారి తెలుసుకుందామా?	8. నది- జీవన విధానం
Combative skills and actions	Basics of food storage and hygiene	Track and field events
సాంస్కృతిక-కళావిద్య	సాంస్కృతిక-కళావిద్య	సాంస్కృతిక-కళావిద్య
Care and Protection	**System Unit**	**System Unit**
5.సత్యం (అబద్ధం ఆడకుండుట)	5. సమయపాలన	5. నీతి నిజాయితీ

రాజు: సినిమాకి
పుస్తకాలెందుకు తెచ్చావ్?
శ్రీను: టైం వృథా చేయకుండా
ఇంటర్వెల్‌లో
చదువుకుందామని...!

తల్లి: ఒరేయ్ టింకూ!
తమ్ముడు ఎందుకు
ఏడుస్తున్నాడో చూడు..
టింకూ: ఉండమ్మా! వాడి
చాక్లెట్లు నాకు
దొరికాయ్... తిన్నాక
చూస్తా!



ఉన్నత పాఠశాలల అక్టోబర్ సిలబస్

విషయం	6వ తరగతి	7వ తరగతి
తెలుగు (ప్రథమ భాష)	8. మేముసైతం (9) 9. సోమనాద్రి (ఉపవాచకం) (3)	10. ఏడు చేతుల రాకాసి చెట్టు (ఉపవాచకం) (3)
హిందీ (ద్వితీయ భాష)		
ఆంగ్లము (తృతీయ భాష)	***Reading***: The Old Man's Advice ***Poem:*** A Non-sense Rhyme ***Extensive Reading:*** The King and the Beggar	***Reading***: Tenali Paints a Horse ***Poem:*** I Dear Mum ***Extensive Reading:*** The Emperor's New Clothes
గణితం	7. భిన్నాలు - దశాంశ భిన్నాలు (12)	6. నిష్పత్తి - ఉపయోగాలు (12)
భౌతిక, రసాయన శాస్త్రం జీవశాస్త్రం	8. దారాల నుంచి దుస్తుల దాకా (11)	8. గాలి పవనాలు - తుఫాను (12)
సాంఘీక శాస్త్రం	11. మొదటి సామ్రాజ్యాలు (6) 12. ప్రజాస్వామ్య ప్రభుత్వం (6)	12. రవాణా వ్యవస్థ - ప్రాధాన్యత (6)
సాంస్కృతిక - కళా విద్య	సాంస్కృతిక - కళా విద్య	సాంస్కృతిక - కళా విద్య
శారీరక, ఆరోగ్య విద్య	Importance of Yoga	Environmental pollution and health
కంప్యూటర్ - పని విద్య	**Introduction to Microsoft Windows**	**Organizing Files and Folders**
విలువల విద్య - జీవన నైపుణ్యాలు	భావప్రసార నైపుణ్యాలు	లక్ష్యం ప్రణాళిక

8వ తరగతి	9వ తరగతి	10వ తరగతి
7. అజంతా చిత్రాలు ఉపవాచకం : 4. మధుపర్కాలు	7. ససేమిరా	పద్య భాగం : 6. ఓరుగల్లు (గేయకవిత) గద్య భాగం : 6. రంగస్థలంపై సమయస్ఫూర్తి (హాస్యరస ప్రధాన వ్యాసం) (35-44వ పేజీ వరకు)
Unit – 4 A. The Fun They Had B. Preteen Pretext (Poem)	**Unit – 4** A. What Is Man Without the Beasts?	***Prose:*** Unit-7 Dancing On ***Poem:*** A story that can be true ***Non-Detail:*** 4. All that glitters is not gold ***Work Book:*** Unit – VIII
• పౌనఃపున్య విభజన పట్టికలు, రేఖాచిత్రాలు • జ్యామితీయ భావనలు	• త్రిభుజాలు • చతుర్భుజాలు	వైశ్లేషిక రేఖాగణితం
ధ్వని	పరమాణువుతో ఏముంది	ఆధునిక భౌతిక శాస్త్రం, ద్రావణాలు
జీవవైవిధ్యం- సంరక్షణ	జ్ఞానేంద్రియాలు	ప్రత్యుత్పత్తి (3.1-3.4) HIV-AIDS (4.1-4.7)
జీవావరణం పారిశ్రామికీకరణ, సామాజిక మార్పు	ద్రవ్యం, బ్యాంకింగ్ జీవనాధారం- సాంకేతిక విజ్ఞాన ప్రభావం	**భూగోళశాస్త్రం:** యూనిట్ - I - 10, 11 పాఠాలు **చరిత్ర:** యూనిట్ - V **పౌరశాస్త్రం:** యూనిట్ - IV 1.1 నుండి 1.6 వరకు, 2.1 మరియు 2.2
సాంస్కృతిక - కళా విద్య	సాంస్కృతిక - కళా విద్య	సాంస్కృతిక - కళా విద్య
Seeding banking	Yoga – Importance of	We and Our Environment
Organizing Files and Folders	**Inserting and Modifying**	**Microsoft Excel Creating and Revising Formulas**
సృజనాత్మకత	భావోద్వేగ నియంత్రణ	స్వయం నిర్ణయాధికారం

విద్యా సాధనకు ఏకాగ్రతే సోపానం

- ఎ.వి సత్యనారాయణ.

ఆధునిక భారతీయ పున:నిర్మాణంలో ఉపాధ్యాయులదే బృహత్తర పాత్ర. చిన్నారులను తీర్చిదిద్దే కార్యాచరణ కార్యక్రమం ఇంట్లో తల్లిదండ్రుల నుంచి, పాఠశాలలో ఉపాధ్యాయుల నుంచి ప్రారంభమై, చివరికి వారు రాజకీయ, పరిపాలనా తదితర రంగాల్లో మానవీయ దృక్పథంతో విధులు నిర్వహించడంలో ప్రతిబింబిస్తాయి. ఉపాధ్యాయుడు ఒక సాధారణ ఉద్యోగిలా కాకుండా, బృహత్తరమైన జాతి నిర్మాణ బాధ్యతను నిర్వహిస్తున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. "విద్య మనిషిని మనిషిగా మారుస్తుంద"నే వివేకానందుని వాక్కును నిజం చేయాలి. మనిషిలో బుద్ధిని వికసింపజేయడమే విద్య పరమార్థం అయినప్పుడు ఆ విద్యను అందించడంలో ఉపాధ్యాయుడు విద్యార్థికి చేరువ కావాలి.

మార్కులు, గ్రేడులపై దృష్టి

ఉపాధ్యాయుడు పిల్లల్లో పఠనాశక్తిని, సృజనాత్మకతను పెంపొందించకుండా, కేవలం విషయాలను కంఠస్థం చేయించి వారి మార్కులను, గ్రేడులను ఉత్పత్తి చేసే యంత్రాలుగా తయారుచేయడం వల్ల ప్రయోజనం లేదు. ఇలాంటి విద్య వల్ల విద్యార్థినీవిద్యార్థుల్లో పూర్తిగా సృజనాత్మకత లోపించి పౌరులుగా ఎదిగిన తరువాత కూడా జీవితంలో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించుకోలేని స్థితికి వస్తారు. అలాగే తల్లిదండ్రులు కూడా తమ దృష్టి అంతా తమ పిల్లలు సాధించే మార్కులు, గ్రేడ్లు, ర్యాంకులపైనే పెడుతున్నారు. అంతేగాకుండా వారు తమ స్వశక్తితో ప్రయత్నించి తీర్చుకోలేని కోరికలను పిల్లల ద్వారా(ఉదా: డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఎఎస్ ఆఫీసర్లు కావాలనే కోరికలు) తీర్చుకోవాలని ప్రయత్నిస్తుండడంతో పిల్లల్లో మానసిక ఒత్తిడి పెరిగి, ఆ కోర్కెలను సాధించలేక చివరికి ఆత్మహత్యకు పాల్పడడం కూడా చూస్తున్నాం.

సహజంగానే విద్యార్థులు తాము చదివిన విషయాలను ఎంతవరకు అవగాహన చేసుకున్నారో తెలుసుకోవడానికి ఉపయోగించే ఒకే ఒక కొలబద్ధ 'పరీక్షలు' అన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ పరీక్షలు విద్యార్థుల్లో అనారోగ్యకరమైన పోటీని పెంచి వారిలో భయం, ఒత్తిడులను పెంచి, చదివిన దానిపై సరైన అవగాహన లేకుండా పోతున్నదని విద్యావేత్తలు వాపోతున్నారు.



ఏకాగ్రత ముఖ్యం

పూర్వకాలంలో విద్యార్థులు వాతావరణ కాలుష్యానికి, భావ కాలుష్యానికి దూరంగా గురుకులాల్లో విద్యను అభ్యసించేవారు. అందువల్ల వారు శారీరకంగానూ, మానసికంగానూ ఆరోగ్యంగా ఉండేవారు. మనస్సు పూర్తిగా అధ్యయనంపైనే లగ్నం చేసేవారు. కానీ నేటితరంపై వాతావరణ కాలుష్యం కంటే భావ కాలుష్య ప్రభావం ఎక్కువగా ఉండడంతో మనస్సు విద్యపై ఏకాగ్రతను కుదర్చలేకపోతున్నది. దీనికి కూడా వీరిలో జ్ఞాపకశక్తి కూడా సన్నగిల్లుతోంది. కనుక మనస్సు మన ఆధీనంలో ఉంటే ఏకాగ్రతను సాధించడం అసాధ్యమేమీ కాదంటారు విజ్ఞానవేత్తలు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నట్లుగా "మనసుకు సరైన సూచనలిచ్చి, విషయాన్ని సరిగ్గా అర్థం చేసుకున్నప్పుడే విజయం సాధ్యం. అందుకు మనసును అదుపులో ఉంచుకోవడం తప్ప వేరేమార్గం లేదు.

స్వామి వివేకానంద పేర్కొన్నట్లుగా, ""... మన లక్ష్యాన్ని సాధించేవరకు ప్రతి విద్యార్థీ ఏకాగ్రతతో, ఏకనిష్టతో మనసును చదువుపై లగ్నంచేసి కృషిచేస్తే విజయం తప్పక వరిస్తుంది.

'నేను తెలివితక్కువ వాడిని, నాకు చదివింది గుర్తుండడం లేదు, నాకు చదువు రాదు, ఏకాగ్రత లేదు, జీవితంలో స్థిరపడలేను' వంటి ఆలోచనలతో చాలామంది చదువుకు దూరమవుతూ ఉంటారు. మధ్యలోనే చదువును ఆపేస్తుంటారు. మిగతావారంతా తమకన్నా గొప్పవారని, వారు బాగా చదువుతున్నారని భావిస్తుంటారు. ప్రపంచ మేధావులుగా కీర్తించబడ్డ కొంతమంది చరిత్రను చూస్తే ఈ భావన ఎంతో తప్పని వారికి అర్థమవుతుంది.

'నెపోలియన్ మొద్దబ్బాయిగా ముద్రవేయబడ్డాడు. థామస్ ఆల్వా ఎడిసన్ మట్టిబుర్రవాడిగా నిందింపబడ్డాడు. లూయిపాశ్చర్ తెలివితక్కువ దద్దమ్మగా అందరిచేత హేళన చేయబడ్డాడు. ఎల్లాప్రగడ సుబ్బారావు పాఠశాల స్థాయిలో రెండుసార్లు పరీక్షల్లో తప్పాడు. ఆర్నాల్డ్ చివరిదశలో అంధత్వం వచ్చిన తరువాత కూడా గొప్ప గ్రంథాలు రచించాడు. అందుకు కారణం వారు చేస్తున్న పనిలో ఏకాగ్రత కలిగి ఉండడమే కారణం. అదేవిధంగా విద్యార్థులు సైతం తామెంచుకున్న రంగమైనా, సబ్జెక్టయినా దానిపై మంచి ఏకాగ్రతను నిలపడం ద్వారా వారిని విజయం తప్పక వరిస్తుంది.

లక్ష్యంపై చిత్తశుద్ధి

మనం ఎంచుకున్న లక్ష్యం పట్ల చిత్తశుద్ధి, సాధించాలనే పట్టుదల, అలుపెరగని పరిశ్రమ... ఈ మూడు అంశాలు ఏ విద్యార్థిలో ఉంటాయో వారు తప్పక విజయం సాధిస్తారు. అలాగే చేసే పనిలో శరీరం, మనసును పూర్తిగా లగ్నం చేస్తూ నిజాయితీతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాన్ని తప్పకుండా సాధించగలం కూడా!

విషయంపై అవగాహన

అలాగే కేవలం తెలివితేటలు, చదువు పట్ల శ్రద్ధ, ఆసక్తి, గట్టి కృషి ఇవన్నీ విద్యార్థి ప్రగతికి ఒక ఎత్తయితే... అవగాహనతో ముందుకు సాగడమనేది మరో కీలకాంశం. కనుక ప్రతి విద్యార్థీ తాను చదవాల్సిన సబ్జెక్టును స్థూలంగా రెండుగా విభజించుకోవాలి. అందులో మొదటిది అధ్యయనం, రెండోది రాతపని. ముందుగా అత్యంత శ్రద్ధాసక్తులతో అధ్యయన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. తరువాతే రాతపనిలోకి దిగాలి. కానీ కొందరు విద్యార్థులు ఇందుకు భిన్నంగా ఏకకాలంలో రెండు పనులూ చేస్తూ 'రెంటికీ చెడ్డ రేవడిలా' తయారవుతారు. చదివేటప్పుడు పనివిభజన చేసుకొని చదవడం ద్వారా, విషయగ్రహణం తేలికవుతుంది. చదివింది గుర్తుంటుంది.



విషయంపై పట్టు అవసరం

ఏదైనా ఒక వ్యాసాన్ని పరీక్షల దృష్టిలో చదవాలని అనుకునేటప్పుడు ముందుగా ఆ వ్యాసాన్ని ఆసాంతం ఏకాగ్రతతో రెండుమూడుసార్లు చదవాలి. తరువాత ఆ వ్యాసాన్ని కొన్ని పేరాగ్రాఫ్‌లుగా విభజించుకోవాలి. ప్రతి పేరాగ్రాఫ్‌నూ అత్యంత సూక్ష్మబుద్ధితో, అకుంఠిత దీక్షతో చదవాలి. అందులోని ముఖ్యాంశాల్ని అప్పుడప్పుడు జ్ఞప్తికి తెచ్చుకుంటూ ఆ పేరాగ్రాఫ్‌లోని ఇతర వాక్యాలతో ఏరకమైన సంబంధాన్ని కలిగియున్నాయో తెలుసుకోవాలి. సొంత పదాలు ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలను స్వతహాగా తయారుచేసుకోవాలి. అంటే తనకు తానుగా ఒక చిరువ్యాసాన్ని తయారు చేసుకునే స్థాయికి ఎదగాలన్నమాట. దీనివల్ల పరీక్షా సమయంలో ఏదైనా పేరాగ్రాఫ్ గుర్తుకు రాకపోయినా సొంతంగా వ్యాసం రాయగల నైపుణ్యం పొందగలుగుతారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థులకు తాము చదివే వ్యాసంలోని కొన్ని వాక్యాలు, పదాలు అర్థంగాకపోవచ్చు. అంతమాత్రానికే అతను ఆందోళన పడాల్సిన అవసరం లేదు. అర్థంగాని పదాలను ప్రస్తుతం వదిలేసి అర్థమయ్యేవాటిని బాగా చదవాలి. తరువాత ఇంతకుముందు వదలేసిన పేరాగ్రాఫ్‌లను చదవాలి. ఇలా చదివిన తరువాత చదివిన విషయాలను రాతపూర్వకంగా కాగితంపై పెట్టడం ద్వారా తప్పుల్ని సవరించుకోవచ్చు. చివరికి వ్యాసం లేదా చదివిన విషయం మొత్తంగా మదిలో గుర్తుండిపోతుంది.

తరచుగా సైన్సు విద్యార్థులు కొన్ని శాస్త్రీయ నామాలను, ముఖ్యమైన పారిభాషిక పదాలను ఎన్నిసార్లు చదివినా మర్చిపోతుంటారు. ఈపేర్లు సరిగ్గా గుర్తుకురాక తికమక పడిపోతుంటారు. ఇలాంటి సమయాల్లో వారు ఆ పేర్ల జాబితాను అకారాది క్రమంలో లేదా వారికి తోచినవిధంగా తయారు చేసుకొని చదివితే త్వరగా వస్తాయి. చిరకాలం గుర్తుంటాయి. శాస్త్రీయ నామాలను గుర్తుంచుకోవడానికి ఇదొక శాస్త్రీయ పద్ధతి.



మైండ్‌కు రెస్ట్ ఇవ్వాలి

ఏకబిగువున గంటల తరబడి పుస్తకాలు ముందేసుకు కూర్చొని, టీలు తాగుతూ రేయింబవళ్లు చదివితే విద్యార్థికి అర్థమయ్యేది పూజ్యం. అలా చదవడం వల్ల సున్నితమైన మెదడు అలసటకు, తీవ్ర ఒత్తిడికి లోనవుతుంది. అందుకే చదివే సమయంలో తరచుగా చిన్నపాటి విరామాలు ఇవ్వడం ద్వారా రిలాక్స్ అవ్వాలి. ఇలా చేయడం వల్ల మైండ్ చురుకుగా పనిచేయడమే కాకుండా, విషయం కూడా త్వరగా అర్థమవుతుంది. చదివింది మైండ్‌లో నిక్షిప్తమై ఉంటుంది. పరీక్షా సమయంలో ఈ విధానం పాటించడం మంచిది.

బోధనా పద్ధతి అశాస్త్రీయాలు



ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరి జీవితంలోనూ విద్య ఒక ప్రాథమిక అవసరంగా మారింది. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు ఎంత త్యాగానికైనా సిద్ధపడుతున్నారు. ప్రభుత్వ విద్యారంగంతోపాటు, ప్రైవేటు, కార్పొరేట్ విద్యారంగాలు కూడా విద్యనందించడంలో పోటీపడుతున్నాయి. నాణ్యమైన విద్య పేరుతో రకరకాల పరీక్షలు పెట్టి పిల్లలపై తీవ్ర ఒత్తిడిని పెంచేస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో బోధనలో అనుసరిస్తున్న విధానం శాస్త్రీయంగా లేదని, పిల్లల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడటం లేదని, రోజుకు 15, 16 గంటలపాటు కూర్చోబెట్టి చదివించడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని, వీరి శారీరక, మానసిక ఎదుగుదలలో కూడా తేడాలుంటున్నాయని వైద్యులు, మానసిక శాస్త్రవేత్తలు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అనేక సర్వేలు కూడా వీటిని ధ్రువీకరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లలకు పాఠాలు బోధించే ఉపాధ్యాయులు వీరిపై ఒత్తిడిని తగ్గించే విధంగా సులభ పద్ధతుల్లో విద్యా బోధన చేస్తూ అధ్యయన పద్ధతుల్లో పాటించాల్సిన మార్గదర్శక సూత్రాలను వారికి తెలియజేస్తుంటే, విద్యార్థులు చదువుకు భయపడకుండా, అన్ని సబ్జెక్టులనూ సులువుగా అర్థం చేసుకుంటూ, చివరికి ఆ సబ్జెక్టుల్లో మంచి పట్టు సాధించడం ద్వారా, పరీక్షల్లో మంచి మార్కులను, గ్రేడులను సాధించగలరు. ఈ కోణంలో ఆలోచించి నేటితరం ఉపాధ్యాయులు భావితరాలకు పునాదిరాళ్లు వేసేలా తమ విద్యార్థులకు చక్కటి విద్యనందిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది. ఆధునిక భారత పునర్నిర్మాణంలో వీరిది బృహత్తర పాత్ర అవుతుంది. విద్యారంగం సైతం వికసిస్తుంది.

Printed and published by M Sridhar Rao on behalf of AKSHARA ENTERPRISES D NO 3-6-521 FLAT NO 401, GHARONDA MAYA, HIMAYATH NAGAR, HYDERABAD-29 and printed at SREE MATHA PRINTERS, 1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD-20 Published at AKSHARA ENTERPRISES, D NO 3-6-521, FLAT NO 401, GHARONDA MAYA, HIMAYATH NAGAR, HYDERABAD-29 Editor N Mohan Kumar Printed on 30-09-2013

ఇది మన అందరి పత్రిక. విద్యారంగంలో వస్తున్న మార్పుల చర్చావేదిక 'నవీన విద్య'. క్లాసులో బోధనా విధానం, క్లాసు నియంత్రణ, పిల్లల విద్యాప్రగతిపై మూల్యాంకనల సంబంధించి వ్యాసాలు రాసి పంపండి. వీలైన క్లుప్తంగా, అందరికీ అర్థమయ్యేలా మీ అభిప్రాయాలూ జోడించి రాయండి.

మీ వ్యాసాలు 4 పేజీలకు మించకుండా ఈ క్రింది అడ్రస్‌కు పంపండి. అలాగే పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటో జతచేయడం మరవొద్దు.

గమనిక: ప్రచురణకు అర్హమైన వ్యాసాలకు తగిన పారితోషికం ఉంటుంది.

తక్షణం స్పందించి.. మీ భావాలను పేపర్‌పై పెట్టండి. మీ ఉత్తరాలు పంపించాల్సిన చిరునామా...

NAVEENA VIDYA
3-6-182/1&2, Urdu Hall lane, Street No.: 17,
Himayathnagar, Hyderabad - 500 029.
Ph: 040 -23220891. 90303 21433
editor.naveenavidya@gmail.com



KRSA101M252

RNI No.: APTEL/2010/32863
Postal Regd. No. LII/RNP/HD/1131/2013-15
Naveena Vidya, October 2013

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KRSA101M252
పుస్తకం పేరు	నవీనవిద్య
తారీఖు	23 February 2025
ముందు అట్ట	
వెనుక అట్ట	
మొత్తం పేజీలు	69
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేని పేజీలు	
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	akshaya
స్కాన్ చేసినది	AKSHAYA
పరీక్ష చేసినది	ROHITH
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	